
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States



జన్మదిన శుభాకాంక్షలు

జర్నలిస్టుల ఆత్మబంధువు, ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, "వార్తా ప్రభ" స్టేట్ చీఫ్ బ్యూరో
శ్రీ యేమినేని వెంకటరమణ గారికి
హార్దిక జన్మదిన శుభాకాంక్షలు
-వార్తాప్రభ



సంపుటి : 23 సంచిక : 83 ది.4-6-2024 విజయవాడ మంగళవారం పేజీలు : 8 వెల : రూ.3/-


# ఎంట్రీ మారింది..

## తెలంగాణ సచివాలయంలో వాస్తు మార్పులు..




**హైదరాబాద్,జూన్ 3 (వార్తాప్రభ) :** తెలంగాణ సచివాలయంలో మార్పులు, చేర్పులు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఇందులో భాగంగా సీఎం కాన్వాయ్ ఎంట్రీ ప్రధాన ద్వారాన్ని మార్చబోతున్నారని తెలుస్తోంది. ఇకపై సచివాలయం వెస్ట్ గేట్ (పశ్చిమ) నుంచి కాన్వాయ్‌కు ఎంట్రీ ఉండనుందట. ఈస్ట్ గేట్ నుంచి సీఎం కాన్వాయ్ బయటికి వెళ్లనున్నట్లు తెలుస్తోంది. అయితే.. ఐఏఎస్, ఐపీఎస్.. ఇతర అధికారులు మాత్రం ఈస్ట్ గేటు నుంచి ఎంట్రీ ఉంటుందని తెలియవచ్చింది. రేవంత్ సీఎం అయ్యాక తనదైన శైలిలో మార్పులు, చేర్పులకు శ్రీకారం చుడుతున్నారు. ఈ మార్పుపై ప్రతిపక్షాలు భగ్గుమంటున్నాయి. అన్నీ సక్రమంగా ఉన్నా మార్పులు చేయాల్సిన అవసరమేంటి..? అని విమర్శలు గుప్పిస్తున్న పరిస్థితి. కాగా.. తొలుత పీసీసీ అధ్యక్ష పదవి వచ్చాక వాస్తుకు తగినట్లుగా గాంధీ భవన్‌లో మార్పులు చేసిన సంగతి అందరికీ గుర్తుండే ఉంటుంది.

**నాడు కేసీఆర్.. నేడు రేవంత్ !** ఇప్పటికే తెలంగాణ గీతం, చిహ్నం.. తెలంగాణ తల్లి, టీఎస్ నుంచి టీజీగా మార్చిన సంగతి తెలిసిందే. వివాదాల నడమే గీతాన్ని.. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున విడుదల చేశారు. అయితే.. రాజముద్ర (చిహ్నం) మార్పుపై పెద్ద రాద్ధాంతమే నడుస్తుండగా ప్రజాభిప్రాయానికి వెళ్లాలని రేవంత్ నిర్ణయించారు. సీఎం చేస్తున్న ఈ మార్పులతో బీఆర్ఎస్ హయాంలో సీఎంగా కేసీఆర్ ఉన్నప్పుడు చేసిన మార్పులను మళ్లీ తెలంగాణ ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. సీఎం ఎవరైనా సరే ఇలా వాస్తు మార్పులు, చేర్పులు మామూలే అన్నట్లుగా జనాలు చర్చించుకుంటున్నారు. బీఆర్ఎస్ ఓటమి చవిచూసిన తర్వాత కూడా తెలంగాణ భవన్‌కు కేసీఆర్ మార్పులు చేసిన విషయం తెలిసిందే. మొత్తమ్మీద చూస్తే.. తెలంగాణ రాజకీయాల్లో వాస్తు మార్పులు గట్టిగానే జరుగుతున్నాయ్.!

# ఏపీలో నరాలు తెగే ఉత్కంఠ..

## ఎక్కడ చూసినా ఫలితంపైనే చర్చ




**విజయవాడ,జూన్ 3 (వార్తాప్రభ) :** అటెన్షన్ ఏపీ.. ఎన్నికల్లో చివరి ఘట్టం కౌంటింగ్ పై నరాలు తెగే ఉత్కంఠ మొదలైంది. మరికొద్ది గంటల్లోనే ప్రజాతీర్పు బ్యాలెట్ బాక్సులను దాటుకుని బయటకు రానుంది. అభ్యర్థులు పార్టీ నేతల్లో మాత్రమే కాదు సాధారణ ప్రజల్లోనూ టెన్షన్ మొదలైంది. ఏ పార్టీ పీఠం ఎక్కబోతోంది? ఏ పార్టీ ప్రతిపక్షంలో కూర్చోబోతోంది? అని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఓవైపు రేపటి కౌంటింగ్‌కు ఎన్నికల అధికారులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. పోలీసులు భద్రతపై దృష్టి పెట్టారు. ఇటు బెట్టింగ్ రాయుళ్లు సైతం సరంజామా సిద్ధం చేసుకుంటున్నారు. రౌండ్ రౌండ్ కి బెట్టింగ్ కాసేందుకు సై అంటున్నారు. ఏ పార్టీకి ఎన్ని సీట్లు వస్తాయి? ఏ అభ్యర్థికి ఎన్ని ఓట్లు అంటూ? లెక్కలు కట్టి మరీ బెట్టింగ్ లు కాసేందుకు సిద్ధమైపోతున్నారు. ఏపీలో అయితే సంక్రాంతి ఫెస్టివల్ వైబ్స్ కనిపిస్తున్నాయి. ఉద్యోగులు రేపటి కౌంటింగ్ కోసం సెలవులు పెట్టేస్తున్నారు. జిల్లాల్లో ఉన్న నేతలు, మంచి హోదాలో ఉన్న వ్యాపారులు హోటళ్లలో బుక్ చేసుకుంటున్నారు. కౌంటింగ్ ను లైవ్ లో చూసేందుకు స్క్రీన్లను కూడా సిద్ధం చేసుకుంటున్నారు. ఇక ఐపీఎల్ మ్యాచ్ లను యూత్ ఎలా ఎంజాయ్ చేస్తారో అలా నాయకులంతా మందు పార్టీలను ముందే ప్రిపేర్ చేసుకుంటున్నారు. మొత్తానికి ఏపీలో ఓ పండుగ వాతావరణం కనిపిస్తోంది. భారత్, పాకిస్తాన్ మధ్య క్రికెట్ మ్యాచ్ ఉంటే జనం ఎలా ఊగిపోతారో అదే రేంజ్ లో ఏపీ ప్రజలు, నాయకులు ఫలితాల కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ఇటు వైసీపీ, అటు టీడీపీ కూటమి తమదే అధికారం అంటూ ఎవరికి వారు ధీమాగా ఉన్నారు. పోలింగ్ పర్సంటేజ్ పెరగడంతో అన్ని వర్గాల్లో ఆందోళన కనిపిస్తోంది. మహిళా ఓటర్లు, యువ ఓటర్లు ఎవరికి జై కొట్టారో? అని అభ్యర్థులు తేల్చుకోలేకపోతున్నారు. ఇటు బెట్టింగ్ రాయుళ్లు కూడా కాయ్ రాజా కాయ్ అంటూ రెడీ అయిపోయారు. తమ అభిమాన నాయకుడే గెలుస్తాడని కొందరు, లేదు లేదు తమ అభిమాన నేతకే జనం పట్టం కడతారని మరికొందరు పందేలకు దిగుతున్నారు. ఏ నేత ఎవరితో కలిశారు? అదెలా లాభం చేకూరుతుందో? ఎవరికి వారే విశ్లేషణలు కూడా చేసుకుంటున్నారు.

# ఏపీలో కౌంటింగ్‌కు సర్వం సిద్ధం : సీఈవో ఎంకే మీనా




**విజయవాడ,జూన్ 3 (వార్తాప్రభ) :** ఏపీలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి కౌంటింగ్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు సీఈవో ఎంకే మీనా తెలిపారు. ఉదయం ఎనిమిది గంటలకు కౌంటింగ్ ప్రారంభమవుతుందని..ముందుగా పోస్టల్ బ్యాలెట్‌ను.. తర్వాత ఈవీఎం బ్యాలెట్ ఓట్లను లెక్కిస్తారని తెలిపారు. ఈసారి పోస్టల్ బ్యాలెట్లు ఎక్కువగా రావడంతో వీటికి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏపీలో మొత్తం 3.33 కోట్ల మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని.. 4.61 లక్షల మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారని తెలిపారు. 26,473 మంది హోమ్ ఓటింగ్ ద్వారా ఓటు వేసినట్లు తెలిపారు. 26,721 మంది సర్వీసు ఓటర్లు కూడా ఎలక్ట్రానిక్ విధానంలో ఓటు వేసినట్లు తెలిపారు. పార్లమెంటు నియోజకవర్గాలకు 2,443 ఈవీఎం టేబుళ్లు, 443 పోస్టల్ బ్యాలెట్ టేబుళ్లు.. అసెంబ్లీ నియోజకవర్గాలకు 2,446 ఈవీఎం టేబుళ్లు, 557 పోస్టల్ బ్యాలెట్ టేబుళ్ల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 33 ప్రాంతాల్లో 401 కౌంటింగ్ హాళ్లు ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రానికి 119 మంది అబ్జర్వర్లను ఈసీ నియమించిందన్నారు. ప్రతి కౌంటింగ్ హాలులో కౌంటింగ్ ఏజెంట్లు ఉంటారని.. ప్రతి సెంటర్‌లో మీడియా రూమ్ ఏర్పాటు చేశామని తెలిపారు. లెక్కింపు కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలులో ఉందని.. ఎలాంటి హింసాత్మక ఘటనలు జరగకుండా భద్రతా బలగాలను మోహరించామని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల్లో మొబైల్ ఫోన్లు అనుమతించేది లేదని.. మీడియాకు మాత్రం నిర్దేశించిన వరకు ఫోన్లు తీసుకెళ్లవచ్చని తెలిపారు.

# ప్రజల ఐదేళ్ల కష్టాలకు నేటితో అడ్డుకట్ట

- ఎన్నికల్లో కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా అభినందనలు
- కౌంటింగ్ కేంద్రాల్లో ఏజెంట్లు అప్రమత్తంగా వ్యవహరించాలి
- ఓట్ల లెక్కింపులో ఏ అనుమానం ఉన్నా వెంటనే ఆర్వోకు ఫిర్యాదు చేయాలి
- పోస్టల్ బ్యాలెట్ ఓట్లపై రాద్ధాంతం చేయాలనుకున్న వైసీపీకి సుప్రీం కోర్టులోనూ మొట్టికాయలు తప్పలేదు
- ఓటమిని జీర్ణించుకోలేని వైసీపీ కౌంటింగ్ లో హింసకు పాల్పడేందుకు సిద్ధంగా ఉంది.
- కూటమి కౌంటింగ్ ఏజెంట్లు సంయమనం కోల్పోవద్దు..నిబంధనలకు పట్టుబట్టండి
- కూటమి కౌంటింగ్ ఏజెంట్లతో టెలీకాన్ఫరెన్స్ లో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు



**అమరావతి,జూన్ 3 (వార్తాప్రభ) :** ప్రజల ఐదేళ్ల పాటు పడ్డ కష్టాలకు రేపటితో అడ్డుకట్ట పడబోతోందని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఎన్నికల్లో కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరినీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు. మంగళవారం ఎన్నికల కౌంటింగ్ జరుగుతున్న నేపథ్యంలో కౌంటింగ్ కేంద్రాల్లో ఏజెంట్లు అప్రమత్తంగా వ్యవహరించాలని, లెక్కింపులో ఏ అనుమానం ఉన్నా వెంటనే ఆర్వోకు ఫిర్యాదు చేయాలని సూచించారు. కూటమి కౌంటింగ్ ఏజెంట్లతో సోమవారం టెలీకాన్ఫరెన్స్ తీసుకున్న చంద్రబాబు నాయుడు వారికి పలు సూచనలు చేశారు. "ఐదేళ్లు ఎంతో కష్టపడ్డారు.... ఈ కష్టాన్ని, శ్రమను వచ్చే 24 గంటల పాటూ కొనసాగించాలి. ఎన్నో విపత్కర పరిస్థితులను ఎదుర్కొని నిలబడ్డాం. పోస్టల్ బ్యాలెట్ ఓట్లపై రాద్ధాంతం చేయాలనుకున్న వైసీపీకి సుప్రీం కోర్టులోనూ మొట్టికాయలు తప్పలేదు. ఓటమిని జీర్ణించుకోలేని వైసీపీ కౌంటింగ్ లో హింసకు పాల్పడేందుకు సిద్ధంగా ఉంది..కూటమి కౌంటింగ్ ఏజెంట్లు సంయమనం కోల్పోవద్దు..నిబంధనలకు పట్టుబట్టాలి. కౌంటింగ్ ఏజంట్లు ఎలా వ్యవహరించాలో ఇప్పటికే శిక్షణ ఇచ్చాం. ఏజెంట్లు నిర్దేశిత సమయానికి కౌంటింగ్ కేంద్రాలకు వెళ్లాలి. మొదట పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు...తర్వాత ఈవీఎం ఓట్ల లెక్కింపు జరుగుతుంది. అన్ని రౌండ్లు పూర్తయ్యే వరకు ఏజెంట్లు ఎవరూ బయటకు రావొద్దు. కంట్రోల్ యూనిట్ నెంబర్ ప్రకారం సీల్ ను ప్రతి ఏజెంట్ సరి చూసుకోవాలి. ప్రతి ఒక్కరూ 17-సీ ఫాం దగ్గర ఉంచుకుని పోలైన ఓట్లను...కౌంటింగ్ లో వచ్చిన ఓట్లను సరి చేసుకోవాలి. అన్ని రౌండ్లు పూర్తయ్యాక పోలైన ఓట్లకు, కౌంటింగ్ లో వచ్చిన ఓట్లలో తేడాలు ఉంటే వీవీప్యాట్ లు లెక్కిస్తారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల కౌంటింగ్ కు వెళ్లిన ఏజంట్లకు ఏమాత్రం అనుమానం ఉన్నా ఆర్వోకు అభ్యంతరం తెలపవచ్చు. ఆర్వోలకు ఇచ్చిన ఫిర్యాదులపై ఎక్నాలెడ్జ్ మెంట్ తప్పకుండా తీసుకోవాలి. మనకున్న అభ్యంతరాలపై నిబంధనలు పాటిస్తూనే అధికారులకు ఫిర్యాదు చేయొచ్చు. డిక్లరేషన్ ఫామ్ తప్పకుండా తీసుకోవాలి. అనారోగ్య కారణాలతో ఏజంట్ ఎవరైనా రాలేకపోతే నిబంధనల ప్రకారం కౌంటింగ్ కు ముందే మరొకరిని నియమించుకునే వెసులుబాటు ఉంది. నిబంధనలు అమలయ్యేలా చూడటంలో ఎవరూ రాజీ పడొద్దు. ప్రతి ఓటూ కీలకమే అనేది ఏజెంట్లు గుర్తుంచుకుని లెక్కింపు ప్రక్రియలో పాల్గొనాలని చంద్రబాబు నాయుడు సూచించారు.

# రేపు హైదరాబాదులో 144 సెక్షన్ అమలు



**హైదరాబాద్, జూన్ 3 (వార్తాప్రభ) :** సార్వత్రిక ఎన్నికల ఫలితాలకు వేళయింది. ఈ నేపథ్యంలో ఎన్నికల అధికారులు ఏర్పాట్లు చేశారు. గొడవలకు ఆస్కారం లేకుండా రౌడీషీటర్లకు హెచ్చరికలు జారీ చేశారు. గుంపులుగా తిరుగుతూ అల్లర్లకు తావివ్వకుండా ఆంక్షలు విధించారు. వేలాది మంది పోలీసు సిబ్బంది నిఘా ఉంచనున్నారు. అన్ని కౌంటింగ్ కేంద్రాల దగ్గర మూడంచెల భద్రతా విధానం అమలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్లో అల్లర్లకు అవకాశం లేకుండా జూన్ 4వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పోలీసులు ఇప్పటికే ఆదేశాలిచ్చారు. మద్యం దుకాణాలు మూసేయాలని ఆదేశాలు జారీ చేశారు. కౌంటింగ్ కేంద్రాల్లోకి ఎన్నికల సంఘం జారీ చేసిన పాసులు ఉన్న సిబ్బంది, వివిధ పార్టీల అభ్యర్థుల ఏజెంట్లు, మీడియా ప్రతినిధుల్ని మాత్రమే అనుమతించనున్నారు. రాజధానిలోని హైదరాబాద్, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, చేవెళ్ల నియోజకవర్గాల పరిధిలో మొత్తం 19 కౌంటింగ్ కేంద్రాలున్నాయి. ఒకే చోట పోలింగ్ కేంద్రాలు ఉన్న చోట సగటున వెయ్యికి పైగా పోలీసులతో బందోబస్తు కల్పిస్తున్నారు. ఏమాత్రం నిబంధనలు అతిక్రమించినా వెంటనే అడ్డుకునేలా అడుగడుగునా సిబ్బందిని మోహరించారు.

# బెంగళూరు రేవ్ పార్టీ కేసు, నటి హేమ అరెస్ట్!



**హైదరాబాద్, జూన్ 3 (వార్తాప్రభ) :** బెంగళూరు రేవ్ పార్టీ కేసులో టాలీవుడ్ నటి హేమ అరెస్ట్ అయ్యారు. రేవ్ పార్టీ కేసులో హేమను బెంగళూరు పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. ఇవాళ హైదరాబాద్ వచ్చిన బెంగళూరు సీసీబీ పోలీసులు... నటి హేమను అదుపులోనికి తీసుకున్నారు. రేపు హేమను కోర్టులో హాజరుపర్చనున్నారు పోలీసులు. గత నెల 20న బెంగళూరు రేవ్ పార్టీలో పాల్గొన్న హేమ డ్రగ్స్ తీసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో రెండు సార్లు హేమకు బెంగళూరు పోలీసులు నోటీసులు ఇచ్చిన సంగతి తెలిసిందే. తమ ముందు విచారణకు హాజరుకావాలని పోలీసులు నోటీసులు ఇవ్వగా... అనారోగ్య కారణాలు చూపుతూ హేమ విచారణకు హాజరుకాలేదు. దీంతో పోలీసులు హైదరాబాద్ వచ్చి హేమను అరెస్టు చేశారు.

# సోషల్ మీడియా వేదికగా బెదిరింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు : డిజిపి హరీష్ కుమార్ గుప్తా



**అమరావతి, జూన్ 3 (వార్తాప్రభ) :** కౌంటింగ్ తర్వాత మీ అంతు చూస్తామంటూ కొంతమ ంది వ్యక్తులు సోషల్ మీడియా వేదికగా ప్రత్యర్థి శిబిరాలకు సవాలు విసురుతూ సమాజంలో అశాంతి సృష్టిస్తున్నారు. మరి కొందరు వ్యక్తిగత దూషణలకు పాల్పడుతూ ఉద్రిక్తలు సృష్టిస్తున్నారు. అట్టి వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, వారిపై ఐ టి యాక్ట్ కింద కేసులు నమోదు చేయడంతో పాటు రౌడీ షీట్లు ఓపెన్ చేయటం, పీ డీ యాక్ట్ ప్రయోగించడం వంటి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఒక పత్రికా ప్రకటనలో పేర్కొనడం జరిగింది. అట్టి పోస్టులు ఎవరి ప్రోద్భలంతో పెడుతున్నారో కూడా విచారణ చేస్తామనీ, అట్టివారిని కూడా ఉపేక్షించబో మని హెచ్చరించారు. అట్టి పోస్టులను, ఫోటోలను , వీడియోలను వాట్సాప్ స్టేటస్ గా పెట్టుకోవడం లేదా షేర్ చేయడం కూడా నిషిద్ధం. గ్రూప్ అడ్మిన్ లు కూడా అటువంటి వాటిని ప్రోత్సహించకూడదని తెలియచేసారు. ఈ విషయాన్ని అందరు గమనించగలరు. సోషల్ మీడియా పోస్టులపై పోలీస్ శాఖ నిరంతర నిఘా ఉంటుందనే విషయాన్ని గుర్తించుకోవాలని హితవు పలికారు.


ప్రథమ వర్ధంతి

అనురాగం ఆప్యాయతలకు ప్రతీకలైన మీరు
మమ్మువీడి భగవంతుని చేరి సంవత్సరం
గడుస్తున్నా మీ అనురాగ మధుర స్మృతులు
మా హృదయాలలో కదలాడుతూనే ఉన్నాయి.
మీ మధురస్మృతులు సదా పదిలం.
మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ...
ఆ భగవంతుని దివ్య సన్నిధి నుండి
మమ్ము సదా ఆశీర్వదించాలని ప్రార్థిస్తూ...
భర్త : బొందల నాగన్న యాదవ్
APSPDCL, నంద్యాల
సెల్ : 8309631040
కుమారుడు :
బొందల లోకేష్ నాథ్ యాదవ్
M.Tech
కుమార్తె : వెనుతుర్ల కృష్ణజ్యోతి
M.B.A
సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, Hyd
అల్లుడు : రామశేఖర్
B.Tech
సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, Hyd
అక్క : ఆర్. విజయలక్ష్మి
బావ : సుబ్బారాయుడు
Retd. Revenue Department
కీ.శే. బొందల విమల యాదవ్ గారు
జననం : 8-10-1971 మరణం : 3-6-2023
నంద్యాల - ఆంధ్రప్రదేశ్
కుటుంబ సభ్యులు - బంధుమిత్రులు

## వార్తాప్రభ - పంచాంగం

**మంగళవారము 4-6-2024**

1946 క్రోధి

శ్రీ క్రోధి నామ సంవత్సరం

ఉత్తరాయణం

వైశాఖ మాసం

కృష్ణ పక్షము, వసంతఋతువు

**రాహుకాలం** - 15:31 నుండి 17:10 వరకు

**యమగండం** - 08:58 నుండి 10:36 వరకు

**అమృత ఘడియలు** - 18:05 నుండి 19:35 వరకు

**దుర్ముహూర్తం** - 08:08 నుండి 09:00 వరకు

**తిథి** - త్రయోదశి 22:01 వరకు

**నక్షత్రం** - భరణి 22:34 వరకు



## వార్తాప్రభ - రాశిఫలాలు




జ్యోతిష్యశాస్త్రం ప్రకారం, రాశి ఫలాల గురించి తెలుసుకోవడం వల్ల భవిష్యత్తు గురించి ఒక అంచనాకు రావొచ్చు. ఈ నేపథ్యంలో ఈరోజున 12 రాశుల వారికి ఎలాంటి ఫలితాలొచ్చాయంటే...

**మేష రాశి ఫలితాలు..**ఈ రాశి వారు ఈరోజు కొన్ని శుభవార్తలు వింటారు. ఎందుకంటే ఉద్యోగస్తులకు పదోన్నతి లభించొచ్చు. మీ సంపద కూడా పెరుగుతుంది. మీ పూర్తి దృష్టి సామాజిక సమస్యలపై ఉంటుంది. మీరు దూర ప్రయాణాలకు కూడా వెళ్లే అవకాశాలు ఉన్నాయి.

**వృషభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు సమాజంలో గౌరవం పెరుగుతుంది. కుటుంబంలో కొనసాగుతున్న వివాదాలను బయటి వ్యక్తులకు బహిర్గతం చేయొద్దు. మీ సోదరులు, సోదరీమణుల నుండి పూర్తి ఆనందాన్ని పొందుతారు.

**మిథున రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు చాలా రంగాల్లో అనుకూల ఫలితాలొస్తాయి. మీరు ఇంటి లోపల, వెలుపల మీ సన్నిహితుల నమ్మకాన్ని సులభంగా గెలుచుకోగలుగుతారు. కానీ అనవసరమైన చర్చలలో పాల్గొనొద్దు. లేకుంటే సమస్యలు తలెత్తొచ్చు.

**కర్కాటక రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో విద్యార్థులకు ఈరోజు చాలా మంచిగా ఉంటుంది. విద్యార్థులు ఈరోజు చాలా జాగ్రత్తగా ఉండాలి. అప్పుడే పరీక్షలో విజయం సాధించగలుగుతారు. ఉద్యోగం కోసం వెతుకుతున్న వారికి ఈరోజు సాధారణ రోజుగా మారనుంది.

**సింహ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ఏదైనా నిర్ణయం తీసుకుంటే, దాని నుంచి పూర్తి ప్రయోజనాలు పొందుతారు. ఉద్యోగులు కార్యాలయంలో ఎక్కువ సమయం గడుపుతారు. ఇది మీకు మంచిగా ఉంటుంది. పోటీ పరీక్షల్లో పాల్గొనే వ్యక్తులు మంచి ఫలితాలను పొందుతారు.

**కన్య రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు సమాజంలో గౌరవం, ప్రతిష్టలు పెరుగుతాయి. మీరు అన్ని రంగాలలో మీ వేగాన్ని కొనసాగిస్తారు. వ్యాపారం చేసే వారికి ఏదైనా సలహా కావాలంటే అనుభవజ్ఞుల దగ్గర తీసుకుంటే బాగుంటుంది.

**తులా రాశి వారి ఫలితాలు ..** ఈ రాశి వారిలో వ్యాపారులకు ఈరోజు మంచిగా ఉంటుంది. మీ పాత ప్లాన్‌లలో కొన్నింటిని ప్రారంభించొచ్చు. విద్యార్థుల ఉన్నత విద్యకు మార్గాలు సుగమం చేయబడతాయి. కుటుంబంలో మీరు గొప్పతనాన్ని ప్రదర్శించాలి. చిన్నవారి తప్పులను క్షమించాలి.

**వృశ్చిక రాశి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ఆకస్మిక ప్రయోజనాలు పొందే అవకాశం ఉంది. ఆరోగ్య పరంగా ఏదైనా సమస్యలొస్తే, నిర్లక్ష్యం చేయకండి. లేకుంటే సమస్యలు రావచ్చు. మీ జీవిత భాగస్వామి నుండి తగినంత మద్దతు, సాంగత్యాన్ని పొందే అవకాశం ఉంది.

**ధనస్సు రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు చాలా కష్టపడి పని చేయాలి. మీ వైవాహిక జీవితంలోని అడ్డంకుల నుండి ఉపశమనం పొందుతారు. మీ సన్నిహితులతో సాన్నిహిత్యం పెరుగుతుంది. కుటుంబ జీవితాన్ని గడుపుతున్న వ్యక్తులు తమ భాగస్వామితో కొంత సమయం ఒంటరిగా గడుపుతారు.

**మకర రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు చాలా శక్తివంతంగా ఉంటారు. ఈ శక్తిని సరైన ప్రయోజనాల కోసం ఉపయోగించాలి. లేకపోతే సమస్యలు తలెత్తొచ్చు. మీరు సామాజిక సేవలో పాల్గొనడానికి అవకాశం లభిస్తుంది. వర్క్‌ప్లేస్‌లో మీ జూనియర్లతో సత్ప్రవర్తనను కొనసాగించాలి.

**కుంభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు చాలా రంగాల్లో నైపుణ్యాలు మెరుగుపడతాయి. ఏదైనా పనిని ఉత్సాహంగా పూర్తి చేయడం వల్ల మీ మనస్సు సంతోషంగా ఉంటుంది. మీరు కొన్ని వ్యక్తిగత పరిస్థితులలో కూడా నియంత్రణను కలిగి ఉండాలి.

**మీన రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు ఉత్తేజకరంగా ఉంటుంది. కొత్త ఆస్తిని కొనుగోలు చేయాలనే మీ కోరిక కూడా నెరవేరుతుంది. మీరు పెద్దల సలహాలను అనుసరించడం ద్వారా మంచి పేరు సంపాదిస్తారు. అయితే కుటుంబంలో ఎవరితోనూ వాదించకండి.

## అడ్వాన్స్ అభినందనలు చెప్పిన వార్డ్ మెంబర్



**విస్సన్నపేట,జూన్ 3 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో ఒక వివాహ వేడుకకు హాజరైన వైసిపి తిరువూరు నియోజకవర్గ పోటీ అభ్యర్థి నల్లగట్ల స్వామి దాసుకు వైసీపీ సీనియర్ నాయకులు వార్డ్ మెంబర్ పిల్లి రాజేష్ గెలిచేది మీరేనని అడ్వాన్స్ అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్వామిదాస్ మాట్లాడుతూ కౌంటింగ్ నకు వచ్చిన ప్రతి ఏజెంటు కూడా కౌంటింగ్ ప్రక్రియ పూర్తి అయిన తర్వాత విజేతను ప్రకటించే వరకు అప్రమత్తతతో ఉండాలని చెప్పారు.

## గన్నవరం లో లోకేశ్?, భువనేశ్వరి - అభిమానుల ఘన స్వాగతం





**గన్నవరం,జూన్ 3 (వార్తాప్రభ) :** తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్?, చంద్రబాబు సతీమణి భువనేశ్వరి అమరావతి వెళ్ళటానికి గన్నవరం విమానాశ్రయంలో దిగారు. లోకేశ్?, భువనేశ్వరిలకు పార్టీ నేతలు ఘన స్వాగతం పలికారు. గన్నవరం అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు, పెద్దకూరపాడు అభ్యర్థి భాష్యం ప్రవీణ్ తదితరులు పుష్పగుచ్ఛం అందించి ఆహ్వానించారు. గన్నవరం విమానాశ్రయం నుంచి లోకేశ్?, భువనేశ్వరి కుటుంబ సభ్యులు ఉండవల్లిలోని తమ నివాసానికి బయలుదేరి వెళ్లారు. ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు కూటమికి అనుకూలంగా రావడంతో పార్టీ శ్రేణుల్లో జోష్ కనిపిస్తోంది. పోలింగ్ ముగిశాక హైదరాబాద్ మీదుగా విదేశీ పర్యటనకు వెళ్లిన చంద్రబాబు దాదాపు మూడు వారాలు తరువాత అమరావతి తిరిగి వచ్చారు. నేడు లోకేశ్??, భువనేశ్వరి ఆంధ్రప్రదేశ్? చేరుకున్నారు.

## సమాజాన్ని జాగృతం చేయటంలో జర్నలిస్ట్ "ఆర్.ఎన్" కృషి మరువలేనిది

● సంస్మరణ సభ లో బి.సి. సంక్షేమ సంఘ అధ్యక్షులు కేసన




**తెనాలి,జూన్ 3 (వార్తాప్రభ) :** ఒక జర్నలిస్టుగా..సమాజంలోని బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వం ద్వారా వారి అభ్యున్నతి కోసం... ప్రజాప్రతినిధులకు, అలాగే అధికారులకు పలు సూచనలు ఇచ్చి వారి అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి గోపాల్ కృష్ణ అని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేశన శంకర్రావు అన్నారు. ఆదివారం కొత్తపేటలో ఎన్జీవో హాల్లో దివంగత ఆర్.ఎన్ గోపాలకృష్ణ సంతాప సభ నిర్వహించి నివాళులు అర్పించారు. ప్రముఖ సీనియర్ పాత్రికేయులు దివంగత ఆర్.ఎన్ గోపాలకృష్ణ సంతాప సభ స్థానిక ఎన్జీవో హెూంలో జరిగింది. ఈ సభకు బీసీ సంక్షేమ సంఘం తెనాలి నియోజకవర్గం అధ్యక్షులు జొన్నాదుల వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. తొలుత జర్నలిస్ట్ ఆర్ ఎన్ గోపాలకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కేశన శంకర్రావు మాట్లాడుతూ సమాజాన్ని జాగృతి చేసే అంశాల్లోనూ, పేద ప్రజలకు, ప్రభుత్వ సేవలు అందించే దానిలో ఒక జర్నలిస్టుగా, పత్రికా రంగంలో ఆయన చేసిన విశ్లేషణలు మరువలేనివని అన్నారు. అంతేకాకుండా తన ద్వారా ఎంతోమందిని జర్నలిజంలోకి తీసుకువచ్చి పాత్రికేయ రంగంలో వారికి ఉపాధి కల్పించిన వ్యక్తి గోపాలకృష్ణని నివాళి అర్పించారు. అంతేకాకుండా సామాన్య కుటుంబంలో జన్మించి భాషా ప్రవీణ పట్టభద్రుడై, ఉపాధ్యాయ వృత్తిలో రాణించారని, ఉద్యోగానంతరం అర్చక వృత్తిలో కొనసాగుతూ అర్చకుల సమస్యలపై అనేక పోరాటాలు చేసిన వ్యక్తి గోపాల్ కృష్ణ అని నివాళిలో పేర్కొన్నారు..ఇదే కార్యక్రమానికి సీనియర్ పాత్రికేయులు నిమ్మరాజు చలపతిరావు కూడా హాజరై గోపాల్ కృష్ణకు నివాళులర్పించారు. జర్నలిస్టు వృత్తిలో ఆయన చేసిన సేవలను ప్రస్తుతించారు.. ఇంకా ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘ నాయకులు పాల్గొన్నారు..

## ప్రపంచంలో ఎనిమిదవ వింత!



**విస్సన్నపేట,జూన్ 3 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో కమ్మ సేవా సమితి కళ్యాణ మండపంలో జరిగిన వివాహ వేదికపై ఒకే సమయంలో తిరువూరు నియోజకవర్గ రన్నర్ విన్నర్ ఎమ్మెల్యే అభ్యర్థులు పాల్గొని నూతన వధూవరులకు తమ ఆశీస్సులు అందించారు. వివరాలలోకి వెళితే మేసుపాం ఆదామ్ మరియమ్మ ఉపాధ్యాయ దంపతుల కుమారుడు జాన్ కల్పనల వివాహ వేదికపై ఒకే సమయంలో అధికార వైసిపి తిరువూరు నియోజకవర్గ అభ్యర్థి నల్లగట్ల స్వామి దాస్, కూటమి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కొలికపూడి శ్రీనివాసరావులు ఒకే సమయంలో నూతన వధూవరులను ఆశీర్వదించటం 24 గంటలలో ఒకరు విన్నర్ గా మరి ఒకరు రన్నర్ గా తిరువూరు నియోజకవర్గ ఎన్నికల ఫలితాలలో కౌంటింగ్ ప్రక్రియ అనంతరం అధికారిక ప్రకటన రావడం జరుగనున్న విషయం సర్వత్రా తెలిసిందే . చూసినవారికి చూడముచ్చటగా నైనానందకరంగా నభూతో నభవిష్యతి అన్న చందంగా ప్రపంచంలో ఏ వివాహ వేదిక పైన కూడా ఎన్నికల ముందు రోజు నువ్వా నేనా అన్న రీతిలో ఉన్న బలమైన పోటీ అభ్యర్థులు ఇద్దరు ఒక శుభకార్యంలో ఒకే వేదికపై పాల్గొనడం అనేది ఇది చరిత్రలో సువర్ణాక్షరాలతో లికించబడుతోందని వివాహ ఉత్సవ మహెూత్సవ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరూ కలకాలం గుర్తుంచుకుంటారని అందరూ అనుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు ఓలేటి దుర్గారావు టిడిపి జిల్లా నాయకులు రాయల సుబ్బారావు, పట్టణ వైసీపీ పార్టీ అధ్యక్షులు నెక్కలపు వెంకట కుటుంబరావు, మాజీ సర్పంచ్ పల్లెపా0 లక్ష్మయ్య, కుమార్ కోచింగ్ సెంటర్ అధినేత కుమార్ ఎంపీటీసీ గద్దల మల్లయ్య టిడిపి పట్టణ కార్యదర్శి సుధాకర్ టిడిపి సీనియర్ నాయకులు పల్లెపాం రాంబాబు తదితరులు పాల్గొని తమ ఆశీస్సులు అందించారు.

## ఎమర్జింగ్ ట్రెండింగ్ టెక్నాలజీస్ పై సరైన అవగాహన పెంచుకోవాలని - డా.యమ్. సురేష్

● యల్.బి.ఆర్.సి.ఈ లో "రీసెంట్ ట్రెండ్స్ ఇన్ రెన్యూవబుల్ అండ్ ఎలక్ట్రికల్ వెహికల్స్ టెక్నాలజీస్" పై ఆన్ లైన్ ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం




**మైలవరం,జూన్ 3 (వార్తాప్రభ) :** ఎమర్జింగ్ ట్రెండింగ్ టెక్నాలజీస్ పై సరైన అవగాహన పెంచుకొని కెరియర్ ను అభివృద్ధి చేసుకోవాలని గోవా నిట్ (NIT,గోవా) అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్.ఎమ్.సురేష్ పేర్కొన్నారు. స్థానిక లకిరెడ్డి బాలి రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ ఈ ఈ ఈ విభాగం వారి ఆధ్వర్యంలో "రీసెంట్ ట్రెండ్స్ ఇన్ రెన్యూవబుల్ అండ్ ఎలక్ట్రికల్ వెహికల్స్ టెక్నాలజీస్" అనే అంశంపై సోమవారం ఆన్ లైన్ ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం ప్రారంభించారు. ఈ ప్రోగ్రాం కు ముఖ్యఅతిథిగా అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్.మిక్కిలి.సురేష్ (NIT, గోవా)హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడుతూ రీసెంట్ ట్రెండ్స్ ఇన్ రెన్యూవబుల్ అండ్ ఎలక్ట్రికల్ వెహికల్స్ టెక్నాలజీస్ గురించి విపులం గా వివరించారు. ఈ నెల 3వ తేదీ నుంచి 7వ తేదీ వరకు (5 రోజులు)ప్రోగ్రాం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డా. అప్పారావు తెలిపారు. రెన్యూవబుల్ అండ్ ఎలక్ట్రికల్ వెహికల్స్ టెక్నాలజీస్ లో ఎప్పటికప్పుడు వచ్చే నూతన ట్రెండ్స్ ను తెలుసుకుంటే కెరియర్ కు దోహదపడుతుందన్నారు. ఆరు రాష్ట్రా లకు చెందిన 49 కళాశాలల నుంచి 150 మంది అధ్యాపకుల కి ఈ ప్రోగ్రాం ఉపయోగపడుతుందని ఈ.ఈ.ఈ (EEE) విభాగ అధిపతి డాక్టర్ జె.శివవర ప్రసాద్ తెలియజేశారు. ఈ కార్యక్రమాని కి ఈ ఈ ఈ విభాగ అధిపతి డాక్టర్ జె. శివవర ప్రసాద్ కన్వీనర్ గాను, ఆర్. పద్మ, టి. హిమబిందు కోఆర్డినేటర్స్ గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.బి.రమేష్ రెడ్డి, డీన్స్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## కూటమిదే గెలుపు.. చంద్రబాబే ముఖ్యమంత్రి



**కాకినాడ రూరల్,జూన్ 3 (వార్తాప్రభ) :** తమదే అధికారమని వైసీపీ చేసుకుంటున్న ప్రచారాలన్నీ అవాస్తవాలేనని, కూటమి గెలుపును ఎవరు ఆపలేరని, చంద్రబాబు ముఖ్యమంత్రి కాబోతున్నారని టీడీపీ కాకినాడ రూరల్ ఎన్నికల కో-ఆర్డినేటర్ నులుకుర్తి వెంకటేశ్వరరావు, టీడీపీ రాష్ట్ర ఆరోగ్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి డా. చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం కాకినాడ జిల్లా పరిధిలోని కాకినాడ రూరల్ నియోజకవర్గం తిమ్మాపురం గెస్ట్ హౌస్ లో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడును, పెద్దాపురం నియోజకవర్గం టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి నిమ్మకాయల చినరాజప్పను వారి స్వగృహంలో నులుకుర్తి, చప్పిడిలు విడివిడిగా మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా నులుకుర్తి వెంకటేశ్వరరావు,డా. చప్పిడి వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ వైసీపీ అబద్ధాలకు మారుపేరని, మాయమాటలు చెప్పి మోసం చేయడంలో వైసీపీకి ఎవరూ సాటిరారని అన్నారు. ప్రజల్లో మార్పు వచ్చిందని, అందుకు నిదర్శనమే గతంలో జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో టీడీపీ అభ్యర్థులు గెలుపొందారని ఆయన గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో ఓటర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. తెలుగుదేశం పార్టీకి బ్రహ్మరథం పట్టబోతున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం అరాచకాలు,వైఫల్యా లతో పాటు చంద్రబాబు సీఎం అయితే కలిగే ప్రయోజ నాలను క్షేత్ర స్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో కూటమి నేతలు విశేషంగా కృషి చేశారని కొనియాడారు. టీడీపీ మ్యానిఫెస్టోను ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించి వారిలో చైతన్యం నింపారన్నారు. జూన్ 4న కూటమి గెలుపు సంబరాలు చేసుకోనున్నదని,వైసీపీ ఓటమి పాలవుతుందని ఆయన జోస్యం చెప్పారు. నులుకుర్తి జగన్నాథం, వనుం ఉపేంద్ర, బిక్కిన సత్తిబాబు, దమ్ము నూకరాజు తదితరులు ఆయన వెంట ఉన్నారు.

## స్వచ్ఛమైన పర్యావరణాన్ని భవిష్యత్ తరాలకు అందించే బాధ్యత మనందరిది

● ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ జిల్లా స్థాయి పోటీలు



**కాకినాడ,జూన్ 3 (వార్తాప్రభ) :** 73పాఠశాలలు,కళాశాల నుంచి 318 మంది విద్యార్థులు హాజరు. స్వచ్ఛమైన పర్యావరణాన్ని భవిష్యత్ తరాలకు అందించే బాధ్యత మనదని జిల్లా అటవీ సంరక్షణ అధికారి ఎస్.భరణి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని ఆదివారం నాడు స్థానిక అడ్వాన్సు ఫౌండేషన్ మున్సిపల్ ఉన్నత పాఠశాల, శ్రీనగర్, కాకినాడ నందు జిల్లాస్థాయి పర్యావరణ పోటీలు నిర్వహించారు. రెండో తరగతి నుంచి డిగ్రీ వరకు చదువుతున్న విద్యార్థులకు పర్యావరణంపై వ్యాసరచన,చిత్రలేఖనము, వృకృత్వం, విచిత్ర వేషధారణ, ఏకపాత్రాభినయం పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు జిల్లాలో ఉన్నటువంటి 73 పాఠశాలలు, కళాశాలల నుంచి 318 మంది విద్యార్థులు పాల్గొని వారి యొక్క ప్రతిభను కనబరిచారు. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ శాస్త్ర సాంకేతిక మండలి, సైన్స్ సిటి ఆఫ్ ఆంధ్రప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్. వి.బి.వి.ఆర్.చారిటబుల్ ఫౌండేషన్,పాఠశాల విద్యాశాఖ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య మండలి,అటవీ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అటవీ సంరక్షణ అధికారి ఎస్.భరణి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటరు. విద్యార్థులచే పర్యవరణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లడుతూ ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నాయన్నారు. ఈ విధంగా ఉష్ణోగ్రతలు పెరుగుతూ ఉంటే భూమిపై జీవ మనుగడకు ప్రమాదం ఏర్పడుతుందని తెలిపారు. వృక్ష సంపదను అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు,జిల్లా సైన్స్ అధికారి ఎం.శ్రీనివాస్ వినీల్, ఎ.ఎఫ్.సి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నేతల నూకరాజు,ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఎమ్.నాగార్జున, వైల్డ్ లైఫ్ బయాలజిస్ట్ డి.మహేష్ బాబు, జిల్లా సమన్వయకర్త కె.వి.కె మహేశ్వరరావు, క్లస్టర్ సమన్వయ కర్తలు వి.ఎస్.వి రమణ మూర్తి, పిల్లి గోవింద రాజులు,ఎన్.వీరభద్రరావు,గణిత అవధాని పి.రవిశంకర్ విద్యార్థులు,తల్లిదండ్రులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.

## జాతీయ పోటీలకు ఎంపికైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు




**మైలవరం,జూన్ 3 (వార్తాప్రభ) :** కృష్ణా యూనివర్సిటీ తరుపు న జాతీయ పోటీలకు మైలవరం డా.లకి రెడ్డి హనిమి రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారని కళాశాల పి.డి.మేజర్ మన్నే స్వామి సోమవారం తెలిపారు. ఈ నెల 3వ తేదీ నుంచి చెన్నై లోని జెప్పియార్ యూనివర్సిటీ నందు జరిగే ఆల్ ఇండియా అంతర్ విశ్వ విద్యాలయాల పురుషుల బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు బి.ఎ మొదటి సంవత్సరం చదువుతున్న యన్.జగన్ అలాగే గత వారం రోజులుగా బెంగళూర్ యునివర్సిటీ , బెంగళూర్ లో జరిగిన ఆల్ ఇండియా ఇంటర్ వర్సిటీ సాఫ్ట్ బాల్ పోటీలకు బిఎస్సీ 3 వ సంవత్సరం చదువుతున్న ఎ.యువరాజు లు కృష్ణా యూనివర్సిటీ తరుపున జాతీయ పోటీలకు ఎంపిక అయ్యారని వెల్లడిం చారు. ఈ విద్యా సంవత్సరం కళాశాల కు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు వివిధ క్రీడలలో జాతీయ స్థాయిలో 26 మంది ఎంపిక కావడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డా.ఇళ్ళ రవి తెలిపారు. అంతే కాకుండా కళాశాలలో విద్యతో పాటు క్రీడా, సాంస్కృతిక పోటీ లలోనూ, జెకెసీ , పోటీ పరీక్షలలో ఎల్ హెచ్ ఆర్ డిగ్రీ కళాశాల స్టూడెంట్స్ తమ తమ నైపుణ్యతను చాటుకొని అన్ని రంగాలలో రాణిస్తున్నారని ప్రిన్సిపాల్ తెలియజేశారు.

## గల్ఫ్ శెట్టిబలిజ యువశక్తి సేవ సంస్థ సేవలు అభినందనీయం



**కాకినాడ,జూన్ 3 (వార్తాప్రభ) :** ఆపదలో వున్న నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసి ఆదుకునే గల్ఫ్ శెట్టిబలిజ యువశక్తి సేవసంస్థ వారం రోజుల వ్యవధిలోనే మరో పేద కుటుంబానికి సహాయం అందించారు. కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం తొత్తరముడి గ్రామానికి చెందిన బొక్క సాయిబాబుకి, కడలి ఈశ్వరి, గుబ్బల శ్రీనివాస్ చేతుల మీదిగా రూ.50 వేలు ఆర్థిక సహాయం అందజేశామని సంస్థ అధ్యక్షులు కట్టా భాస్కర్ తెలియజేసారు. తీవ్ర అనారోగ్యానికి గురైన సాయిబాబుకు అత్యవసర ఆపరేషన్ చేయించడానికి ఆర్థికంగా ఇబ్బందులు పడుచున్న ఆ కుటుంభం దాతల నుండి వైద్యం కొరకు సహాయం అర్థిస్తున్నారు. ఈ క్రమంలో అదే గ్రామానికి చెందిన కడలి ఈశ్వరి (జనసేన సభ్యురాలు) ద్వారా గల్ఫ్ శెట్టిబలిజ యువశక్తిని సహాయం కోరారు. వెనువెంటనే స్పందించిన సంస్థ నుంచి 20వేలు సమకూర్చగా కడలి ఈశ్వరి, మరో రూ. 20 వేలు కిరణ్ , (యుఎస్ ఏ)నుండి రూ.10లు మొత్తం రూ.50 వేలు సమకూర్చి అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయుకురాలు కడలి ఈశ్వరి,తొత్తరమూడి గ్రామ పెద్ద మట్టపర్తి రామారావు,సంస్థ అకౌంటెంట్ గుబ్బల శ్రీనివాస్,చెల్లుబోయిన సుబ్రహ్మణ్యం బైరశెట్టి వెంకటరమణ కట్టా శ్రీను, గ్రూపు సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గెలుపు పై ఎవరి ధీమా వారిదే...!

● మైలవరం గడ్డపై వసంత మరోసారి పాగ వెయ్యనున్నారా....?

● సామాన్యుడిపై మైలవరం ప్రజలు కనికరం చూపిస్తారా........?

● మైలవరం పీఠంపై కూర్చునేదెవరో.... కాసేపట్లో తేలనుంది....!



**మైలవరం,జూన్ 3 (వార్తాప్రభ) :** నేడు వెలవడునున్న సార్వత్రిక ఎన్నికల ఫలితాలపై ఎగ్జిట్ పోల్స్ పై స్పష్టత లేకపోవడంతో మైలవరం నియోజకవర్గం నుంచి ఇరు పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థులు గెలుపు పై ఎవరికి వారు ధీమాగా ఉన్నారు. ఈ సారి నియోజకవర్గంలో ఓటింగ్ శాతం 85.36 నమోదు కావడంతో అభ్యర్థులు గెలుపోటములపై ప్రజల్లో ఉత్కంఠ నెలకుంది. మైలవరం నియోజకవర్గం వ్యాప్తంగా మొత్తం 2,81,732 మంది ఓటర్లు ఉండగా 2,40,487 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియో గించుకున్నారు. ఈ సారి తెలుగుదేశం పార్టీ అధిష్టానం మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా దేవినేని ఉమామహేశ్వరరావు ను పక్కన పెట్టి పార్టీలోకి చేరిన సిట్టింగ్ ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కు టికెట్ కేటాయించింది. అయితే వసంత కృష్ణప్రసాద్ కు దీటైన అభ్యర్థి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎవరు వస్తారా? అని ఎదురుచూసిన ప్రజలకు ఊహించని రీతిలో వైసీపీ అధిష్టానం సామాన్యుడు పేరుతో బీసీ సామాజిక వర్గానికి చెందిన మైలవరం జడ్పిటిసి అభ్యర్థి సర్నాల తిరుపతిరావు ను వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బర్లోకి దించింది. దీంతో అందరూ వసంత విజయం సునాయాసమవుతుందనుకు న్నారు. కాని వైసీపీ అధిష్టానం సహాయ సహకారాలతో తిరుపతిరావు ఎన్నికల్లో బలమైన అభ్యర్థి వసంత కు గట్టి పోటీనే ఇచ్చారు. నేడు వెలవడునున్న ఫలితాల లో మైలవరం గడ్డపై వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మరోసారి పాగ వేస్తారా ? లేదంటే సామాన్యుడిపై మైలవరం ప్రజలు కనికరం చూపిస్తారా........?మొత్తానికి మైలవరం పీఠంపై కూర్చునేదెవరో....కాసేపట్లో తేలనుంది.



# "మండల కేంద్రంలో ఆవిర్భావ దినోత్సవం ఘనంగానిర్వహించారు"

**అడ్డగూడూర్: జూన్ 2 (వార్త ప్రభ)** మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వివిధ శాఖల ప్రభుత్వ కార్యాలయాలపై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో కార్యాలయంలో శంకరయ్య, పోలీస్ స్టేషన్లో ఎస్సై నాగరాజు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పోలే బోయిన లింగ యాదవ్, బి ఆర్ ఎస్ కార్యాలయంలో కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, వివిధ పార్టీ కార్యాలయాల్లో ఆయా పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపులో భాగంగా సిబ్బందికి శిక్షణ కార్యక్రమం




**కుత్బుల్లాపూర్ జూన్ 02 (వార్తాప్రభ) :** కుత్బూలాపూర్ నియోజవర్గం సెగ్మెంట్ పరిధిలో మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా హెూలీ మేరీ కాలేజీ, బోగారం గ్రామంలో మంగళవారం ఓట్ల లెక్కింపు జరుగబోతుండంతో లెక్కింపు కి సంబందించి సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ. పులి సైదులు, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ. వి. నర్సింలు, ఇఆర్వో, కుత్బూలాపూర్ నియోజవర్గం సెగ్మెంట్ కుత్బుల్లాపూర్, గండిమైసమ్మ మరియు బాచుపల్లి తహశీల్దార్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దశాబ్ది ముగింపు వేడుకలు..




**కుత్బుల్లాపూర్ జూన్ 02 (వార్తాప్రభ)** : రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం బీఆర్ఎస్ పార్టీ వేడ్చల్ జిల్లా కార్యాలయాంలో జాతీయ జెండాను, బీఆర్ఎస్ జెండాను మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ ఏర్పాటుకు ముందు, తెలంగాణ ఏర్పాడిన అనంతరం పరిస్థితులను వీడియో ఆధారంగా ప్రదర్శించారు. శంభీపూర్ రాజు మాట్లాడుతూ ఏ రాష్ట్రం కోసమైతే ప్రాణత్యాగాలు, ఉద్యమాలు జరిగాయో అవన్నీ ఫలించి దశాబ్దకాలంలోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అద్భుతమైన ప్రగతి సాధించి, తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చింది కేసీఆర్ అని గుర్తుచేశారు. కార్యక్రమంలో మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పోరేటర్లు, కౌన్సిలర్స్, డిప్యూటీ మేయర్, పాక్స్ చైర్మన్, డివిజన్ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం 1వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో**
**G.W.O.P. No. 36/2024**
(మైనర్లు అయిన రెబ్బా హేమశ్రీ a/a 12 Yrs., & ట్విన్స్ రెబ్బా లతాశ్రీ a/a 11 Yrs., మరియు రెబ్బా లాశ్యశ్రీ a/a 11 Yrs., ల విషయం గురించి)
Between :-
రెబ్బా రవీంద్ర బాబు ... పిటీషనర్
మరియు
వేముల @ రెబ్బా లక్ష్మీ ... రెస్పాండెంట్
W/o. రెబ్బా రవీంద్ర బాబు
D/o. వేముల అంకమరావు
గవర్నమెంటు టీచర్, M.P. స్కూల్ లక్ష్మీపురం, లక్ష్మీపురం లాక్ సెంటర్ లక్ష్మీపురం గ్రామం
కృత్తివెన్ను మండలం, క్రిష్ణా జిల్లా.
పై నెంబరు O.P. లో రెబ్బా హేమశ్రీ, రెబ్బా లతాశ్రీ మరియు రెబ్బా లాశ్యశ్రీ లను రెస్పాండెంటు నుండి తన కస్టడీకి ఇప్పించి గార్డియన్‌గా ధృవీకరణ కొరకు పై పిటీషన్‌ను పిటీషనర్ దాఖలు చేసి యున్నారు. కావున సదరు పిటీషన్‌పై ఎవరికైనా ఏ విధమైన అభ్యంతరాలు వున్న యెడల ది. 25-06-2024న పై కోర్టు వారి యెదుట ఉదయం గం. 10-30 ని.లకు హాజరై తెలుపు కొనగలరు. లేని యెడల పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని యిందు మూలంగా తెలియజేయడ మైనది.
**వాయిదా తేది : 25-06-2024**
(శ్రీ కోర్టు వారి వుత్తర్వుల ప్రకారం)
**ఆకుల వెంకట్రామయ్య**
**శ్రీపతి బాల సుబ్రహ్మణ్యం**
పిటీషనర్ తరఫున అడ్వకేట్స్
మచిలీపట్నం.
31-05-2024

**IN THE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA**
**I.A. 57/2024 In O.S. 29/2024**
Between :-
Bellapu Siva Prasad
... Petitioner/Plaintiff
And
1). Kurmala Srinivas
2). Sunkerla Rama Krishna
... Respondents/Defendents
To,
Kurmala Srinivas
... Respondent No. 1/ Defendent No. 1
పై పిటిషన్/దావాను పిటిషనర్/Plaintiff Respondents/Defendents పై దాఖలు చేసి యున్నారు. సదరు పిటిషన్‌లో/దావాలో Respondent No. 1/Defendent No. 1 పై కోర్టు వారి ఎదుట హాజరు అగు నిమిత్తము ది. 27-6-2024వ తేదికి వాయిదా వేసి యున్నారు. కావున ది. 27-6-2024వ తేదిన ఉదయం గం. 10-30 ని, లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేని యడల పై పిటీషన్/దావాను మీ పరోక్షమున తీర్మానింపబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
**బెల్లపు సత్యనారాయణ**
**K. వెంకటేశ్వరరావు**
**కస్తూరిబాయి పేట, విజయవాడ - 10**
**సెల్ నెం. 9246472253, 9030785229**
31-05-2024

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్ఓసి అందచేసిన ఏం.ఎల్. ఏ .గాంధీ



**శేరిలింగంపల్లి,జూన్ 3 (వార్తాప్రభ):** హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అడ్డగుట్ట కి చెందిన వీరవెంకట అర్జున షణ్ముకి కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా (సీ.ఎం.ఆర్.ఎఫ్) ద్వారా మంజూరైన 60,000/- అరవై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన (సీ.ఎం.ఆర్.ఎఫ్)- మంజూరి పత్రాలను బాధిత కుటుంబానికి అందచేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరి అయిన అని హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అడ్డగుట్ట కి చెందిన వీరవెంకట అర్జున షణ్ముకి కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా (సీ.ఎం.ఆర్.ఎఫ్) ద్వారా మంజూరైన 60,000/ - అరవై వేల రూపాయలుగా మంజూరు అయినవి అని,అదేవిధంగా ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే గాంధీ పునరుద్ఘాటించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని..ఎమ్మెల్యే గాంధీ ఈ సందర్భంగా తెలియచేశారు. ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధితుల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న తెలంగాణ బీసీ నేతలు డాక్టర్ కొమ్ము భేరి



**హైదరాబాద్,జూన్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సికింద్రాబాద్ లోని పరేడు గ్రౌండ్ లో జరిగిన తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్, రాష్ట్ర ముఖ్య సలహాదారు బేరి రామచందర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య నాయకులు మహాత్మ జ్యోతిరావు పూలే బిసి గురుకుల పాఠశాల సెక్రటరీ మల్లయ్య బట్టు మరియు పూలే విద్యావంతుల వేదిక చైర్మన్ వరంగల్ కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ మల్లేశ్వర్ ని మర్యాదపూర్వకంగా కలిసి అభినందించడం జరిగింది. ఆదివారం జరిగిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల హృదయాలు ఆనందంతో ఉప్పొంగే పర్వదినం తెలంగాణ అస్తిత్వానికి ఆత్మగౌరావానికి పట్టాభిషేకం జరిగిందన్నరని భేరి తెలిపారు. దశాబ్ది కాలం పూర్తి రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరులకు ఈ సందర్భంగా సీఎం నివాళులు అర్పించారన్నారు. డిసెంబర్ 7 2023న ప్రారంభమైన ప్రజా పాలనలో స్వేచ్ఛ పునర్ధరణకు మొదలైన వాటికి



ప్రాధాన్యత ఇచ్చామని,ముళ్లకంచలు, ఇనుప గోడలు తొలగించామని, యువత ఉద్యోగ నోటిఫికేషన్ పరీక్షల నిర్వహణను పారదర్శకంగా నిర్వహించడానికి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ను ప్రక్షాళన చేసా మన్నారు. 70 రోజుల్లోనే 30 వేల మంది యువతకు ఎల్బీ స్టేడియంలో ఉద్యోగ నియామక పత్రం అందించాం అని సీఎం అన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కేయూ జేఏసీ డాక్టర్ వంగల సుధాకర్, బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సాయన్న ముదిరాజ్, మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల టీచర్ డాక్టర్ వెంకన్న,వనపర్తి జిల్లా అధ్యక్షులు మధు యాదవ్, వికారాబాద్ జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు జింకల యాదయ్య యాదవ్, అందాల కుమార్ యాదవ్, రిటైర్డ్ ఆర్మీ ఎల్లన్న, రమేష్ యాదవ్, ఆవుల రాజన్న యాదవ్ మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

# సోనియా గాంధీ సాహసోపేత నిర్ణయం వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది

- ఘనంగా తెలంగాణ రాష్ట్ర 10 వ ఆవిర్భావ వేడుకలలో కాంగ్రెస్ నాయకులు గాలి బాలాజీ.



**కూకట్ పల్లి, జూన్ 3 (వార్తాప్రభ):** తెలంగాణ రాష్ట్ర 10వ ఆవిర్భావ వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కె పి హెచ్ బి కాలనీ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. రాజీవ్ రోటరీ వద్ద పతాక ఆవిష్కరణ చేసి, రాష్ట్రగీత ఆలాపన చేసి,కేక్ కట్ చేసి మిఠాయిలుపంచటం జరిగింది .ఆదివారంరమ్య గ్రౌండ్ వద్ద గల కాంగ్రెస్స్ పార్టీ ఆఫీస్ వద్ద పతాక ఆవిష్కరణ చెయ్యడం జరిగింది. సోనియా గాంధీ సాహసోపెత నిర్ణయం వల్లనే ఈ రాష్ట్రం ఏర్పడిందని వేరే వాళ్ళతో సాధ్యం అయ్యేదే కాదని, రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చి ఆమె రుణం తీర్చుకున్నారని, ప్రభుత్వం ప్రకటించిన అన్ని పథకాలు అమలావుతాయని, ప్రజాపాలన సాగుతుందని,అమరుల కుటుంబాలను, ఉద్యమకారులను గౌరవించుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టి పి సి సి కార్యదర్శి, కొ- ఆప్షన్ మెంబర్ గాలి బాలాజీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి మాజి అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, మహిళా అధ్యక్షురాలు రజిత, అరవింద్ రెడ్డి, పొడుగు అప్పారావు, రంగస్వామి,పి అర్ నాయుడు, ఫణింద్ర, రామారావు,పిడికిటి గోపాల్ చౌదరి,రాజేష్ గౌడ్, మేకల మైకేల్, బచ్చు మల్లి,టైగర్ రాజేష్, సుబ్బు,నితీష్ గౌడ్,నళినికాంత్, సంధ్యారాణి, వరలక్ష్మి, లక్ష్మి అరవింద,సుందరి,తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA**
**O.S. 29/2024**
Between :-
Bellapu Siva Prasad
... వాది
And
1). Kurmala Srinivas
2). Sunkerla Rama Krishna
... ప్రతివాదులు
To,
Kurmala Srinivas
... ప్రతివాది నెం. 1
పై దావాను వాది ప్రతివాదిపై దాఖలు చేసి యున్నారు. సదరు దావాలో ప్రతివాది నెం. 1• పై కోర్టు వారి ఎదుట హాజరు అగు నిమిత్తము ది. 27-6-2024వ తేదికి వాయిదా వేసి యున్నారు. కావున ది. 27-6-2024వ తేదిన ఉదయం గం. 10-30 ని, లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేని యడల పై దావాను మీ పరోక్షమున తీర్మానింపబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
**బెల్లపు సత్యనారాయణ**
**K. వెంకటేశ్వరరావు**
**కస్తూరిబాయి పేట, విజయవాడ - 10**
**సెల్ నెం. 9246472253, 9030785229**
31-05-2024

**మహారాజశ్రీ విజయవాడ 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**I.P. No. 1/2024**
Between :-
Kalidindi Venkata Naga Lingeswara Rao ... Petitioner
And
Kesava Commercial Corporation And Others ... Respondents
To,
Paytm, Indwell Square,
3rd Cross Road, Autonagar,
Vijayawada-7.
... 4th Respondent
పై నెంబరు పిటిషన్‌లోని 4వ రెస్పాండెంట్ అయిన మీకు మీ యొక్క హాజరు నిమిత్తము ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ నోటీసు ద్వారా మీరు ది. 26-6-2024న ఉదయం గం. 10-30 ని, లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, న్యాయవాది గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు ఉన్న యడల తెలుపుకోవలెను. లేని యడల పిటీషన్ మీ పరోక్షమున తీర్మానింపబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
**N. సాయి శంకర్**
పిటీషనర్ తరపు న్యాయవాది
పూర్ణానందపేట, విజయవాడ.
29-05-2024

# కామారెడ్డి పేద ప్రజలకు అండగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

**కామారెడ్డి, జూన్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి )**



కామారెడ్డి నియోజకవర్గం బి, కర్నాల్ మండల పెద్దమల్లారెడ్డి గ్రామానికీ చేందిన శంకరయ్య భార్య బాలమణి అనారోగ్యంతో బాధపడుతూ అపరేషన్ చేయవలసిందని చెప్పగానే వాళ్ల కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఉన్నందున గ్రామ కాంగ్రెస్ నాయకులకు సంప్రదించగా వెంటనే మన ప్రియతమా నాయకుడు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ కి విషయం చెప్పడంతో షబ్బీర్ అలీ వెంటనే స్పందించి నిమ్స్ హాస్పిటల్ డాక్టర్ తో మాట్లాడి బాలమణి కి ప్రభుత్వం తరపు నుండి చికిత్స నిమిత్తం 3,00,000/-రూపాయల ఎల్.ఓ.సి ఇవ్వడం జరిగింది.

# వేసవి విజ్ఞాన శిబిరంలో వివిధ రకాల పోటీలు





**విజయవాడ, జూన్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గవర్నర్ పేట నందు గల ఠాగూర్ స్మారక గ్రంధాలయం నందు వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా ఈ రోజు వివిధ రకాల పోటీలు నిర్వహించటం జరిగినది. ఇందులో భాగంగా విద్యార్థులు గత 20 రోజులుగా తాము నేర్చుకున్న అంశాలలో పోటీలు నిర్వహించటం జరిగినది. చిత్రలేఖన పోటీలు,



లెమన్ అండ్ స్పూన్, మ్యూజికల్ చైర్స్, ఆటల పోటీలు నిర్వహణ జరిగినది. అనంతరం గ్రంధాలయ అధికారిణి కే.రమాదేవి మాట్లాడుతూ జూన్ 5 న, దేశభక్తి గీతాల ఆలాపన, కథ చెప్పటం, పుస్తక సమీక్ష పోటీలు నిర్వహిస్తామని, అలాగే జూన్ 6 న, క్యారమ్ బోర్డ్, చదరంగం పోటీలు ఉంటాయని, కావున అందరూ పాల్గొనాలని చెప్పారు. విజేతలకు 07 తారీకు న బహుమతులు ఇవ్వబడునన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని , విద్యార్థులు, తల్లి,తండ్రులు, గ్రంధాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కిష్టయ్య కుటుంబానికి అండగా మాజీ సీఎం కేసీఆర్..



**హైద్రాబాద్,జూన్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలంగాణ కోసం ప్రాణాలను అర్పించిన అమరుడు కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మరోసారి అండగా నిలిచారు..కిష్టయ్య ప్రాణ త్యాగంతో కుటుంబ పెద్దను కోల్పోయిన కుటుంబానికి నేనున్నానని ఆనాడే మాట ఇచ్చిన కేసీఆర్ ఇచ్చిన మాటను నిలుపుకుంటూ వస్తున్నారు. కానిస్టేబుల్ కిష్టయ్య బిడ్డ వైద్య విద్య కోసం కేసీఆర్ ఆర్థిక సాయం.. ఎంబీబీఎస్ చదివించిన కేసీఆర్ పీజీ కోర్సుకు కూడా ఆర్థిక మద్దతు.నాడు ఎంబీబీఎస్ పూర్తి చేసుకున్న కిష్టయ్య బిడ్డ ప్రియాంక ఇప్పుడు పీజీ చదువుతున్నది. అందుకు మెడికల్ కాలేజీలో కట్టాల్సిన ఫీజు కోసం కావలసిన 24 లక్షల రూపాయల చెక్కును నేడు నంది నగర్ లో కిష్టయ్య కుటుంబానికి కేసీఆర్ అందించారు. అనంతరం వారితో కలిసి భోజనం చేశారు.. అమ్మను కష్ట పెట్టకుండా చూసుకోండని కిష్టయ్య పిల్లలకు బాధ్యత గుర్తు చేసిన కేసీఆర్.

# వెంకన్న స్వామి హుండీ ఆదాయం లెక్కింపు



**మల్కాజిగిరి, జూన్ 3 (వార్తా ప్రభ ప్రతినిధి) :** మల్కాజ్ గిరి ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవస్థానం లో స్వామి వారికి భక్తులు హుండీలో సమర్పించిన కానుకలను సోమవారం ఎండోమెంట్ పర్యవేక్షణ అధికారి డి రవికుమార్ సమక్షం లో లెక్కించగా 4,35,885 (నాలుగులక్షల ముప్పై ఐదు వేల ఎనిమిది వందల ఎనభై ఐదు రూపాయలు మాత్రమే) 80 రోజుల ఆదాయం వచ్చినట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎ బి రవీంద్ర రెడ్డి తెలిపారు. హుండీ లెక్కింపులో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ బి రవీంద్ర రెడ్డి , ప్రధాన అర్చకులు ముదుంబై వేంకట రమణా చార్యులు,అర్చకులు తులసి వెంకట రమణా చార్యులు, కొండ పాక వేణుగోపాలా చార్యులు ,క్లర్క్ సంద్రా సుధాకర్, ఆలయ మాజీ చైర్మన్లు ఉమేష్ సింగ్ రామదాసు సంతోష్ ముదిరాజ్, మాజీ ధర్మ కర్తలు , రవీందర్, రత్నాకర్, ఆలాపన, భక్తులు, , రత్నమాల, రత్న మాణిక్యం, సూర్యకుమారి, రాధమ్మ, పద్మజ రాజ్యలక్ష్మి, , విశ్వనాథ రావ్ ,నాగేశ్వర రావు, మల్లాది శివ రామ కృష్ణ, సుధారాణి, జయశ్రీ, , సునీత, రాజేశ్వరి, పద్మజ, కె పద్మ ,మాళవిక, శాంత కుమారి,కృష్ణ వేణి, అన్నపూర్ణ, ధనలక్ష్మి ,సావిత్రి,స్వరూప, వరలక్ష్మి, ప్రతిభ, కే వి ప్రసాద్, సాయీ లిఖిత్ రాజ్, తదితర భక్తులు పాల్గొన్నారు.

# లక్ష్యాలు పూర్తి చేయని మిల్లుల యజమానులు ఈనెల 26 లోగా పూర్తి చేయాలి

## జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్

**కామారెడ్డి, జూన్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కామారెడ్డి కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సోమవారం లక్ష్యాలు పూర్తి చేయని 35 మంది రైస్ మిల్ యజమానులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈనెల 26 లోగా లక్ష్యాలు పూర్తి చేయని రైస్ మిల్ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారి లక్ష్యం మేరకు బియ్యాన్ని ఎఫ్సిఐ కి అందజేయాలని సూచించారు. అందజేయని మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని చెప్పారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున బాబు, ఇన్చార్జి జిల్లా పౌరసరఫరాల మేనేజర్ నిత్యానందం, సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్లు కిష్టయ్య, శ్రీనివాస్,రైస్ మిల్లుల యజమానులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## ఏపీ రాజకీయం ఆంధ్రోళ్లను ఎక్కడకు తీసుకెళ్లనుంది?

వాట్సాప్ లో ఈ మధ్యన ఒక చిట్టి వీడియో వైరల్ అయ్యింది. అందులో గ్రౌండ్ బయట ఉన్న ఒక ఔత్సాహికుడు.. గ్రౌండ్ లో ఉన్న ఆటగాళ్లు ఎలా ఆడాలో చెబుతూ చేసే విన్యాసాలను చూసినోళ్లందరు సరదాగా నవ్వేశారు. కొందరు మాత్రం.. ఈ వీడియో అచ్చం తమ మాదిరే ఉందనుకున్నోళ్లు ఉన్నారు. దేశం ఏదైనా కానీ రాజకీయ అంశాలు ప్రజల్ని తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. ఇందుకు మన దేశం సైతం మినహాయింపు కాదు. కాకుంటే.. మన దేశంలో మరే రాష్ట్రంలోనూ లేని ప్రత్యేక రాజకీయ వాతావరణం ఆంధ్రప్రదేశ్ లో నెలకొందని చెప్పాలి. ఇక్కడి రాజకీయాల పుణ్యమా అని రాజకీయ వైరం వ్యక్తిగత స్థాయికి వెళ్లిపోయింది.దీని వల్ల రాజకీయ నాయకుల కంటే కూడా వ్యక్తుల మీద చూపే ప్రభావం ఎక్కువ. రాజకీయ వైరం ఒక మోతాదు వరకు ఉంటే సరిపోతుంది. కానీ.. దాని హద్దులు దాటేసి ఐదేళ్లు అవుతుంది. పొలిటికల్ పట్టు కోసం ఒక్కో అధినేత ఒక్కోలాంటి ఫార్ములను ప్రయోగిస్తుంటారు. రాజకీయంగా వైరం కొంత మేర బాగానే ఉంటుంది.అయితే.. అదెప్పటికి వ్యక్తిగత స్థాయికి వెళ్లకూడదు. గతంలో సైద్ధాంతికంగా.. రాజకీయంగా ఎంత వైరం ఉన్నప్పటికీ.. హద్దులు దాటకుండా జాగ్రత్తలు తీసుకునే వారు.గతంలో అసెంబ్లీ సమావేశాలు జరిగితే.. సభలో ఉన్నప్పుడు అధికార.. విపక్షాల మధ్య హాట్ హాట్ గా చర్చ సాగినప్పటికీ.. ఒకసారి సభ వాయిదా వేసిన తర్వాత.. ఇరు పార్టీల సభ్యులు కలిసి మెలిసి కులాసాగా కబుర్లు చెప్పుకోవటమే కాదు.. జోకులు వేసుకునేవారు. వారి తీరును చూసినోళ్లకు షాక్ తగిలేది. అప్పటివరకు అంతలా పోట్లాడుకొని.. సభ బయట ఇంత స్నేహపూర్వకంగా ఉండటమా? అన్న చర్చ జరిగేది.ఆ రోజులున్నంత కాలం దాని విలువ తెలీలేదు. ఇప్పుడు పరిస్థితులు మారాయి. సరదాగా మాట్లాడుకోవటం తర్వాత.. కనీసం బాగోగుల గురించి వాకబు చేసే పరిస్థితి లేదు. ఆ మాటకు వస్తే.. తన ప్రత్యర్థి నాశనం అయిపోవాలన్నట్లుగా ఆలోచిస్తున్న తీరు. ఇంతటి రాజకీయ వైరం మరో తెలుగురాష్ట్రమైన తెలంగాణలోనూ లేదు. ఒక్క ఏపీలోనే ఉంది. ఎన్నికలు జరిగాయి. ఫలితం మరో రోజులో రానుంది. ఇలాంటి వేళ.. ఏపీ ప్రజలంతా వచ్చే ఫలితం ఎలా ఉంటుంది? తాము కోరుకున్న వారికి అధికారం దక్కుతుందా? అన్న అంశంపై తీవ్రమైన టెన్షన్ తో ఉన్నారు.ఇలాంటివేళలోనే ఇప్పుడు ఆలోచించుకోవాల్సిన విషయం మరొకటి ఉంది. రాజకీయాల్ని వ్యక్తిగత వైరం స్థాయికి తీసుకెళ్లిన ఆంధ్రా రాజకీయ నేతలు.. ఇకనైనా మారాల్సిన అవసరం ఉండదు. వైరం పెరిగే కొద్దీ అశాంతి పెరుగుతుంది. రాష్ట్ర ఇమేజ్ దెబ్బ తీస్తుంది. ప్రగతి కుంటుబడుతుంది. పగలు.. ప్రతీకారాలే తప్పించి ప్రశాంత వాతావరణం ఉండదు. విభజనలో భాగంగా రాజధాని కోల్పోయి పదేళ్లు అవుతుంది. పునాది రాయి.. కొన్ని కట్టడాలు తప్పించి ఇంకేమీ లేదు. ఆ మాటకు వస్తే ఏపీ రాజధాని ఏది? అంటే క్లారిటీ లేని పరిస్థితి.ఇలాంటివేళలో.. రాజకీయాన్ని రాజకీయంగా చూడాలే తప్పించి.. ఆ రాజకీయంలో సమిధలుగా ప్రజలు మారకూడదు. అలాంటి పరిస్థితి ఏపీ ఇమేజ్ ను మాత్రమే కాదు భవిష్యత్తును కూడా దెబ్బ తీస్తుందన్నది మర్చిపోకూడదు. రాజకీయం ఉండాలి. అది ప్రజల భవితను మరింత సౌకర్యవంతంగా చేసేలా ఉండాలే తప్పించి.. వైరంతో పగలు.. ప్రతీకారాలతో రగిలిపోయేలా మాత్రం ఉండకూడదు. ప్రభుత్వాన్ని ఎవరైనా ఏర్పాటు చేయొచ్చు. కానీ.. ఈసారి కొలువు తీరే ప్రభుత్వం ఏదైనా సరే.. ఆంధ్రప్రదేశ్ రాజకీయ వాతావరణాన్ని మార్చేలా.. స్నేహపూర్వకం వాతావరణం ఉండేలా చేయాలి. అందుకు రాజకీయ పార్టీలు కంకణబద్ధులై ఉండటం అత్యవసరం.

## జిల్లాలో ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధం

- పార్లమెంట్ కు 13 మంది, 7 అసెంబ్లీలకు 86 మంది అభ్యర్థులు పోటీ
- జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి



**ఏలూరు :జూన్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఏలూరు జిల్లాలో ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ మంగళవారం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి చెప్పారు. స్థానిక సర్ సి.ఆర్. రెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ లోని కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 4వ తేదీ మంగళవారం ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం అవుతుందని, మొదటగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రారంభమైన అనంతరం 8. 30 నిలకు ఈవీఎం లలో ఓట్ల లెక్కింపు ప్రారంభవుతుందన్నారు. జిల్లాలో ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గంలో 13 మంది, 7 అసెంబ్లీ నియోజకవర్గాలకు 86 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారన్నారు. జిల్లాలో షుమారు 17 వేల 500 పోస్టల్ బ్యాలెట్ లు లెక్కించవలసి ఉందన్నారు. ఆయా నియోజకవర్గాల వారీ పోలింగ్ స్టేషన్ ల ఆధారంగా 16 నుండి 21 రౌండ్లు ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. ఓట్ల లెక్కింపునకు 869 మంది సిబ్బందిని నియమించడం జరిగిందని, వీరిలో ఒక్కక్క టేబుల్ కి కౌంటింగ్ సూపెర్వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్, మైక్రో అబ్జార్వర్ ఉంటారన్నారు. కౌంటింగ్ హాలులోకి సెల్ ఫోన్ మరియు ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి ఉందన్నారు. లెక్కింపు కేంద్రం వద్ద వాహనాల పార్కింగ్ కోసం కౌంటింగ్ అధికారులకు ఏజెంట్లకు, మీడియా కు వేరువేరుగా పార్కింగ్ జోన్ లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అత్యవసర పరిస్థితిలో వైద్య సేవలను అందించేందుకు వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేయడం జరిగిందని, రెండు అంబులెన్స్ లను అందుబాటులో ఉంచుతున్నామన్నారు. ఓట్ల లెక్కింపు పూర్తి అయినతరువాత కూడా ఊరేగింపులు, ర్యాలీలకు అనుమతి లేదన్నారు. మంగళవారం రోజంతా మద్యం విక్రయాలపై నిషేధం ఉందన్నారు. దెందులూరు నియోజకవర్గంలో 4, 5 తేదీలలో మద్యం విక్రయాలపై నిషేధం ఉందన్నారు. కౌంటింగ్ సమయంలో సోషల్ మీడియా లో ఉద్రేక పూరిత మెసేజ్ లు పంపడం, ఫేక్ న్యూస్ లు ప్రచారం చేయడం నేరమన్నారు.

## విద్యార్థినికి అండగా నిలిచిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్




**కళ్యాణదుర్గం జూన్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి )** కళ్యాణదుర్గం మండలం మల్లిపల్లికి చెందిన ఎం. దేవిప్రియ విషజ్వరంతో బాధపడుతున్న విద్యార్థినికి అండగా ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దేనాయక్ నిలిచింది. ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ. 20వేల ఆర్థిక సాయం బాలిక తాత చౌడప్ప, బాబాయ్ మధు, రమణలకు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ వారు అందించారు.కార్యక్రమంలో సురేష్, అబ్దుల్ వాహబ్, సాయినాథ్, తిప్పేస్వామి, మల్లికార్జున, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

## 48 డివిజన్ టిడిపి అధ్యక్షులు పేరాబత్తుల రమణ ఆధ్వర్యంలో ఘనంగా సుజనా చౌదరి జన్మదిన వేడుకలు

- ప్రజలకు స్వీట్లు , మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



**విజయవాడ పశ్చిమ జూన్ 2: (వార్తా ప్రభ ప్రతినిధి )** ఎన్ డి ఏ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరి ఘనవిజయం సాధించి ఎమ్మెల్యే కావడం ఖాయమని 48వ డివిజన్ తెలుగుదేశం అధ్యక్షులు పేరాబత్తుల రమణ అన్నారు. ఆదివారం చిట్టినగర్ సెంటర్లోని రమణ కార్యాలయంలో సుజనా చౌదరి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రజలకు స్వీట్లు ,మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పేరాబత్తుల రమణ మాట్లాడుతూ జూన్ 4వ తేదీ నాటి ఎన్నికల కౌంటింగ్ లో సుజనా చౌదరి అఖండ విజయం సాధించి పశ్చిమ ఎమ్మెల్యే అవడం ఖాయమని అన్నారు. పశ్చిమ నియోజకవర్గం లోని కొండ ప్రాంత ప్రజల సమస్యలతో పాటు నియోజకవర్గ సమస్యలను సుజనా చౌదరి పరిష్కరించగలరని ఆయన అన్నారు. అలాగే చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం తథ్యమని చెప్పారు. విజయవాడ ఎంపీగా కేశినేని చిన్ని అఖండ విజయం సాధిస్తారని చెప్పారు. ఎంపీ చిన్ని, సుజనా చౌదరి కలయికలో విజయవాడ నగరం అత్యద్భుతంగా అభివృద్ధి చెందగలదని అన్నారు. తెలుగుదేశం 48, 49 డివిజన్ల క్లస్టర్ ఇన్చార్జి గణపా రాము మాట్లాడుతూ విజయవాడ నగరాభివృద్ధికి కేశినేని చిన్ని, నుజనా చౌదరి సంయుక్తంగా కృషి చేస్తారని అన్నారు. ట్రబుల్ షూటర్ గా పేరుపొందిన సుజనా చౌదరి పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయగలరని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మద్దినేని చెంచయ్య, బోయళ్ల కృష్ణ , చొక్కర అప్పారావు, నెర్జీ రామారావు, ఉప్పాడి రాము, పొన్నాడ రాము, ఎస్.కె నాగూర్, ఎస్.కె కాజా, అడ్డూరి శంకర్ , పిల్లా సాయికుమార్, సగురుపిళ్ళ సింహాచలం, తుపాకుల రామకృష్ణ, ఈది పార్వతి, వీర్ల వెంకట రమణమ్మ, లింగం వాణి తదితరులు పాల్గొన్నారు.

### ప్లాస్టిక్ గ్లాసులొద్దు.....స్టీల్ గ్లాసులే ముద్దు..నినాదాలతో

## రెండు నెలలుగా కొనసాగుతున్న హరివిల్లు ఫౌండేషన్ వారి మజ్జిగ పంపిణీ సేవలు



**విజయవాడ పశ్చిమ జూన్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గత రెండు నెలల నుంచీ ప్రతి ఆదివారం దాహార్తులకు మజ్జిగ పంపిణీ సేవాకార్యక్రమాన్ని నిర్వహిస్తున్న హరివిల్లు ఫౌండేషన్ వారు ప్లాస్టిక్ గ్లాసులొద్దు..స్టీల్ గ్లాసులేముద్దు నినాదాలతో..... ఏలూరురోడ్డులోని రాజ్ టవర్స్ ప్రక్కన ఆదివారం ఉదయం 11బీ00 గంటల నుంచి మధ్యాహ్నం 2:00 గంటలవరకూ వేడి గాలులతో ఇబ్బంది పడుతున్న పాదచారులకు, వాహనచోదకులకు చల్లటి మజ్జిగను అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు మరియు ప్రధానకార్యదర్శి అయిన డాక్టర్ శరత్ కుమార్ మాట్లాడుతూ గత రెండు నెలలుగా మా ఫౌండేషన్ తరపున నగరంలోని వివిధ ప్రాంతాలలోని ప్రజలకు మజ్జిగ పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని, ప్రత్యేకించి తాము చేస్తున్న మజ్జిగ పంపిణీలో వీలయినంతవరకూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలనే ఉద్దేశంతో డిస్పోసబుల్ గ్లాసులను వాడకుండా కేవలం స్టీలు గ్లాసులలోనే ప్రజలకు మజ్జిగను అందజేస్తున్నామని, ఈరకంగా చేయడంవల్ల కొంతవరకూ పర్యావరణానికి ఎటువంటి ముప్పు లేకుండా చేయగలుగుతున్నామని ,తాము పాటిస్తున్న ఈ పద్ధతిని చూసి ప్రజలు కూడా మెచ్చుకుంటున్నారని తెలియచేసారు.ఫౌండేషన్ సహాయ కార్యదర్శి యు. కనకారావు మాట్లాడుతూ గత రెండు నెలలుగా తమ ఫౌండేషన్ ద్వారా విజయవాడలోని వివిధ ప్రాంతాలలో మజ్జిగ పంపిణీ సేవాకార్యక్రమాన్ని చేస్తున్నామని, ఈ వేసవి సెలవుల్లో విజయవాడకు ప్రత్యేకించి ఏలూరురోడ్డు, బీసెంటురోడ్డుకి బయటి ప్రాంతాల నుంచి ప్రజలు ఎక్కువగా రాకపోకలు సాగిస్తుంటారని వారిలో ఎక్కువగా కుటుంబసభ్యులతో కలిసి ఈ ప్రాంతానికి వస్తుంటారని అటువంటివారికి మా ఫౌండేషన్ ద్వారా ఇలా సేవ చేయడం తమకు ఆనందం కలిగిస్తుందని,తాము చేస్తున్న ఈ సేవాకార్యక్రమానికి సహకరిస్తున్న ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలియచేసారు. ఈరోజు జరిగిన మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో ఫౌండేషన్ సీనియర్ సభ్యులు ఎం బాలసూర్యనారాయణ, ఫౌండేషన్ సభ్యులు జి.ఎన్.బి.అప్పలరాజు, నజీర్ మొహమ్మద్, చింతాడ శివ, కోడేదాసు శ్రీనివాసరావు,ఇమ్మడి భార్గవ్,పత్తికాయల లక్ష్మణరావు తదితరులు పాల్గొని తమ సేవలను అందజేశారు.

## నేటి యువత ఏపీ సి ఆర్ డి ఏ మాజీ డైరెక్టర్ రాముడు ని ఆదర్శంగా తీసుకోవాలి

- డాక్టరు ఏ పి జే అబ్దుల్ కలామ్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు వేముల వెంకట్రావు పిలుపు
- వేముల వెంకట్రావు ఆధ్వర్యంలో ఏ పి సి ఆర్ డి ఏ మాజీ డైరెక్టర్ రాముడు కి ఘన సత్కారం



**విజయవాడ పశ్చిమ జూన్ 3: (వార్తా ప్రభ ప్రతినిధి )** ఏపీ సి ఆర్ డి ఏ మాజీ డైరెక్టర్ వి. రాముడు దంపతులకు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు వేముల వెంకట్రావు ఆధ్వర్యంలో ఘనసత్కారం జరిగింది. ఆదివారం విజయవాడ ఆంజనేయ వాగు సెంటర్ లోని శ్రీ విఘ్నేష్ స్టూడియోలో ఏపీ సి ఆర్ డి ఏ వి రాముడు రిటైర్మెంట్ సందర్భంగా రాముడు దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ



కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త డాక్టర్ ఎన్వి రావు మాట్లాడుతూ రాముడు ఎంతో కష్టపడి చదివి ఈ స్థాయికి వచ్చారని, మంచి అధికారిగా పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్నారని ప్రశంసించారు. అబ్దుల్ కలాం సేవాసమితి అధ్యక్షులు వేముల వెంకట్రావు మాట్లాడుతూ యువత అంతా కూడా ఏపీ సి ఆర్ డి ఏ మాజీ డైరెక్టర్ రాముడు ని ఆదర్శంగా తీసుకొని బాగా చదువుకొని మంచి అభివృద్ధి సాధించాలని అన్నారు. నిజాయితీగల అధికారిగా రాముడు సేవలందించారని కొనియాడారు. ఆయన శేష జీవితం సుఖసంతోషాలతో కొనసాగాలని వెంకటరావు ఆకాంక్షించారు. ఇంకా ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ స్మైల్ ప్రెసిడెంట్ రాజగిరి సోమేశ్వరావు, నమ్మి అప్పారావు, పేరం కోటిరెడ్డి, కిలారు జగదీష్ ,దేవర వెంకట్రావు, పి. పరమేశ్వరరావు, ఎల్ శ్యాం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ల లెక్కింపు కేంద్రంలో ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్!!!



**మచిలీపట్నం జూన్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సోమవారం కృష్ణా యూనివర్సిటీలోని ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. మంగళవారం రోజున ఓట్ల లెక్కింపు జరుగనున్న నేపథ్యంలో విభాగాల వారీగా ఆయన ఏర్పాట్లను పరిశీలించారు. పరిశీలనలో ముందుగా ఆయన ఆయా నియోజకవర్గాల కౌంటింగ్ హాళ్లలోకి ప్రవేశించే సిబ్బంది, పోటీ చేసిన అభ్యర్థులు, ఏజెంట్ల మొబైల్ ఫోన్లను భద్రపరిచేందుకు కృష్ణా యూనివర్సిటీ ప్రాంగణం వద్ద నియోజకవర్గాల వారీగా ఏర్పాటు చేసిన సెల్ ఫోన్లు భద్రపరచు కౌంటర్ ను పరిశీలించి ఎలాంటి గందరగోళం లేకుండా తగు రీతిలో కౌంటర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. యూనివర్సిటీ ప్రాంగణం నుండి నియోజకవర్గాల వారీగా కౌంటింగ్ హాళ్ళకు చేరుకునేందుకు అభ్యర్థులు, ఏజెంట్లు, కౌంటింగ్ సిబ్బందికి అర్థమయ్యే రీతిలో పెద్ద అక్షరాలతో సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. యూనివర్సిటీ పరిపాలన భవనం వద్ద ఏర్పాటు చేసిన పెయిడ్ క్యాంటీన్ ప్రదేశమును మార్చాలని, దాన్ని నిర్మాణంలో ఉన్న ఫార్మసీ భవనం దగ్గరకు మార్చాలని సూచించారు. ఓట్ల లెక్కింపు రోజున ఎలాంటి గందరగోళం లేకుండా రౌండ్ ల వారీగా మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గంతో పాటు ఏడు నియోజకవర్గాల ఎన్నికల ఫలితాలను మీడియా వారికి చేరవేయడం, అదేవిధంగా ఫలితాలను ప్రకటించడంలో కమ్యూనికేషన్ సెంటర్ విభాగం అధికారులు జాగ్రత్త వహించాలన్నారు. తదుపరి ఆయన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అకాడమిక్ భవనంలోని పోస్టల్ బ్యాలెట్, ఈవీఎం కౌంటింగ్ హాళ్లలోని ఏర్పాట్లను పరిశీలించారు. ఈ క్రమంలో మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు అసెంబ్లీ నియోజకవర్గ పోస్టల్, కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలకులు జాన్ కింగ్స్ లే ఐఏఎస్ కు జిల్లా ఎన్నికల అధికారి వివరించారు.అనంతరం ఆయన కౌంటింగ్ సిబ్బందికి ఓట్ల లెక్కింపు కు ముందు రోజు రాత్రి రుద్రవరం గురుకుల పాఠశాల, మచిలీపట్నంలోని సాంఘిక సంక్షేమ శాఖ వారి ప్రభుత్వ కళాశాల బాలికల వసతి గృహం నెం.2లో ఏర్పాటు చేస్తున్న వసతి సౌకర్యాలను పరిశీలించారు.ఈ పర్యటనలో జిల్లా ఎన్నికల అధికారి వెంట జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, అదనపు ఎస్పీ ఎస్వీడీ ప్రసాద్, రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శివాజీ ముదిరాజ్ ఆధ్వర్యంలో సుజనా జన్మదిన వేడుకలు




**విజయవాడ పశ్చిమ, జూన్ 3, (వార్తా ప్రభ ప్రతినిధి) :** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఎన్డీయే కూటమిఅభ్యర్థి యలమంచిలి సత్యనారాయణ చౌదరి (సుజన చౌదరి) జన్మదిన సందర్భంగా 42వ డివిజన్ఆఫీసులో డివిజన్ అధ్యక్షుడు శివాజీ ముదిరాజ్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈసందర్భంగా శివాజీ ముదిరాజ్ మాట్లాడుతు జూన్ నాలుగవ తేదీ నాటి ఎన్నికల కౌంటింగ్లో రాష్ట్రంలోచంద్రబాబు నాయుడు సీఎం కావడం ఖాయమని అన్నారు. అలాగే పశ్చిమలో సుజనా చౌదరిఘనవిజయం సాధిస్తారని, పశ్చిమ నియోజకవర్గం సుజనాచౌదరి నేతృత్వంలో మంచి అభివృద్ధిసాధించగలదన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి పెద్ది సతీష్, టిఎన్టియుసి పశ్చిమనియోజకవర్గం అధ్యక్షులు హనుమంతరావు, రజక సంఘ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ముదిగొండ శివ,మైనార్టీ జిల్లా నాయకులు రెహమాన్, వెంకట్రావు, కేశనా రమేష్, పోతల శీను, గజపతి, ముప్వశ్యామ్, అనుదీప్, ఉంగరాల సతీష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ద్వారకా తిరుమల ఆలయాన్ని సందర్శించిన కేశినేని శివనాథ్ ( చిన్ని

- కుటుంబ సమేతం స్వామివారి దర్శనం,ప్రత్యేక పూజలు





**విజయవాడ పశ్చిమ జూన్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి )** విజయవాడ టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) ఏలూరు నియోజకవర్గంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకా తిరుమల ఆలయాన్ని కుటుంబ సమేతంగా సందర్శించారు. కేశినేని శివనాథ్ తో పాటు ఆయన సతీమణి జానకి లక్ష్మీ, కుమారుడు వెంకట్ వేంకటేశ్వరస్వామి సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అర్చకులు శివ నాథ్ ను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. రాష్ట్ర ప్రజలందరూ ఎదురుచూస్తున్న ఉషోదయం జూన్ 4వ తేదీన ఉదయించాలని...చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలనే ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని వేంకటేశ్వరస్వామిని కోరుకోవటంతో పాటు.. రాష్ట్ర ప్రజలందరిపై స్వామి ఆశీస్సులు ఉండాలని ప్రార్థించినట్లు కేశినేని శివనాథ్ తెలిపారు.

## ప్లాస్టిక్ నిషేధమా.. ఇదేనా..నీ చిరునామా......

- కోట్లాది రూపాయల ప్రభుత్వ ప్రచారం మురుగు కాలువల పాలేనా...



**విజయవాడ పశ్చిమ జూన్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరంలో ప్లాస్టిక్ నిషేధం ఎంత ఖచ్చితత్వంతో అమలౌతుందో.....నగరంలో మురుగు కాలువలే ప్రత్యక్ష సాక్ష్యం చెబుతున్నాయి. ప్రపంచంలో ప్లాస్టిక్ నిషేధంపై ప్రపంచ వ్యాప్తంగా ప్రజల్లో చైతన్యం తీసుకు రావడానికి ఎవ్వరికీ తోచిన మార్గాలు వారు ఎంచుకొంటున్నారు. మన రాష్ట్రంలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, పూర్తిగా నిషేధంపై అమలు చేయాలని అధికారులకు మొక్కుబడిగా ప్రకటనలు ఇస్తున్నారనే విమర్శలు వచ్చిపడుతున్నాయి. కొన్నాళ్ళ హడావుడి చేయడం అంతా ""సర్దుమణిగాక"" అందరూ మిన్నకుండి పోవడంతో ఆనవాయితీగా వస్తోందనే విమర్శలు నిజం చేస్తూ నగరంలో వున్న మురుగు కాలువలు నిండా మురుగు నీటి జాడే లేకుండా ప్లాస్టిక్ బాటిల్స్ తో నిండిపోతున్నాయి. అస్సలు ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించే దిశా చర్యలు తీసుకోవాలని నగర వాసులు కోరుతున్నారు. క్యారీ బ్యాగులు, ప్లాస్టిక్ సీసాలు, నిత్యం టన్నుల కొద్దీ శానిటరీ సిబ్బంది బయటకు తరలిస్తునే వున్నారు. గుట్కాలు ,పాన్ మసాలా లు అమ్మకాలు నిషేధం....ప్లాస్టిక్ నిషేధం అంటారేగాని....అస్సలు వాటిని తయారు చేస్తున్నా వారు లైసెన్సు ని రద్దుచేయరు. ఉత్పత్తులు అపేస్తేగా. వాడకం ఆగేది.ఆ దిశగా ఏ రాష్ట్ర ప్రభుత్వాలు అడుగులు వేయడంలేదు.పర్యావరణ పరిరక్షణ కోసం అవగాహన ర్యాలీ లు నిర్వహించడం కాదు. వాటి తయారీ మూలమైన ఫ్యాక్టరీలను మూసేయాలని నగర వాసులు కోరుతున్నారు.

## కలుషిత ఆహారం తిని నలుగురికి ఫుడ్ పాయిజన్

**ధర్మవరం జూన్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కలుషిత ఆహారం తిని నలుగురు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటన సోమవారం మధ్యాహ్నం ముదిగుబ్బ మండలం, మంగళమడకలో జరిగింది. గ్రామానికి చెందిన పద్మావతి, నిఖిల్, జయరాజు, రామచంద్రమ్మలను ముదిగుబ్బ అసుపత్రికి తరలించి మెరుగైన సేవలకోసం ఆర్డీటీ బత్తలపల్లి అసుపత్రికి తరలించినట్లు 108 సిబ్బంది మల్లేశ్ తెలిపారు.

# బెజవాడ కనకదుర్గమ్మ హుండీల ఆదాయం రూ 3 కోట్ల 48 లక్షల 33 వేల 515 లు



**విజయవాడ పశ్చిమ జూన్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**బెజవాడ కనకదుర్గమ్మ హుండీల లెక్కింపు సోమవారం నిర్వహించారు.శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానము, ఇంద్రకీలాద్రి పై జరిగిన హుండీల లెక్కింపు లో 18 రోజులగ్గాను రూ.3,48,33,515/- లు,కానుకల రూపములో వచ్చాయని అధికారికంగా వెల్లడించారు. అంతే గాకుండాబంగారం: 535 గ్రాములు, వెండి: 7 కేజీల 840 గ్రాములు భక్తులు హుండీ ద్వారా సమర్పించుకున్నారు.విదేశీ కరెన్సీ:యు ఎస్ ఏ- 601 డాలర్లు,ఇంగ్లాండ్ - 5 పౌండ్లు,ఓమన్ - 100 బైంసాలు, కేనెడా - 10 డాలర్లు,యు ఏ ఈ - 525 దిర్హమ్స్,కువైట్ - 1 దినార్,సౌదీ - 132 రియాల్స్, క్వాటర్ - 9 రియాల్స్,యూరో - 10 యూరోలు,సింగపూర్ - 2 డాలర్లు. హుండీల్లో వేశారని అధికారులు తెలిపారు.ఈ హుండీ లెక్కింపు నందు ఆలయ అధికారులు, దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ సిబ్బంది, ఎస్ పి ఎఫ్ మరియు %×%-టౌన్ పోలీసు సిబ్బంది, భవానీ సేవా దారులు హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆన్ లైన్ లో ...ఈ...హుండీ ద్వారా రూ. 1,31,114/-లు భక్తులు చెల్లించుకున్నారనిఆలయ కార్యనిర్వహణాధికారి.కే ఎస్ రామారావు తెలిపారు.

# క్యాన్సర్ వ్యాధి బాధిత బాలుని కి ఆర్థిక చేయూత



**విజయవాడ పశ్చిమ జూన్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న మూడు సంవత్సరముల బాలుని సిటీ పోలీసులు దీవెన ఫౌండేషన్ ద్వారా ఆర్థిక చేయూత నిచ్చారు. రాయబారపు శరత్ తండ్రి తిరువూరు కి చెందిన బిక్షాలరావు రోజువారి కూలీ గా జీవనం సాగిస్తున్నారు. మూడేళ్ళ వారి కుమారుడు గత కొంత కాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు. ట్రీట్మెంట్ నిమిత్తం చాలా ఖర్చు చేశారు. ఇప్పుడు కీమోథెరఫీ ట్రీట్మెంట్ జరుగుతుంది. సహాయము కొరకు దీవెన ఫౌండేషన్ వారిని ఆశ్రయించడం జరిగింది. సోమవారం దీవెన ఫౌండేషన్ విజయవాడ సిటీ పోలీసులు తరపున 10000/- రూపాయల ఆర్థిక సహాయం బాబు హాస్పిటల్ ఖర్చులు నిమిత్తం అందజేశారు. గ్రూప్ సభ్యులు హెడ్ కానిస్టేబుల్ జాజుల నాగరాజు, మరియు శ్రీధర్ ,తిరువూరులో బాలుని ఇంటికి వెళ్లి ఆర్థిక సహాయం అందించారు. పేదవారికి ఆపదలో ఉన్నవారికి సహాయము అందిస్తున్న ఫౌండేషన్ సభ్యులకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం లో ఓట్ల లెక్కింపు సిబ్బందికి శిక్షణ మరియు రిహార్సల్ సెషన్






**విజయవాడ పశ్చిమ జూన్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సార్వత్రిక ఎన్నికల 2024లో భాగంగా, విజయవాడ అసెంబ్లీ 80 సెంట్రల్ నియోజకవర్గం కోసం సోమవారం ఉదయం విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ కొత్త భవనం సమావేశ హాల్లో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో సెంట్రల్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి స్వప్నిల్ దినకర్ పుండ్కర్ లెక్కింపు సిబ్బందికి శిక్షణ మరియు రిహార్సల్ సెషన్ నిర్వహించారు. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం జూన్ 4, 2024న జరిగే లెక్కింపు కోసం సిబ్బందిని కంట్రోల్ యూనిట్లు మరియు పోస్టల్ బ్యాలెట్ లను సమర్థవంతంగా మరియు ఖచ్చితంగా నిర్వహించడానికి అని కమిషనర్ అన్నారు.పరిశీలకుడు అభిషేక్ ధావన్ ఈ సమావేశానికి హాజరై, ఏర్పాట్లను తనిఖీ చేసి, లెక్కింపు ప్రక్రియపై సిబ్బందికి సమగ్ర సూచనలు అందించారు. లెక్కింపు ప్రక్రియ అత్యున్నత ప్రమాణాలతో ఖచ్చితంగా మరియు పారదర్శకంగా కొనసాగాలని అన్నారు. చీఫ్ సిటీ ప్లానర్ జివిజిఎస్వి ప్రసాద్, సెంట్రల్ ఎంఆర్వో రవీంద్రనాథ్ టాగోర్, నార్త్ ఎంఆర్వో శంకర్ కూడా ఈ సమావేశానికి హాజరై, లెక్కింపు ప్రక్రియ సజావుగా సాగేందుకు చర్చల్లో పాల్గొన్నారు.

# బత్తలపల్లి లో 21 ద్విచక్ర వాహనాలు స్వాధీనం



**ధర్మవరం జూన్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సరైన పత్రాలు లేని 21 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు బత్తలపల్లి ఎస్సై శ్రీనివాసులు సోమవారం పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా కార్డెన్ సెర్చ్ చేపట్టి వేల్పుమడుగు, డి. చెర్లోపల్లి, బత్తలపల్లి, తంబాపురం గ్రామాలలో ఉన్న వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. వాటికి సంబంధించిన రికార్డులు సక్రమంగా ఉంటే తీసుకుని పోలీస్ స్టేషన్లో సంప్రదించాలన్నారు. లేకపోతే వాటిని సీజ్ చేస్తామని పేర్కొన్నారు.

# కౌంటింగ్ కు సర్వం సిద్ధం

- కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు
- పాసులు ఉన్న వారికి మాత్రమే కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతి
- ఈసీఐ నిబంధనల మేరకు ఓట్ల లెక్కింపునకు పూర్తిస్థాయిలో సిద్ధం






**ఇబ్రహీంపట్నం జూన్ 03(వార్తా ప్రభ ప్రతినిధి):**-ఎన్టీఆర్ జిల్లాలోని విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గంతో పాటు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి జూన్ 4న చేపట్టనున్న ఓట్ల లెక్కింపునకు ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా కౌంటింగ్ కేంద్రాలను పూర్తిగా సిద్ధం చేశారు అధికారులు. ఇబ్రహీంపట్నం, జూపూడిలోని నోవా, నిమ్రా కళాశాలల్లో కౌంటింగ్ ప్రక్రియ చేపట్టేందుకు చేసిన ఏర్పాట్లు చేశారు. ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద చేసిన మూడంచెల భద్రతా ఏర్పాట్లతో పాటు ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో ఓట్ల లెక్కింపు ప్రక్రియను నిర్వహించేందుకు కౌంటింగ్ గదుల్లో చేపట్టిన చర్యలు చేపట్టారు. కౌంటింగ్ సూపర్ వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లు తదితరులతో పాటు ఇతర సహాయ, భద్రతా సిబ్బంది కౌంటింగ్ ప్రక్రియలో పాల్గొననున్న నేపథ్యంలో ప్రణాళిక ప్రకారం పార్కింగ్, భద్రత, సెల్‌ఫోన్ కలెక్షన్ల పాయింట్లు, సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు చేశారు. ఎక్కడా ఎలాంటి గందరగోళానికి తావులేకుండా సరైన విధంగా బ్యారికేడింగ్ చేయడంతో పాటు సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. మీడియా కేంద్రం ద్వారా రౌండ్ల వారీగా ఫలితాల వెల్లడికి ప్రత్యేక ఏర్పాట్లు, హైస్పీడ్ ఇంటర్నెట్ సౌకర్యంతో పాటు కంప్యూటర్లు, ప్రింటర్లు తదితరాలు మీడియా సెంటర్,అభ్యర్థులు, ఎలక్షన్ ఏజెంట్లు, కౌంటింగ్ ఏజెంట్లకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే రౌండ్ల వారీగా అధికారులు, సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. కౌంటింగ్ సందర్భంగా ఇబ్రహీంపట్నం లో పోలీసులు భారీ భద్రత ఏర్పాటు చేశారు. పోస్ట్ చేసింది మాత్రమే కౌంటింగ్ కేంద్రాల్లో అనుమతి ఇస్తారు, హనుమంతుడు లేకుండా కౌంటింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో సంచరించిన కేసు నమోదు చేస్తామని డీసీపీ హరికృష్ణ తెలిపారు.

# కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రాస్

- సాయత్రం వరకు ఫలితాలు వచ్చే అవకాశం



**హైదరాబాద్ : జూన్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**హైదరాబాద్ జిల్లాలో రెండు సికింద్రాబాద్, హైదరాబాద్ పార్లమెంట్ లతో పాటు సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికలు కౌంటింగ్ జూన్ 4న జరుగనున్నాయి. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఖైరతాబాద్, జూబ్లీ హిల్స్ అసెంబ్లీ సెగ్మెంట్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ కౌంటింగ్ కు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.ఉదయం 8 గంటలకు కౌంటింగ్ పక్రియ ఆయా పార్లమెంటు పరిధిలో అసెంబ్లీ సెగ్మెంట్ లా వారీగా జరగనున్నాయి. 8-సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో 7 అసెంబ్లీ సెగ్మెంట్ లైన సికింద్రాబాద్, ముషీరాబాద్, అంబర్ పేట్, జూబ్లీ హిల్స్, ఖైరతాబాద్, నాంపల్లి సెగ్మెంట్ లు కాగా, 9-హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలో బహద్దూర్ పుర, చాంద్రాయణ గుట్ట, యాకత్ పుర, మలక్ పేట్, కార్వాన్ అసెంబ్లీ సెగ్మెంట్ కలవు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ఉదయం 8 గంటలకు చార్మినార్ అసెంబ్లీ సెగ్మెంట్ లో లెక్కింపు ఆర్ ఓ ల నిర్వహిస్తారు. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో పొలైన పోస్టల్ బ్యాలెట్ లు సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో గల సికింద్రాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్ కౌంటింగ్ కేంద్రమైన ప్రొఫెసర్ జి.రాం రెడ్డి డిస్టెన్స్ ఎడ్యుకేషన్ భవనం ఉస్మానియా యూనివర్సిటీ, సఫరేట్ లలో లెక్కింపు చేస్తారు. అదే విధంగా సికింద్రాబాద్ అసెంబ్లీ ఉప ఎన్నికల లెక్కింపు వెస్లీ కాలేజీ సికింద్రాబాద్ లో పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు జరుగుతుంది. ఈ మూడు చోట్ల పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు లేని మిగతా సెగ్మెంట్ లో ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు జరుగుతుంది. ఒక్కొక్క సెగ్మెంట్ లెక్కింపు ప్రక్రియ సాయత్రం 4 గంటల వరకు పూర్తి కానున్నది. సికింద్రాబాద్ పార్లమెంట్ లో ముషీరాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్ లో 274 పోలింగ్ కేంద్రాలు కాగా 14 టేబుల్ ఏర్పాటు చేయగా 20 రౌండ్ల లో పోలింగ్ పూర్తవుతుంది. అంబర్ పేట్ లో 236 పోలింగ్ స్టేషన్ లకు17 రౌండ్లు, ఖైరతాబాద్ లో 245 పోలింగ్ కేంద్రాలు కాగా 18 రౌండ్లు, జూబ్లీ హిల్స్ అసెంబ్లీ సెగ్మెంట్ లో 329 పోలింగ్ స్టేషన్లు కాగా 20 టేబుల్స్ ఏర్పాటు చేసారు. 17 రౌండ్ల ఓట్ల లెక్కింపు పూర్తవుతుంది, సనత్ నగర్ అసెంబ్లీ లో 229 పోలింగ్ స్టేషన్ 17 రౌండ్లు, నాంపల్లి 277 పోలింగ్ స్టేషన్లు కాగా 20 రౌండ్ల లో, సికింద్రాబాద్ లో 220 పోలింగ్ స్టేషన్ లు కాగా 16 రౌండ్ల లో పూర్తి కానున్నది. హైదరాబాద్ పార్లమెంట్ లో మలక్ పేట్ అసెంబ్లీ సెగ్మెంట్ లో 300 అసెంబ్లీ సెగ్మెంట్ లో 22 రౌండ్లు, కార్వాన్ లో 311 పోలింగ్ స్టేషన్ లు కాగా 23రౌండ్లు, గోషామహల్ అసెంబ్లీ 235 పోలింగ్ కేంద్రాలు 17 రౌండ్లు, చార్మినార్ అసెంబ్లీ లో 198 పియస్ లు కాగా 15 రౌండ్ల లో, చాంద్రాయణ గుట్ట లో 305 పి యస్ లు కాగా 22 రౌండ్లు, యాకుత్ పుర లో 332 పి యస్ లు కాగా 24 రౌండ్లలో, బహద్దూర్ పుర అసెంబ్లీ సెగ్మెంట్ లో 19 రౌండ్ల లో ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తి అవుతుంది. సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నిక సందర్భంగా మొత్తం 242 పోలింగ్ కేంద్రాలు కాగా ఓట్ల లెక్కింపు కోసం 14 టేబుల్స్ ఏర్పాటు చేయగా 17 రౌండ్ల లో లెక్కింపు పూర్తి కానుంది.

## ఓట్ల లెక్కింపు కేంద్రాలు

జిల్లాలో 13 ప్రాంతంలో 16 ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఏర్పాటు చేశారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో సికింద్రాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్ ప్రొఫెసర్ జి.రాంరెడ్డి డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ఓ యు లో, ముషీరాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్ ఏ వి కళాశాల దోమల గూడ, అంబర్ పేట్ అసెంబ్లీ సెగ్మెంట్ రాజ్ బహద్దూర్ వెంకటూరామి రెడ్డి మహిళా కలశాల నారాయణ గూడ, ఖైరతాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్ కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియం యూసుఫ్ గూడ, జూబ్లీహిల్స్ అసెంబ్లీ సెగ్మెంట్ కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియం యూసుఫ్ గూడలో ఏర్పాటు చేశారు. సనత్ నగర్ అసెంబ్లీ సెగ్మెంట్ ఉస్మానియా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగంలో, నాంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ ఫైన్ ఆర్ట్స్ కాలేజ్ జేఎన్ ఏ ఎఫ్ ఏ యు మాసబ్ ట్యాంక్ లో ఏర్పాటు చేశారు.హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలో ఓట్ల లెక్కింపు చార్మినార్ అసెంబ్లీ సెగ్మెంట్ కమలానేవురు పాలిటెక్నిక్ మహిళా కళాశాల ఎగ్జిబిషన్ గ్రౌండ్ నాంపల్లి లో ఏర్పాటు చేశారు. కార్వాన్ అసెంబ్లీ సెగ్మెంట్ గోల్డ్ పాలిటెక్నిక్ కాలేజ్ మాసబ్ ట్యాంక్ ,సీగోషామహల్ అసెంబ్లీ సెగ్మెంట్ తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం కోటి ఉమెన్ కళాశాల, చంద్రాయన గుట్ట అసెంబ్లీ సెగ్మెంట్ నిజాం కాలేజ్ లైబ్రరీ హాల్ ఏర్పాటు చేశారు. సరోజినీ నాయుడు వనిత మహా విద్యాలయ ఎగ్జిబిషన్ గ్రౌండ్ నాంపల్లి బహదూర్ పుర ఆరోరా కాలేజ్ ఆఫ్ సైన్స్ అకాడమీ బండ్లగూడ చాంద్రాయణగుట్ట, మలక్ పేట్ అసెంబ్లీ సెగ్మెంట్ ఓట్ల లెక్కింపు జిహెచ్ఎంసి ఇండోర్ స్టేడియం అంబర్ పేట్ లో కౌంటింగ్ సెంటర్ లను ఏర్పాటు చేశారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నిక సంబంధించిన కౌంటింగ్ సెంటర్ మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని కాంటోన్మెట్ లెక్కింపు కూడా వెస్లీ కాలేజ్, సికింద్రాబాద్ లో ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కమిషనర్ జిహెచ్ఎంసి రోనాల్డ్ రోస్ తెలిపారు.

# కేఎల్‌యూలో ఎన్‌సీసీ వార్షిక శిక్షణ శిబిరం



**గుంటూరు జూన్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి) :** కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో ఎన్‌సీసీ 22 ఆంధ్ర బెటాలియన్ వార్షిక శిక్షణా శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా శిక్షణ శిబిరం కమాండెంట్ కల్నల్ జే.మహేష్ మాట్లాడుతూ, శిక్షణ శిబిరం ద్వారా ఎన్సి సి క్యాడెట్లకు పూర్తిగా ఆర్.డిసి, టిఎస్సీ లాంటి జాతీయ శిక్షణ శిబిరాలకు పంపడానికి పూర్తిస్థాయిలో శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతిరోజు గన్ ఫైరింగ్, వాల్ క్లైటింగ్, డ్రిల్, క్రీడలు, ఆయుధాల వాడకం, మ్యాప్ రీడింగ్, గార్ట్ ఆఫ్ హానర్, రాజ్యపత్, కర్తవ్యఫత్ లాంటి పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ శిబిరానికి గుంటూరు జిల్లా నుండి మొత్తం 700 మంది ఎన్‌సిసి క్యాడెట్లు హాజరైనట్లు పేర్కొన్నారు. శిక్షణలో భాగంగా ప్రతిరోజు ఎన్.డి.ఆర్.ఎఫ్, ప్రథమ చికిత్సల గురించి వివరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్థసారధివర్మ, ప్రో వైస్ చాన్సులర్లు డాక్టర్ ఎవిఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, డాక్టర్ కుర్రా రాజశేఖర్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగ డీన్ డాక్టర్ కె.ఆర్.ఎస్.ప్రసాద్, సలహాదారు డాక్టర్ హబీబుల్లా ఖాన్, కెఎల్‌యూ ఎన్‌సిసి 22 ఆంధ్ర ఎన్సిసి ఆఫీసర్ లెఫ్టినెంట్ వి.మౌనిక, డిప్యూటీ కమాండర్ లెఫ్టినెంట్ గణేష్, సుబేదార్ డేజర్ మనోజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ అంతా రెడ్ జోన్...ఎందుకీ సంచలనం ?

**అమరావతి జూన్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఏపీలో ఎన్నో ఎన్నికలు జరిగాయి. కానీ ఎన్నడూ లేని విధంగా ఈసారి ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కనిపించినంత హోరాహోరీ పోరు మరే ఎన్నికల్లో లేదు అని చెప్పాల్సి ఉంటుంది. దాంతో పాటు పోలింగ్ రోజున తరువాత కూడా పల్నాడు జిల్లాతో పాటు తిరుపతి, చంద్రగిరి, తాడిపత్రి, జమ్మలమడుగు లో భారీ ఎత్తున అల్లర్లు జరిగాయి.ఈ నేపథ్యంలో కౌంటింగ్ వేళ కూడా భారీ ఘర్షణలు చోటు చేసుకుంటాయన్న కేంద్ర ఇంటెలిజెన్స్ వర్గాల సమాచారం మేరకు ఈ నెల 20 వరకూ ఏపీ అంతా గట్టి బందోబస్తుని ఏర్పాటు చేశారు. మరో వైపు చూస్తే కౌంటింగ్ వేళ అయితే కనీ వినీ ఎరుగని భద్రతను ఏర్పాటు చేశారు. ఒక్క ప్రాంతం ఒక్క పట్టణం అని కాదు ఏపీ మొత్తం రెడ్ జోన్ పరిధిలోకి వెళ్ళిపోయింది.దాంతో ఏపీలో ఏమి జరుగుతోంది, ఎందుకు ఈ సంచలనం అన్న చర్చకు తెర లేచింది. ఇదిలా ఉంటే ఏపీలో చూస్తే ఇపుడు అప్రకటిత కర్ఫ్యూ వాతావరణం అయితే అంతటా ఉంది. ఎటు చూసినా పోలీసులు మోహరింపు కంపిస్తోంది.కౌంటింగ్ వేళ సాధారణంగా వ్యాపార సంస్థలు కూడా వాటి పని అవి చేసుకుంటాయి. కానీ ఈసారి బిజినెస్ ని సైతం బంద్ చేయమని పోలీసులు కోరుతున్నారు అంటే ఆలోచించాల్సిన విషయమే అని అంటున్నారు. అదే విధంగా ఒక అసెంబ్లీ నియోజకవర్గంలోకి కొత్త వ్యక్తిని ఎవరినీ అడుగు పెట్ట నీయడంలేదు.ఎవరైనా అలా లాడ్జీలలో దిగితే వారి ఆచూకీ చెప్పమని పోలీసులు కోరుతున్నారు. పొరపాటున కొత్త వ్యక్తి ఎవరైనా నియోజకవర్గంలో ఎంటర్ అయితే వెంటనే అరెస్ట్ చేసేలా యాక్షన్ ప్లాన్ ఉంటోంది. పోలీసులు అమలు చేస్తున్న ఈ కట్టుదిట్టమైన చర్యల వల్ల ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వెళ్ళకుండా వాయిదా వేసుకోవడం మేలు అని అంటున్నారు.ఈసారి కౌంటింగ్ తరువాత భారీ ఎత్తున ఘర్షణలు రాయలసీమ పల్నాడు ప్రాంతాలలో జరుగుతాయని అనుమానిస్తున్నారు. దాంతో అక్కడ పోలీసులు ఉక్కు పాదం మోపుతున్నారు. ఏ చిన్న విషయాన్ని అసలు వదిలిపెట్టడం లేదు. అక్కడ దుకాణాలు తెరవద్దని ముందస్తు హెచ్చరికలు చేస్తున్నారు. పరిస్థితి ఎంతలా తయారైంది అంటే పాలు ఇతర అత్యవసరాలకే దుకాణాలు తెరచి వెంటనే మూసేయాలని కూడా ఆదేశాలు వెళ్ళాయి.దీంతో బిజినెస్ డేస్ లో రష్ గా ఉంటూ కళకళలాడాల్సిన మార్కెట్లు మంగళవారం పూర్తిగా బంద్ అయ్యే సీన్ కనిపిస్తోంది. అదే విధంగా పెట్రోల్ బంకుల వద్ద గట్టి నిఘాను పెట్టారు. ఎవరికీ బాటిల్స్ ద్వారా పెట్రోల్ పట్టుకోనీయవద్దని ఆదేశిస్తున్నారు. అలా చేస్తే ముందు బంక్ యజమానికే శిక్ష విధించేలా రంగం సిద్ధం చేశారు.రాయలసీమతో పాటు కొన్ని సున్నితమైన ప్రాంతాలు సమస్యాత్మక ప్రాంతాలలో గట్టి నిఘా ఉంది. అలాగే ఏపీ అంతటా 144 సెక్షన్ తో పాటు సెక్షన్ 30 అమలు చేస్తున్నారు. ప్రతీ చిన్న సెంటర్ లో కూడా పోలీసు బందోబస్తు ఒక లెవెల్ లో ఉంటోంది. దాంతో ఏపీ పూర్తిగా భద్రతా వలయంలోకి వెళ్ళిపోయింది.అంతే కాదు విజయోత్సవాలు రద్దు చేశారు. ఎవరికి వారు ఇంట్లోనే సంబరాలు అయినా సంతోషాలు అయినా చేసుకోవాలి తప్ప రోడ్ల మీదకు రాకూడదు. ఈ ఆంక్షలు అన్నీ కూడా మరి కొన్ని రోజులు కొనసాగే అవకాశం ఉంది. మొత్తానికి ఏపీలో ఎన్నడూ లేని విధంగా భద్రత ఉండడంతో ఏమిటీ సంచలనం అని ప్రతీ ఒక్కరూ చర్చించుకునే పరిస్థితి ఉంది.

# పోస్టల్ బ్యాలెట్ లపై సుప్రీంకోర్టు వ్యాఖ్యలను స్వాగతిస్తున్నాం

- కౌంటింగ్ విధుల్లో పాల్గొనే ప్రతి ఉద్యోగి భయం గానీ పక్షపాతం గాని లేకుండా ధైర్యంగా మీ విధులు నిర్వర్తించండి
- మీరే నిజమైన ప్రజాస్వామ్య సేవకులు.
- ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులపై బెదిరింపు దోరణిలో మాట్లాడే వారిపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలి
- ఐక్యవేదిక చైర్మన్ కె ఆర్ సూర్యనారాయణ

**విజయవాడ :జూన్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పోస్టల్ బ్యాలెట్లు వినియోగం కోసం ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ సెంటర్లో పోలింగ్ అధికారుల సమక్షంలో పోలైన పోస్టల్ బ్యాలెట్ లపై నిరంతరం కావాలని కొన్ని వర్గాలు వివాదాలు సృష్టిస్తున్నాయని దీనిపై రాష్ట్ర ఎన్నికల సంఘం, హైకోర్టు, కేంద్ర ఎన్నికల సంఘం మరియు తాజాగా సుప్రీంకోర్టు వ్యాఖ్యలను స్వాగతిస్తున్నామని, నూరు శాతం ఓటర్లు ఓటు వినియోగించుకునేలా , ఆ ఓట్లు చెల్లుబాటు అయ్యేలా చూసే క్రమంలో ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాలు ప్రజాస్వామ్యం పరిడవల్లుతుంది అనటానికి సూచికలుగా ఉన్నాయని ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ సంఘాల ఐక్యవేదిక ఐక్యవేదిక చైర్మన్ , కో చైర్మన్ సెక్రటరీ జనరల్ లు శ్రీ కె ఆర్ సూర్యనారాయణ ,కరణం హరికృష్ణ, బాజీ పట్టానులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొన్ని వర్గాలు నిరంతరం పోస్టల్ బ్యాలెట్ ల పై చేస్తున్న వివాదం చూస్తుంటే ఎన్నికల ప్రక్రియ మొదలైనప్పటి నుంచి పోస్టల్ బ్యాలెట్ ఓట్లు చెల్లుబాటు కాకుండా ఎలా చేయొచ్చు అనేలా వారి అధికారం ఉపయోగించారేమో అనే అనుమానించవలసివస్తుందని, ఆ ఓట్లు చెల్లుబాటు కాకుండా చేయడం కోసం కొంతమంది అధికారులను బెదిరించారేమో అనే అనుమానం కలుగుతుందన్నారు.

## భయంగానే పక్షపాతం లేకుండా మీ విధులు నిర్వహించండి ...నిజమైన ప్రజాస్వామ్య సేవకులు మీరే.

కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా రేపు విధులలో పాల్గొనే అధికారులు భయం కానీ పక్షపాతంగానే లేకుండా తమ యొక్క విధులను ఎన్నికల సంఘం ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వర్తించాలని ఈ క్రమంలో అందరూ సంయమనం పాటిస్తూ పై అధికారుల సూచనలను పరిగణలోకి తీసుకుంటూ భావోద్వేగాలకు లోను కాకుండా కౌంటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా కృషి చేయాలని ఎవరి బెదిరింపులకు లొంగవద్దని అలాంటి బెదిరింపులు ఏవైనా ఉంటే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని మీ విధులకు విఘాతం కలిగించే లా ఎవరైనా ప్రవర్తించినట్లయితే మీకు అండగా ఐక్యవేదిక ఉంటుందని హామీ ఇచ్చారు .ప్రతి ఐదు సంవత్సరాలకు ఒక సారి ప్రజాస్వామ్యాన్ని కొనసాగిచ్చేలా ప్రజాస్వామ్య సేవకులుగా ఎన్నికల విధుల్లో మీరందరూ పాల్గొన్నారు అనీ ఎన్నికల పోలింగ్ రోజు దాదాపు 72 గంటలు నిద్రాహారాలుమాని ఎంతో శ్రమించి ఎలాంటి వివాదాలకు తావులేకుండా కృషి చేశారని ఎన్నికల తుది అంకమైన కౌంటింగ్ ప్రక్రియను కూడా అదే దీక్షతో పూర్తి చేయాలని మీయొక్క శ్రమకు సహనానికి ఐక్యవేదిక తరపున అభినందనలు తెలుపుతున్నమన్నారు.ఎన్నికల విధులలో పాల్గొనే అధికారులను భయ భ్రాంతులకు గురిచేసేలా బెదిరింపు దోరణి లో కొందరు రాజకీయ నాయకులు మాట్లాడుతున్నారని వీరిపై తక్షణమే ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసేలా బెదిరింపులకు పాల్పడితే సహించేది లేదని, మా కర్తవ్యం నిర్వహణలో తలదూర్చవద్దని ప్రజాస్వామ్యంలో అది మంచిది కాదని హితువు పలికారు. ఉద్యోగులందరూ నిర్భయంగా మీ విధులు నిర్వర్తించాలని ఉద్బోధించారు.

# స్వరం - నరకం
## ఉత్తమ జీవిత రహస్యం..







మానవుడు సంఘ జీవి. వ్యక్తి మానవుడు అయితే వ్యవస్థ సంఘం. ఈ రెండు మన మనుగడకు ముఖ్యం. నాకు ఎవరితోనూ పనిలేదు. నా జీవితం నా ఇష్టం. ఇలాంటి ఐసొలేట్ భావాలు కొత్తలో ఉంటాయి. కానీ నీవు ఏది సాధించినా అది సంఘంతోనే ముడిపడి ఉంటుంది. నీకు 100 ఫస్ట్ ర్యాంక్ వచ్చింది. ఆ పాఠశాల నువ్వు కట్టించుకుని సాధించలా. ఎవరో మహనీయులు సంఘం కోసం కట్టించిన గొప్పతనం అది. నీవు సాధించిన ఆ విజయం నీదే. కానీ నీకు పోటీ ఇచ్చింది, నీ క్లాస్ మేట్ గా పోటీ పడింది ఈ సంఘం లోని వారే. భాష నువు కనిపెట్టలా... కానీ కవిగా విజయం నీదే. బ్యాంకు నువు కనిపెట్టలా...కానీ ఉద్యోగిగా నీవే. ఎవరు ఏ ఉద్యోగం చేసినా, ఎవరు ఏ విజయం సాధించినా, అది ఎవరికి వారిది కాదు..ఈ సంఘానికి చెందిన సంగతి అది. అందుకే నీకు శక్తి లేనప్పుడు సమాజాన్ని ఆశ్రయించు.. నీలో శక్తి నిండినప్పుడు దానిని సేవగా మలిచి సంఘానికి పంచు.

**ఇదే జీవితం ఫలించటం అంటే.** డబ్బు గొప్పగా సంపాదించాలి. దానిని బావిలో నీటిలా ఖర్చు పెట్టాలి. తోడుతూ ఉంటేనే తాజా నీరు ఊరుతుంది. వాడకుండా దాచుకుంటే మురికి నీరులా మారుతుంది. మనిషి ఒక్కడే వివేకవంతుడు, మరియు మాటలు వచ్చిన వాడు. మిగిలిన జీవరాశిని చూస్తే అవన్నీ జీవించే వరకే ఆలోచిస్తాయి. ఆ తర్వాత అంతా ప్రకృతికే సేవ చేస్తాయి. మనిషి మాత్రం అందుకు భిన్నంగా దోచుకోవడానికి ఆ వివేకాన్ని, మోసపుచ్చటానికి ఆ మాటల్ని వాడతాడు. కానీ అంత్య సమయంలో జ్ఞానోదయం అవుతుంది. కానీ అప్పటికే అంతా చేజారిపోతుంది. నీవు సాధించిన విజయం నీకు ఏమి ఉపయోగపడదని, నీ సంపాదన యావత్తు అన్యమే తప్ప అంతఃకాలంలో నీ వెంట రాదని స్పష్టంగా తెలిసినాక నీవు నడిచిన స్వార్థ సంకుచిత జీవితమంతా గుర్తొస్తుంది. పరోపకారమే లేని నీ జీవితం ఇచ్చిన ఆ నగ్న సందేశమే నరకం. నిన్ను పుట్టిన నాటి నుండి గిట్టే వరకు పోషించిన ఈ సమాజమే నీకు అసలైన తల్లి తండ్రి గురువు దైవం అనే ఎరుక చైతన్యం ఎంత త్వరగా అర్థమై ఈ సమాజాన్ని సేవించానన్న తృప్తితో నీ అంతఃకాలంలో నీ అంతఃకరణ శుద్ధి అవుతుందో.. స్వస్థత తో శాంతి కలుగుతుందో అదే స్వర్గం. పేరు, కీర్తి కోసం కాకుండా సేవ అనేది నీ కర్తవ్యంగా భావించి నిష్కామ కర్మ లా ఫలితం ఆశించకుండా పనిచేసుకు పోవడమే సిసలైన ధర్మం. అదే గీతలో బోధించిన మోక్షమార్గం. డాక్టర్ ఎమ్మెస్వీ.

**నాంది..** నిన్నటి రోజున పూజ్యులు విశ్రాంత డైట్ ప్రిన్సిపాల్ అంగలూరు, ఎం.వి.జీ. ఆంజనేయులు గారు మా మందపాడులోని అనాధ వృద్ధుల ఆశ్రమంలో తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అన్నసేవ చేశారు. అనంతరం మా బావ వంశీతో కలిసి మా ఇంటికి వచ్చారు. ఎన్టీఆర్ వాకర్స్ క్లబ్ సోదరులు ఆ కార్యక్రమంలో కలిసి వచ్చి పాల్గొన్నారు. ఆంజనేయులు గారు వెళ్ళాక ఆలోచించాను. 1979 లో వాళ్ళ నాన్నగారు చనిపోతే ఏమీ చేయలేదని, 2017 లో అమ్మ చనిపోయాక ఇలా చేస్తున్నానని అన్నారు. అంటే ఆనాడు ఆయనకు శక్తి లేదు ??. ఈరోజు శక్తి వచ్చింది.ఆ సంగతి అక్షరాల ఎవరికైనా నిజం. ఇప్పటికైనా ఆయన కళ్ళు తెరిచారు. ఇంకా కళ్ళు తెరవని వారు చాలా మంది ఉన్నారు. వారికి కూడా అర్థమయ్యే రీతిలో చెప్పే వారు ఉంటే చేస్తారు.ఇక్కడ మరోమాట చెప్పి తీరాలి. ఎందుకంటే ఇది ఉత్కృష్టమైన సందేశం. ఈ సమాజానికి మార్గదర్శకం కూడా. అదేమిటంటే చిన్న నాటి నుంచే సేవా ప్రస్థానం ప్రారంభించిన ధన్యులు ఉంటారు. వారికి సేవ జీవితంలో ఒక ప్రధాన భాగంగా , గుండె కొట్టుకునేంతగా పుడుతుంది. అలాంటి వారిలో మా మాటూరి రంగనాథ్ కథ గొప్ప ఉదాహరణ. తన జీవితం నడిసంద్రంలో నావలా, తన భవిష్యత్తు ఏమిటో తనకే తెలియని రోజుల్లోనే సేవకు శ్రీకారం చుట్టి తరించారు. అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తను అనుకున్న సేవా లక్ష్యం, సంతృప్తి కోసం కొంత అప్పు చేసైనా మంచి సేవలు ప్రారంభించారు. ఆ సేవలకు మెచ్చి భగవంతుడు మంచి దారి చూపించాడు. అయినా సేవను వదిలిపెట్టకుండా ఇప్పటికి అన్నదానానికి 70 లక్షలు పైన, మిగిలిన అన్నిటినీ కూడా కలుపుకుని 2.50 కోట్లు సేవ కోసం నాకు తెలిసి వెచ్చించారు. ఆ భార్యాభర్తల ధైర్యానికి, సేవా దృక్పథానికి మనం ఎంత మెచ్చుకోవాలి. ఇంతా చేసి వాళ్ళుండేది వంద గజాల ఇంట్లో. ఆర్కే అని పిలిచే మాచర్ల రామకృష్ణ జనసేన నాయకుడిగా గుర్తింపు పొందారు. అనాధ ప్రేత సంస్కారాలతో పాటు రకరకాల సమాజ సేవలతో చిన్న వయసులోనే జీవిత అర్థం గ్రహించారు. జగ్గరాజు, చోడవరపు విజయకుమార్, శ్రీకర్ బాబు, ఉపద్రష్ట, వంశీ, పల్లెబాట రాజా, నరహరిశెట్టి ప్రసాద్, ఆర్వీయల్ నరసింహారావు, మట్టా రాజా, పుట్టి నాగలక్ష్మి, వకుళాదేవి, లక్ష్మి బాయమ్మ , కాజా చక్రధర్ బాబు, కపర్ది, కృష్ణార్జున, డా మాగంటి, డా వంశీ, డా భరద్వాజ శర్మ, డా. వి. ఎస్.రావు, అప్పాజీ , బాబ్జీ, పిన్నమనేని చంటి బాబు, మరీదు శ్రీను, సనకా సుబ్బారావు ఇలా మన ప్రాంతంలోని ఎందరో చిన్న వయసులోనే తమ సమయాన్ని, సంపదను, స్పందనను సమాజానికి అందించి గణనీయమైన సేవలకు శ్రీకారం చుట్టారు.

వీరినే శ్రీ శ్రీ ఏమన్నారంటే
కొంతమంది యువకులు
ముందు తరం దూతలు,
సావన నవ జీవన,
బృందావన నిర్మాతలు...
వారికి మా ఆహ్వానం ...

అందుకే ఇక్కడ పేర్లు రాయని, కోరుకోని ఎందరో మిత్రులు యువకులుగా ఉన్నప్పుడే సేవను ప్రారంభించేశారు.మరి సేవ చేద్దామా? వద్దా ? అని సందేహంతో ఉండొద్దు... రండి... ఈరోజు అనుకుంటే ఆరోజే మంచి రోజు.. చక్కనిది, చిన్న సేవైనా సరే వెంటనే ప్రారంభించండి. తరించండి. మీరు, మీ తల్లిదండ్రులు, పిల్లలు అందరూ తృప్తిగా జీవిస్తారు. ఇదే ఉత్తమ జీవిత రహస్యం.

**డాక్టర్ ఎమ్మెస్వీ సత్యనారాయణ బాబు (కపర్ది). గుడివాడ**

# సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా బందోబస్త్ సిబ్బందికి దిశానిర్దేశం చేసిన పోలీస్ కమిషనర్ పి.హెచ్.డి.రామకృష్ణ



**విజయవాడ పశ్చిమ జూన్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నేడు జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో బందోబస్త్ విధులు నిర్వహించు అధికారులకు మరియు సిబ్బందికి శనివారం ఇబ్రహీంపట్నం మండలం పరిదిలోని సి.ఏ. కన్వెక్షన్ హాలు నందు పోలీస్ కమిషనర్ పి.హెచ్.డి. రామకృష్ణ ఐ.పి.ఎస్. కౌంటింగ్ బందోబస్త్ విధులపై పలు మార్గదర్శకాలు, సూచనలు మరియు సలహాలను అందించి దిశానిర్ధేశం చేయడం జరిగింది.ఇబ్రహీంపట్నం మండలం, జూపూడిలోని నోవా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, నిమ్రా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ నందు ఏర్పాటు చేసిన సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ ను అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు చేస్తున్న ఏర్పాట్లలో భాగంగా ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఓట్ల కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించు ఆయా కళాశాలల పరిసర ప్రాంతాలలో నిరంతర సీసీ కెమెరాల నిఘా, ప్రత్యేక సాయుధ బలగాల పహారా, బ్యారికేడింగ్ ఏర్పాట్లు చేయడం, కౌంటింగ్ కేంద్రం మరియు పరిసర ప్రాంతాలలో సుమారు 3000 మందితో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పి.హెచ్.డి. రామకృష్ణ ఐ.పి.ఎస్., మాట్లాడుతూ...... పాస్ లు ఉన్న వారిని మాత్రమే కౌంటింగ్ కేంద్రాలలోనికి అనుమతించాలని, కౌంటింగ్ కేంద్రాలలోని వచ్చే వారిని ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, మద్యం సేవించిన వారిని లోనికి అనుమతించకూడదని, మొబైల్ ఫోన్స్, కాలిక్యులేటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను, సిగరెట్లను మరియు ఇతర మండే వస్తువులను కౌంటింగ్ కేంద్రాలోకి అనుమతించరాదని, రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు పార్క్ చేయకుండా చూసుకోవాలని, ఏజెంట్స్ మరియు ఇతరుల వాహనాలను వారికి కేటాయించిన పార్కింగ్ ప్రదేశాలలో పార్క్ చేసేవిధంగా చూడాలని, ఎన్నికల కోడ్, సెక్షన్ 144(2) సి.ఆర్.పి.సి. మరియు సెక్షన్ 30పోలీస్ యాక్ట్ లు అమలులో ఉన్నందున ఏ ప్రాంతంలో నలుగురు అంతకన్నా ఎక్కువ మంది గుమిగూడి ఉండకుండా చూడాలని సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. ఎక్కడా అలసత్వం వహించకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, అన్ని శాఖల సమన్వయంతో విధులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని, నిరంతరం కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి మానిటరింగ్ చేయడం జరుగుతుందని, ఏమైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే పై అధికారులకు సమాచారం అందించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలాగా వ్యవహరించే వారిపై ఎటువంటి ఉదాసీనతలు చూపకుండా అక్కడ నుండి పిక్ అప్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని చూసించారు. అదేవిధంగా ముఖ్యమైన ప్రదేశాలలో పికెట్లలో ఉన్న సిబ్బంది ఆయా ప్రదేశాలలో నలుగురు అంతకంటే ఎక్కువ మంది గుమిగూడ కుండా చూసుకుంటూ అప్రమత్తంగా విధులు నిర్వహిచాలని, ఎక్కడా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు మరియు విమర్శలకు తావులేకుండా అన్ని శాఖల సమన్వయంతో సమర్ధవంతంగా మరియు పకడ్బందీగా విధులు నిర్వహించాలని తెలియజేశారు. అనంతరం నోవా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీని, నిమ్రా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీని కళాశాలల పరిసర ప్రాంతాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు మరియు సలహాలను అందించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ గారితోపాటు డి.సి.పి. లు టి.హరికృష్ణ , టి.చక్రవర్తి , ఏ.డి.సి.పి.లు, ఏ.సి.పి.లు, ఇన్స్పెక్టర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# ఉత్కంఠతకు నేడు తెర

- ఎవరి అంచనాలు వారివి
- మైలవరంలో పోటీ రసవత్తరం



**ఇబ్రహీంపట్నం జూన్ 03 (వార్తా ప్రభ ప్రతినిధి):-** ఎన్నో రోజుల ఉత్కంఠతకు నేడు తెర పడనుంది. సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేడు జరగనుంది. అభ్యర్థులు ఎవరి అంచనాలు వారు వేస్తున్నారు. మైలవరం నియోజకవర్గం లో కూటమి మరియు వైసీపీ మధ్య రసవత్తర పోరు జరగనుంది. బతకమాల గత ఎన్నికల్లో వైసిపి నుంచి పోటీ చేసి గెలిచిన వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఈసారి కూటమి అభ్యర్థిగా బరిలోకి దిగారు. వైసీపీ తరపునుండి స్థానికుడు సామాన్యుడు అయినటువంటి ఎమ్మెల్యే అభ్యర్థి గా సర్నాల తిరుపతిరావు కు జగన్ మోహన్ రెడ్డి కేటాయించడంతో పోరు రసంతరంగా మారింది. ఇరు పార్టీలు దీటుగా ప్రచారం చేశారు. కూటమి వసంత భారీ మెజార్టీతో గెలుస్తారని ప్రభుత్వం ఏర్పాటు చేస్తారని ధీమా వ్యక్తం చేస్తున్నాయి. సామాన్యుడు అయిన బీసీ ఓటింగ్ మరియు స్థానికత బలంతో తిరుపతిరావు గెలుస్తారని వైసిపి నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఎవరు గెలుస్తారు అన్న ఉత్కంఠత రేపు మధ్యాహ్నానికి తెరపడనుంది.

కౌంటింగ్ కోసం ఇబ్రహీంపట్నంలోని నిమ్రా కాలేజ్ వద్ద భారీ భాద్రత ఏర్పాటు చేశారు అధికారులు. ఆయా పార్టీల నాయకులు తమ పార్టీ ఏజెంట్లకు సూచనలు చేసి కౌంటింగ్ కు పంపిస్తున్నారు. కౌంటింగ్ అనంతరం ఎలాంటి విజయోత్సవ ర్యాలీలకు గాని, బాణసంచా కాల్చడం గాని అనుమతులు లేవని అలా చేస్తే కేసు నమోదు చేస్తామని హెచ్చరిస్తున్నారు పోలీసులు.

# మడిపల్లి కుంటలో మట్టి దొంగలు

- ఆరు ట్రిప్పర్లతో మూడు రోజులాగా అక్రమంగా మట్టిని తరలిస్తున్న వైనం
- చెక్ డ్యాముల పేరుతో చెప్పుకోస్తున్న కుంటి సాకులు
- కనిపించని కాంట్రాక్టర్ సమాధానం చెప్పలేని ఇరిగేషన్ అధికారులు



**తొర్రూర్ జూన్ 3(వార్తా ప్రభ)** మడిపల్లి శివారులో ముత్యాలమ్మ కుంటలో గత మూడు రోజులుగా ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా, చెక్ డ్యాం నిర్మాణం పేరుతో ఓ కాంట్రాక్టర్ ప్రోక్లెన్ తో మట్టి తొవ్వుతూ ఆరు ట్రిప్పర్లతో అక్రమంగా కుంటలో ఉన్న మట్టిని తరలించడం చర్చిని అంశంగా మారింది. ఇట్టి విషయంపై సంబంధిత ఇరిగేషన్ అధికారులను మీడియా ప్రతినిధులు వివరణ కోరగా ఇరిగేషన్ డిపార్ట్మెంట్ డి ఈ ,ఏఈ అధికారులు పొంతన లేని సమాధానాలు చెపుతూ విషయాన్ని పక్కదారి పట్టించడం చర్చనీయాంశంగా మారింది. కాంట్రాక్టర్ ఇష్ట రాజ్యాంగ తొవ్వకాలు చేపట్టి, కుంటను ఓ సొరంగం తలపించే విధంగా, తవ్వకాలు నిర్వహించడంతో, స్థానిక రైతులు, గ్రామ ప్రజలు మూగజీవాలకు ప్రజలకు ఆ లోయలో పడి చనిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయం పై అధికారులను స్థానికులు నిలదీయడంతో, స్థానిక పోలీసు అధికారులకు ఫిర్యాదు చేయగా పోలీస్ అధికారులు ఆ ప్రాంతానికి వచ్చి నాలుగు టిప్పర్లను పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. కానీ ఈ అంశంపై ఎలాంటి సరైన సమాధానం రాకపోవడం, గమనార్హం, దీని మూలంగా కాంట్రాక్టర్ అధికారులు ఒక్కటై ఇలాంటి అక్రమ తవ్వకాలకు పూరి గొలిపారా అని స్థానిక ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. తవ్వకాలు మాత్రం తొర్రూరు మండల పరిధిలో అధికారుల ఆదేశాలు జనగామ జిల్లా పాలకుర్తి ఇరిగేషన్ అధికారుల పరిధిలో ఉండడం, అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది. అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శి తన సిబ్బందిని అక్కడికి పంపించడంతో, అక్రమార్కుల తవ్వకాలు ఆగిపోయాయి. కావున జిల్లా కలెక్టర్ ఇలాంటి అక్రమ మట్టితోవాకాలపై ఇరిగేషన్ అధికారులపై విచారణ చేపట్టి, అక్రమ తవ్వకాలకు పాల్పడ్డ కాంట్రాక్టర్ పై, తవ్వకాలకు సహకరించిన అధికారులపై విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు రైతులు కోరుతున్నారు.

# మృతదేహానికి నివాళులర్పిస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి))**ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లి అక్కడ జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యాదగిరిగుట్ట మున్సిపల్ పరిధిలోని యాదగిరిపల్లి గ్రామానికి చెందిన సౌమ్య మృతదేహానికి నివాళు లర్పిస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొల్లూరి రాజయ్య కళ్లెం కృష్ణ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జంగమ్మ మండల సహాయ కార్యదర్శి పేరబోయిన మహేందర్ దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు దయాకర్ ప్రధాన కార్యదర్శి లింగస్వామి మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు ఆరె పుష్ప ప్రధాన కార్యదర్శి మునికుంట్ల నరసమ్మ కార్యవర్గ సభ్యురాలు మద్దూరు భాగ్యమ్మ తదితరులు పాల్గొని నివాళులర్పించడం జరిగింది

# కౌంటింగ్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

- కౌంటింగ్ ఏజెంటు నిబంధనలకు లోబడి ఉండాలి
- డిసిపి రామకృష్ణ




**ఇబ్రహీంపట్నం జూన్ 03 (వార్తా ప్రభ ప్రతినిధి):-**కౌంటింగ్ సమయంలో ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాల్సిందేనని... నిబంధన అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు డిసిపి రామకృష్ణ. కౌంటింగ్ ఏజెంట్లు సైతం నిబంధన ప్రకారం నడుచుకోవాలని ఎలాంటి గొడవలకు ప్రేరేపించిన కేసులు నమోదు చేస్తామని తెలిపారు.కౌంటింగ్ సమయంలో ఎలాంటి ఇబ్బంది కలిగిన, కౌంటింగ్ విషయంలో సమస్యలు తలెత్తిన అధికారులకు సమాచారం ఇవ్వాలని, ఎలాంటి ప్రేరేపిత సంఘటనలకు పూనుకోవద్దని విజ్ఞప్తి చేశారు.పూర్తి భద్రత వలయంలో కౌంటింగ్ ఏర్పాట్లు చేసామని తెలిపారు. విజయోత్సవ ర్యాలీలకు దూరంగా ఉండాలని,భాణ సంచ కాల్చడం నిషేధమన్నారు. అలాంటి చర్యలు చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

# కొత్తపేట పోలీసు స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్ల కి సస్పెక్ట్ షీటర్ల కి కౌన్సెలింగ్

- ఓట్ల లెక్కింపు పూర్తయ్యేవరకు రౌడీలు పోలీసుల అదుపులోనే
- శాంతి భద్రతల చౌరక్షణ కోసం పక్కా వ్యూహం



**విజయవాడ పశ్చిమ జూన్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నేడు ఉదయం జరగబోయే సాధారణ ఎన్నికలు -2024 కౌంటింగ్ నిమిత్తం లో భాగంగా 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి రౌడీషీటర్లందరినీ మరియు ట్రబుల్ మంగర్స్ అందరికి సోమవారం కౌన్సిలింగ్ ఇచ్చారు. నేడు ఎట్టి పరిస్థితులలో రౌడీలు,సస్పెక్ట్ షీటర్స్ అందరూ ఉదయం నుండి కౌంటింగ్ పూర్తయ్యేంత వరకు కూడా పోలీస్ స్టేషన్ లోనే ఉండాలని పోలీసులు ఆదేశాలు జారీచేశారు.అలాగే పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి జన సామర్థ్యం ఎక్కువగా గల సెంటర్లో ఉన్నటువంటి టీ స్టాల్, పాన్ షాపులు ,హొటల్స్ అన్నీ కూడా మూసి వేయబడాలని ప్రకటించారు.ఎన్టీఆర్ జిల్లా కలెక్టరు ఢిల్లీ రావు నేడు (సోమవారం) రేపు (మంగళవారం) డ్రై డే ప్రకటించబడినందు వలన ఎట్టి పరిస్థితులలో టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి బార్ అండ్ రెస్టారెంట్లు మరియు వైన్ షాపులు తెరవరాదని హెచ్చరించారు.కౌంటింగ్ నిమిత్తం టూ టౌన్ పోలీస్ స్టేషన్ నందు శాంతి భద్రతల దృష్ట్యా నియమించబడినటువంటి ఇన్చార్జ్ ఏసిపి గారైన నార్త్ ఏసిపి దేవరకొండ ప్రసాద్ సోమవారం స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి సమస్యత్మక ప్రాంతాలైన అంబాపురం, నైనవరం, వైయస్సార్ కాలనీ మరియు పంజా సెంటర్ , వించుపేట లో ఉన్నటువంటి పికెట్స్ ను పరిశీలించారు. ముఖ్యంగా 144 సి ఆర్ పి సి , సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున స్టేషను పరిధిలో నలుగురు అంతకుమించి ఎక్కువమంది దయచేసి గుమ్మిగూడి ఉండవద్దని హెచ్చరించారు.స్టేషన్ పరిధిలో పోలింగ్ తేదీన ప్రజలు ఏ విధంగా అయితే పోలీసు వారికి సహకరించారో.అలాగేసోమవారం (నేడు) కూడా మాకు సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కౌంటింగ్ నిమిత్తం నియమించబడిన బందోబస్తు కోసంసమస్యాత్మక ప్రాంతాల్లో ఐదు పికెట్స్ ఏర్పాటు చేయడం జరిగింది.టూ టౌన్ పోలీస్ స్టేషన్ ని మూడు సెక్టార్లుగా విభజించి మూడు మొబైల్ పార్టీలు నియమించడం జరిగిందని ఒక్కొక్క మొబైల్ పార్టీలో ఎస్సై లేదా ఏఎస్ఐ ఆఫీసరు ఇన్చార్జిగా ఉంటారని స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి ముఖ్య పార్టీల నాయకుల ఇళ్ల వద్ద కూడా పికెట్స్ ఏర్పాటు చేయటం జరిగిందని పోలీసులు వివరించారు.



# పాఠ్యపుస్తకాలు మరియు నోటు పుస్తకాల పంపిణీ



**నారాయణపేట జూన్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్ర స్థాయి నుంచి జిల్లా స్థాయికి పాఠ్యపుస్తకాలు నారాయణపేట జిల్లాకు 3 లక్షల 90 వేల పాఠ్యపుస్తకాలు అవసరము కానీ 3 లక్షల 75 వేల పాఠ్యపుస్తకాలు జిల్లాస్థాయి చేరడం జరిగింది జరిగింది నేటి నుంచి జిల్లా స్థాయి నుండి జిల్లాలోని ఎమ్మార్సీ భవనాలకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేయడం జరుగుతుందని ఒక ప్రకటనలో విద్యాశాఖ అధికారి శ్రీ అబ్దుల్ గారి గారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ నరసింహారెడ్డి,హెచ్ భాను ప్రకాష్ పాఠ్య పుస్తకాల పంపిణీ అధికారి సాయినాథ్ పాల్గొన్నారు

# ప్రతీ ఒక్కరు వాతావరణ సంతుల్యానికి కృషి చేయాలి: సత్య ప్రసాద్



**కాకినాడ రూరల్,జూన్ 3 (వార్తాప్రభ) :** ప్రతీ ఒక్కరు వాతావరణ సంతుల్యానికి కృషి చేయాలని బయోడైవర్సి , రీజినల్ కో ఆర్డినేటర్ సత్య ప్రసాద్ కోరారు. ఈ నెల 6వ తేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కాకినాడ జిల్లాలో పలు ప్రాంతాల్లో స్నాప్ (ప్రకృతి, జంతు సంరక్షణ)సొసైటీ ఆధ్వర్యంలో కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల ఏబిసి ప్రోజెక్టు సెంటరులో మొక్కలను నాటడం జరిగింది. ఈ సందర్భంగా సత్య ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణం సమతుల్యం కోల్పోయిందని దానివల్ల ప్రజల జీవన ప్రమాణాలు నష్ట పోవలసి వుంటుంది అని తెలిపారు.స్నాప్ సొసైటీ అధ్యక్షులు, కాకినాడ మునిసిపల్ కార్పొరేషన్,యానిమల్ బర్తు కంట్రోల్ కో–ఆర్డినేటర్ శ్యామ్ మాట్లాడుతూ ప్లాస్టిక్ అధికంగా వినియోగించడం వల్ల కూడా పర్యావరణ కాలుష్యము ఏర్పడి వాతావరణ మార్పులు,సమస్యలు వస్తాయని వివరించారు. ప్రతీ ఒక్కరూ వారి, వారి పరిధిలో మొక్కలు నాటాలని వారు కోరారు.అంతకు ముందు కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెం,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కమిటీ అధ్యక్షుడు మారే థామస్ విక్టర్, ప్రధానోపాధ్యాయుడు ఐజక్ ,స్కూల్ సిబ్బంది,ఎబిసి సెంటర్లో జరిగిన కార్యక్రానికి మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్లు, స్నాప్ సభ్యులు పాల్గొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ఎన్టీఆర్ ఫౌండేషన్ కు మన్నవ మోహన్ కృష్ణ రూ.2 కోట్లు విరాళం

● టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకు చెక్కు అందజేత



**గుంటూరు,జూన్ 3 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ ట్రస్ట్ అనుబంధ విభాగమైన ఎన్టీఆర్ ఫౌండేషన్ కు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహన్ కృష్ణ రూ.2 కోట్లను విరాళంగా అందించారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడును సోమవారం ఉండవల్లి నివాసంలో కలిసి చెక్కు అందించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని, ఎంతో మంది పేద విద్యార్థులను ట్రస్టు ద్వారా చదివిస్తున్నారన్నారని మోహన్ కృష్ణ అన్నారు. విరాళం అందించిన మోహన్ కృష్ణను చంద్రబాబు నాయుడు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ టీడీపీ అధ్యక్షుడు వేమూరి రవి, ఎన్ఆర్ఐ గొట్టిపాటి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# పేర్ని నానిపై పెన్షనర్ల ఆగ్రహం

● ఎన్నికల సీఈవోకు, డీజీపీకి ఫిర్యాదు



**అమరావతి,జూన్ 3 (వార్తాప్రభ) :** మాజీ మంత్రి పేర్ని నానిపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఎంకే మీనాకు, డీజీపీకి ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ అధ్యక్షుడు సుబ్బరాయన్ ఫిర్యాదు చేశారు. కౌంటింగ్ అంశంపై ఉద్యోగులను భయభ్రాంతులకు గురి చేసేలా మాజీ మంత్రి పేర్ని నాని మీడియాను ఉద్దేశించి మాట్లాడారన్నారు. ఈసీకి ఫిర్యాదు అనంతరం సుబ్బరాయన్ మీడియాతో మాట్లాడుతూ... "ప్రతి అధికారి ఇవ్వాల్టితో పని అయిపోయిందని అనుకుంటున్నారా? రేపు అనేది లేదా? ముందుంది ముసళ్ళ పండగ. ఇల్లు అలకగానే పండగ అనుకుంటున్నారా? ఎన్నాళ్ళు అలుకుతారు? నాలుగో తారీఖు వరకు అలుకుతారు ఆ తర్వాత ఏం చేస్తారు?" అని పేర్ని నానిని ప్రశ్నించారు. కౌంటింగ్‌లో పాల్గొని ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులను బెదిరిస్తున్నారన్నారు. తక్షణం దీనిపై ఎన్నికల సంఘం దృష్టి సారించి ఆయనపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ విజ్ఞప్తి చేశారు.

# సోమన్న రచించిన మూడు పుస్తకావిష్కరణలు





**హైదరాబాద్,జూన్ 3 (వార్తాప్రభ) :** కర్నూలు జిల్లా,పెద్దకడబూరు మండల పరిధిలోని కంబదహాళ్ ప్రాథమికో న్నత పాఠశాలలో గణితోపాధ్యాయుడుగా పనిచేస్తున్న ప్రముఖ బాలసాహిత్యవేత్త ,బాలబంధు గద్వాల సోమన్న రచించిన "50.చిలుక పలుకులు 51.స్వగతాలు 52.జ్ఞాపకాల దొంతరలు" మూడు పుస్తకావిష్కరణలు ఒకే వేదికపై,మహర్షి వాల్మీకి సాంస్కృతిక సేవా సంస్థ,హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ట్యాగ్ లైన్ కింగ్ డా.ఆలపాటి లక్ష్మీనారాయణ,కళారత్న బిక్కి కృష్ణ, విశ్రాంత అటవీశాఖ అధికారి ఏ.యల్.కృష్ణారెడ్డి మరియు విశ్రాంత భూగర్భ గనుల శాఖ డైరెక్టర్ డా. వి.డి. రాజగోపాల్ ల చేతుల మీద,విచ్చేసిన ప్రముఖుల సమక్షంలో వేదిక కళాభారతి, హైదరాబాద్ లో ఘనంగా ఆవిష్కరించారు.ఈ పుస్తకాల్ని కళాపోషకులు ఏ.ఎల్.కృష్ణారెడ్డి కి, రాజగోపాల్ దంపతులకు అంకితమివ్వడం విశేషం. పిమ్మట కృతుల కర్త గద్వాల సోమన్నను అనతి కాల వ్యవధి లో అర్ధ శతాధిక పుస్తకాలు ప్రచురించినందుకు గాను, బాలసాహిత్యంలో వారి విశేష కృషికి గాను సత్కరించా రు.ఇదే వేదికపై గాయకులు అరవా రవీంద్రబాబు ని గౌరవ డాక్టరేట్ వచ్చిన సందర్భంగా సన్మానించడం జరిగి ంది. ఈ కార్యక్రమంలో వాల్మీకి సాంస్కృతిక సంస్థ కార్య వర్గ సభ్యులు డా.వి.యస్.రావు, డి.యల్.నాగరాజు, తలారి శంకర్ గారలు,కవులు, న్యాయవాది న్యాలకంటి నారాయణ,జర్నలిస్టు రామకృష్ణ మరియు పాత్రికేయులు పాల్గొన్నారు.పుస్తక రచయిత,బాలసాహిత్యరత్న గద్వాల సోమన్నను అందరూ అభినందించారు.

# ఒత్తిడితో ఉన్న మనసుకు ప్రేమించే శక్తి నిస్తుంది సంగీతం

● గ్రంథాలయ అధికారి పి సంపత్ కుమార్.



**విజయవాడ, జూన్ 3 (వార్తాప్రభ) :** చిత్త రంజన్ గ్రేడ్–2 శాఖ గ్రంథాలయం సత్య నారాయణ పురం నందు వేసవి విజ్ఞాన శిక్షణా తరగతులలో భాగంగా సోమవారం మొదటిగా విద్యార్థులచే నీతి కథలు చదివించి చెప్పిండమైనది.తదుపరి రిసోర్స్ పర్సన్ ఆర్. శ్రీనివాసులు జనరల్ నాలెడ్జ్, క్విజ్ లో శిక్షణ ఇవ్వడమైనది.తదుపరి రిటైర్డ్ లెక్చరర్ బి. సావిత్రి "ఎగ్జామ్స్ లో ఫస్ట్ ర్యాంకు సాధించడం ఎలా..?" అను అంశము గురించి క్లుప్తంగా వివరించడమైనది.ఏకాగ్రతతో చదివితే పరీక్షలలో విజయం సాధించడం చాలా సులభం అన్నారు. 50 నుండి 60 నిమిషాలు చదివిన తరువాత విశ్రాంతి తీసుకోవాలి. ఈ పది నిమిషాలు వేరే విషయం పై దృష్టి మళ్ళించి రిలాక్స్ అవ్వాలి. మళ్ళీ చదవటం మొదలు పెడితే విషయం భాగా మనసు లోనికి వెళుతుంది. భాగా గుర్తుంటుదని అన్నారు.రాత్రి పూట మేలుకొని చదవడం కన్నా తెల్లవారుజామున 4 గం.లకు నిద్ర లేచి చదువుకుంటే బ్రెయిన్ భాగా పని చేస్తుందని అన్నారు. చదివినవి భాగా గుర్తుంటుదని అన్నారు. కావున ఎగ్జామ్స్ లో ఫస్ట్ ర్యాంకు సాధించాలంటే కొన్ని మెళకువలు పాటించి చదివితే విజయం సాధించడం సులభం అన్నారు. తదుపరి విద్యార్థులకు" నీకు నచ్చిన గీతం" అను అంశము పై "పాటలు పోటీలు" నిర్వహించ బడినవి. రిటైర్డ్ ఉద్యోగి ఆర్. శ్రీ నివాసులు, కె.కనక దుర్గా దేవి, గ్రంథాలయ అధికారి పి. సంపత్ కుమార్ ఈ పోటీకి న్యాయనిర్ణేతలుగా వ్యవహారించడమైనది. గ్రంథాలయ అధికారి పి. సంపత్ కుమార్ సంగీతం గురించి మాట్లాడుతూ ఒత్తిడి తో నిండిన మనస్సుకు రెమిడియల్ మెలోడిని ప్రేమించే శక్తి సంగీతానికి ఉందని అన్నారు.చాలా చిన్న వయసులోనే మన అమ్మలు లాలి పాటలు పాడి చిన్న పిల్లలను నిద్ర పోయేలా చేయడం మనం గమనించవచ్చు అని అన్నారు. సంగీతం కూడా ధ్యాన సాధనకు గొప్ప మాధ్యమంగా పని చేయబడుతుదని అన్నారు. కావునా ప్రతి విద్యార్థి సంగీతం కూడా కొంత పట్టు సాధించాలని అన్నారు.పై పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రశంశా పత్రాలు జూన్ 7 న అందజేయబడతాయని అన్నారు. తదుపరి విద్యార్థులు చెస్, క్యారమ్స్, ఆటలలో ఉత్సాహంగా పాల్గొనడమైనది.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు, పాల్గొనడమైనది.

# భూ మోసంపై ఫిర్యాదు

● ఆంధ్ర రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు




**మంగళగిరి,జూన్ 3 (వార్తాప్రభ) :** ఆంధ్ర రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు 18 లక్షలు తీసుకొని స్థలం రిజిస్ట్రేషన్ చేయకుండా మోసగించారని హైదరాబాదుకు చెందిన రిటైర్డ్ రెవెన్యూ సూపరిండెంట్ కన్నెగంటి దినకర రవీంద్రనాథ్ ఆరోపించారు. సోమవారం సాయంత్రం మంగళగిరి "అమరావతి ప్రెస్ క్లబ్" లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ మాట్లాడుతూ తాడికొండ మండలం నిడుముక్కల గ్రామానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆంధ్ర రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం పులిమామిడి గ్రామంలో వెంచర్ వేశారు. దానిలో 183 చ. గ స్థలం ఫ్లాట్ నెంబర్ 90. ను 18 లక్షల కు కొనుగోలు నిమిత్తం 15 డిసెంబర్ 2021 న కోటేశ్వరరావు కు 7 లక్షలు చెల్లించి ఎగ్రిమెంట్ చేయించుకోవటం జరిగింది అన్నారు. అదే నెలలో రిజిస్ట్రేషన్ నిమిత్తం 11 లక్షలు కోటేశ్వరరావు కు చెల్లించటం జరిగింది అన్నారు. అప్పటి నుండి నేటి వరకు స్థలం రిజిస్ట్రేషన్ చేయటం లేదు, నేను స్థలం నిమిత్తం చెల్లించిన డబ్బులు తిరిగి ఇవ్వటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మధ్యాహ్నం మంగళగిరి ఆత్మకూరు జాతీయ రహదారి ప్రక్కనే జంజనం కోటేశ్వరావు నివాసంకు వెళ్లి డబ్బులు అయినా ఇవ్వాలని లేదా స్థలం రిజిస్ట్రేషన్ చేయాలని గట్టిగా అడిగినట్లు రవీంద్రనాథ్ తెలిపారు. కాబోయే మంగళగిరి ఎమ్మెల్యేను నేనే, లక్ష ఓట్ల మెజారిటీతో గెలవబోతున్నాను. డబ్బులు ఇప్పుడు లేవని నెల సమయం కావాలని తన బాడీ గార్డులతో బయటకు నెట్టి వేయించారని రవీంద్రనాథ్ ఆరోపించారు. మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్లో జంజనం కోటేశ్వరరావు భూ మోసంపై ఫిర్యాదు చేసినట్లు రవీంద్రనాథ్ తెలిపారు.

# గన్నవరం లో ఎస్.పి.



**గన్నవరం,జూన్ 3 (వార్తాప్రభ) :** గన్నవరం పోలీస్ స్టేషన్ ను కృష్ణా జిల్లా ఎస్పీ అద్నాల్ నయీమ్ అస్మి సందర్శించారు. రేపు ఎలక్షన్ ఫలితాలు వెలువడే వేళ, ఎటువంటి అల్లర్లకు చోటు లేకుండా, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, అల్లరి మూకలకు త్రావు లేకుండా పటిష్టమైన బందోబస్తు నిర్వహించాలని ఎస్.పి. గన్నవరం పోలీస్ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు.

# ఏపీలో క్యాన్సర్ స్క్రీనింగ్ కు కార్యాచరణ

● గ్రామ స్థాయిలో క్యాన్సర్ స్క్రీనింగ్ కు పూర్తి కావస్తున్న శిక్షణ



**అమరావతి,జూన్ 3 (వార్తాప్రభ) :** విశాఖపట్నంలోని హోమిబాబా క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్‌తో కలిసి అపెక్స్ సెంటర్‌గా మరియు ప్రపంచ ఆరోగ్య సంస్థ సాంకేతిక భాగస్వామిగా, 30 ఏళ్లు పైబడిన వారి కోసం సమగ్ర క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రోగ్రాంకు వైద్య ఆరోగ్య శాఖ కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసింది. ఇందులో భాగంగా మూడు సాధారణ రకాల రొమ్ము, దంత మరియు గర్భాశయ క్యాన్సర్‌లను పరీక్షించాలని లక్ష్యంగా నిర్ణయించుకుంది. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను వివిధ స్థాయిలలో సమన్వయం చేసుకునేందుకు ప్రయత్నిస్తోంది.

**స్క్రీనింగ్ ప్రక్రియ** విలేజ్ హెల్త్ క్లినిక్ స్థాయిలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు (సిహెచ్ఓలు) మరియు ఆక్సిలరీ నర్స్ మిడ్‌వైవ్‌లు (ఎఎన్ఎంలు) మెడికల్ ఆఫీసర్‌లతో స్క్రీనింగ్‌లు నిర్వహిస్తారు. అసాధారణ ఫలితాలు వెల్లడయిన వ్యక్తులను తదుపరి రోగ నిర్ధారణ, నిర్వహణ కోసం ప్రతి జిల్లాలో ప్రతిపాదించబడిన వైద్య కళాశాలలకు పంపుతారు.

**వైద్య కళాశాలల పాత్ర..** వైద్య కళాశాలలు గైనకాలజీ, జనరల్ సర్జరీ, ఇఎన్ టి, డెంటల్ సర్జరీ, పాథాలజీ, రేడియాలజీ, రేడియేషన్ ఆంకాలజీ, సర్జికల్ ఆంకాలజీ, మెడికల్ ఆంకాలజీ, కమ్యూనిటీ మెడిసిన్‌లలో నిపుణులను కలిగి ఉన్న ప్రివెంటివ్ ఆంకాలజీ యూనిట్లను ఏర్పాటు చేశాయి. కమ్యూనిటీ మెడిసిన్‌లో నిపుణుడు ప్రతి వైద్య కళాశాలలో ఈ ప్రోగ్రాంను పర్యవేక్షించే నోడల్ అధికారిగా వ్యవహరిస్తారు. సిఫార్సు చేయబడిన వ్యక్తులందరికీ క్యాన్సర్ పరీక్షలను నిర్వహిస్తారు. అంతేకాక వైద్య కళాశాలలో చికిత్సను అందిస్తారు. ప్రివెంటివ్ ఆంకాలజీ యూనిట్లు (మెడికల్ కాలేజీలలో) క్వాలిటీ కంట్రోల్ టీంలుగా వ్యవహరిస్తాయి. ఈ టీం లు సెకండరీ కేర్ లెవెల్‌లో శిక్షణను పర్యవేక్షించడంతో పాటు క్షేత్రస్థాయిలో స్క్రీనింగ్ నాణ్యతను కూడా పరిశీలిస్తాయి.

**శిక్షణ, సామర్థ్యం పెంపు..** సమర్థవంతంగా నిర్ధారించడానికి బహుళ–దశల శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. హోమిబాబా క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ అపెక్స్ సెంటర్‌గా వ్యవహరిస్తుంది. మెడికల్ కాలేజీలలో ప్రివెంటివ్ ఆంకాలజీ యూనిట్‌ల సెన్సిటైజేషన్ ట్రైనింగ్ బాధ్యతను కూడా నిర్వహిస్తుంది. సెకండరీ కేర్ హాస్పిటల్స్ (ఏరియా హాస్పిటల్స్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్) నుండి డెంటల్ అసిస్టెంట్ సర్జన్స్, గైనకాలజిస్ట్ వంటి స్పెషలిస్ట్‌లకు వారి సంబంధిత మెడికల్ కాలేజీలలో మలిదశ శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కేంద్రాలలో మెడికల్ ఆఫీసర్లు, సిహెచ్ఓలు,ఎఎన్ఎంల కోసం మూడవ దశ శిక్షణా కార్యక్రమాలను నిర్ణీత కేంద్రాల వద్ద నిర్వహించటం, కార్యక్రమాలపై అవగాహన కల్పించడం, కౌన్సెలింగ్ అందించడం, స్క్రీనింగ్‌లు నిర్వహించడం, క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యకలాపాల కోసం పటిష్టమైన రిఫరల్ సిస్టమ్‌ను ఏర్పాటు చేయడంపై శిక్షణ అందిస్తారు. ఆంధ్రప్రదేశ్ అంతటా క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించడంతో పాటు బాధితులకు తగిన వైద్యాన్ని అందించటం, వైద్య కళాశాలలు, సెకండరీ కేర్ ఆసుపత్రుల నైపుణ్యాన్ని పెంచడం వంటి అంశాలను ఈ కార్యక్రమం అమలుకు లక్ష్యాలుగా వైద్య ఆరోగ్య శాఖ నిర్దేశించుకుంది. దీనితో పాటు ఈ క్లిష్టమైన ప్రజారోగ్య పరిరక్షణా ప్రయత్నానికి ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ ప్రదాతలను సన్నద్ధం చేయాలని నిర్ణయించుకుంది. వైద్యఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.టి కృష్ణబాబు ఆదేశాల మేరకు వైజాగ్‌లోని హోమిబాబా క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్‌లో రాష్ట్ర స్థాయి శిక్షణ నిర్వహించేందుకు ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేశారు. శిక్షణ కార్యక్రమాన్ని నిర్ణీత గడువు లోగా పూర్తి చేసి క్షేత్ర స్థాయిలోకి దిగాలని ఆయన సంబంధిత విభాగాధిపతికి సూచించారు. గ్రామ స్థాయిలో క్యాన్సర్ స్క్రీనింగ్ కోసం క్షేత్ర స్థాయికి చేరుకోవడానికి శిక్షణ మాడ్యూల్ మొత్తాన్ని కమీషనర్ పర్యవేక్షిస్తున్నారు. హోమిబాబా హాస్పిటల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్‌ని ఇటీవల కమీషనర్ సందర్శించి శిక్షణ కార్యక్రమంలో పలు సూచనలు చేశారు. మెరుగైన ఫలితాల కోసం ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని రాష్ట్ర స్థాయి శిక్షకులకు ఆయన సూచించారు. శిక్షణా కార్యక్రమాలకు సహకరిస్తున్న హోమిబాబా క్యాన్సర్ ఆసుపత్రి యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. హోమీబాబా క్యాన్సర్ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న అధునాతన పరికరాల్ని , ల్యాబులను ఆయన పరిశీలించి రాష్ట్ర స్థాయి అధికారులకు పలు సూచనలు చేశారు. 3వ దశ శిక్షణ పూర్తయిన తర్వాత 3 రకాల క్యాన్సర్‌లపై ప్రత్యేక దృష్టి సారించే ఎన్సిడి 3.0 స్క్రీనింగ్ కార్యక్రమాన్ని సిహెచ్ఓ, ఎఎన్ఎంలు సంయుక్తంగా చేపట్టే ఇంటింటి సర్వే ద్వారా ప్రారంభిస్తారు.

# ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు - పాల్గొన్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**ఉమ్మడి రంగారెడ్డి,జూన్ 3 (వార్తాప్రభ) :** రాజేంద్రనగర్ నియోజకవం–ర్గం పరిధిలోని హుడా కాలనీలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా జరిగాయి. జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ%ొ% తెచ్చుకున్న తెలంగాణను అభివృద్ధి, సంక్షేమంలో అనతి కాలంలోనే అగ్రస్థానానికి చేర్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ కే దక్కిందన్నారు. దశాబ్దిలో శతాబ్దకాల అభివృద్ధిని చేసుకొని, అభివృద్ధి సంక్షేమంలో తెలంగాణను దేశానికి రోల్ మోడల్ గా నిలిపిందన్నారు. తొమ్మిదేళ్ళ కాలంలో వ్యవసాయాన్ని పండుగ చేసిందనీ, విద్యుత్ రంగాన్ని, విద్యా రంగాన్ని ఆదర్శంగా నిలిపిందన్నారు. వైద్య రంగాన్ని అగ్రస్థానానికి చేర్చించిన ఘనత కేసీఆర్ కే చెల్లిందని పేర్కొన్నారు. పెట్టుబడులతో ప్రపంచ దృష్టిని ఆకర్షించిందనీ కరువుల బాధలు లేకుండా వలసలు వాపస్ తెచ్చి పంట పొలాలను సస్యశ్యామలం చేసిందన్నారు. ఆర్థిక క్రమశిక్షణతో అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందని సబితారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్, చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య, మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్, అంజయ్య యాదవ్, జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, మున్సిపల్ చైర్మన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, సర్పంచులు, అనుబంధ సంఘాల నాయకులు, సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ కూరగాయల్ని తింటే కిడ్నీల్లో రాళ్ళు కరుగుతాయట..




కిడ్నీల్లో రాళ్ళ సమస్య ఉన్నవారు కొన్ని ఫుడ్స్ తీసుకోవడం వల్ల సమస్య తగ్గుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అవేంటో తెలుసుకోండి. ఈ కూరగాయల్ని తింటే కిడ్నీల్లో రాళ్ళు కరుగుతాయట.. కిడ్నీల్లో రాళ్ళు రావడం నేడు కామన్ అయింది. ఈ సమస్య రావడానికి చాలానే కారణాలు ఉన్నాయి. సరిలేని ఆహారం తీసుకోవడం, తక్కువగా నీరు తీసుకోవడం ముఖ్య కారణాలు. కిడ్నీ స్టోన్స్ వచ్చిందంటే చాలా ఇబ్బందిగా ఉంటుంది. వెంటనే ట్రీట్‌మెంట్ తీసుకోవడం చాలా ముఖ్యం. అయితే, ఈ సమస్యని తగ్గించుకోవడానికి ఇంటి చిట్కాలు కూడా హెల్ప్ చేస్తాయి. తినే ఆహారంలో కూడా కొన్ని మార్పులు చేసుకోవడం మంచిది. కొన్ని ఫుడ్స్ తీసుకోవడం మంచిది. మరి ఆ ఫుడ్స్ ఏంటో తెలుసుకోండి.

**కిడ్నీ స్టోన్స్ లక్షణాలు..** మూత్రంలో రక్తం.. వికారం వాంతులు తరచుగా మూత్ర విసర్జన నడుము కింద నొప్పి
తీవ్ర కడుపు నొప్పి కొన్ని ఫుడ్స్ తీసుకుంటే కిడ్నీ స్టోన్స్ తగ్గుతాయి. అవేంటో తెలుసుకోండి.

**పాలకూర..** పాలకూరలో కూడా ఫైబర్, మెగ్నీషియం, పొటాషియం పుష్కలంగా ఉంటాయి. ఇది మూత్రపిండాలకు ప్రయోజనకరంగా ఉంటుంది. మూత్రపిండాల్లో రాళ్ళు ఏర్పడకుండా ఉంటాయి. ఈ పాలకూరని సలాడ్స్, సూప్స్, ఆమ్లెట్స్, సైడ్ డిష్‌గా తినొచ్చు. స్మూతీస్, పాస్తాకు బచ్చలకూరని యాడ్ చేయొచ్చు.

**బెల్ పెప్పర్స్..** క్యాప్సికమ్‌లో విటమిన్ సి, ఎలు పుష్కలంగా ఉంటాయి. వాటిలో యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇది మూత్రపిండాలను ఆక్సీకరణ ఒత్తిడి నుండి రక్షించడంలో సాయపడుతుంది. మీరు తరిగిన క్యాప్సికమ్స్‌ని సలాడ్స్, వెజిటేబుల్ మెరినేడ్స్‌లో యాడ్ చేయొచ్చు. బజ్జీ, స్టఫ్ క్యాప్సికమ్స్‌లా చేసి తినొచ్చు.

**దోసకాయ..** దోసకాయలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుతుంది. మూత్రవిసర్జనని పెంచుతుంది. ఇది మూత్రపిండాల్లో రాళ్ళని తొలగించడంలో సాయపడుతుంది. మీరు సలాడ్, శాండ్‌విచ్, దోసకాయని జ్యూస్‌లా చేసుకుని తీసుకోవచ్చు.

**ముల్లంగి..** ముల్లంగిలో తక్కువ పొటాషియం, ఎక్కువగా నీటి శాతం ఉంటుంది. ఇది కిడ్నీలకు మంచిది. మీరు సలాడ్‌లో ముల్లంగిని ముక్కలు వేసి కొద్దిగా ఉప్పు కలిపి తీసుకోచ్చు.

**వాము ఆకులు..** వాములో యాంటీ ఆక్సిడెంట్స్, పొటాషియంలు ఉంటాయి. ఇవి శరీరంలోని ద్రవాల బ్యాలెన్స్‌ని కాపాడతాయి. ఇది మూత్రపిండాల్లో రాళ్ళ సమస్యని తగ్గిస్తుంది. మీరు వాముఆకులని పచ్చిగా తీసుకోవచ్చు. వీటిని సలాడ్స్, సూప్స్, స్మూతీల్లా చేసుకుని తీసుకోవచ్చు.

**కాలే..** కాలే కూడా కాల్షియం, యాంటీ ఆక్సిడెంట్స్‌ని కలిగి ఉన్న పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి కిడ్నీ ఆరోగ్యానికి మంచివి. కాలేను సలాడ్స్, స్మూతీస్, కూరగాయల్లో కలిపి వండుకుని తినొచ్చు.











# విత్తనాల సరఫరాకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోండి

● మండలాల వారీగా విత్తనాల సరఫరాపై నిరంతం పర్యవేక్షించాలి ● నాణ్యతోతో కూడిన మేలైన విత్తనాలు రైతులకు సకాలంలో అందించండి ● రైతులకు అవసరమైన వివిధ రకాల విత్తనాలు ఆర్బికెల్లో అందుబాటులో ఉంచండి ● ఎక్కడైనా నకిలీ,మొలకెత్తని విత్తనాలు సరఫరా జరిగితే బాధ్యులపై చర్యలు తీసుకోండి ● ఖరీఫ్ 2024 సబ్సిడి,సబ్సిడీయేతర విత్తనాలు పంపిణీపై సిఎస్ సమీక్ష



**అమరావతి,జూన్ 3 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో రైతులకు ఖరీఫ్ పంటకు సంబంధించి వివిధ రకాల విత్తనాల పంపిణీకి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.సోమవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో ఖరీఫ్ 2024 సబ్సిడీ,సబ్సిడీయేతర విత్తనాల సరఫరాపై వ్యవసాయశాఖ అధికారులతో ఆయన సమీక్షించారు.ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఖరీఫ్ పంట సాగుకు రైతులు సన్నద్ధమవుతున్ననేపథ్యంలో రైతులకు అవసరమైన వరి,వేరుశెనగ, ప్రత్తి తదితర రకాల విత్తనాలను సకాలంలో అందించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రైతలుకు అవసరమైన వివిధ విత్తనాలను రైతు భరోసా కేంద్రాల్లో సకాలంలో అందుబాటులో ఉంచాలని చెప్పారు.విత్తనాల సరఫరా పరిస్థితులను వ్యవసాయశాఖ అధికారులు మండలాల వారీగా నిరంతరం పర్య వేక్షించాలని సిఎస్ డా.జవహర్ రెడ్డి వ్యవసాయశాఖ అధికారులకు స్పష్టం చేశారు. ఎక్కడైనా నకిలీ లేదా మొలకెత్తని విత్తనాలను రైతులకు పంపిణీ చేస్తున్నట్లు లేదా చేసినట్టు ఫిర్యాదులు వస్తే సకాలంలో స్పందించి అందుకు బాధ్యులైన సరఫరా దారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.జవహర్ రెడ్డి ఆదేశించారు.విత్తనాల పంపిణీపై వ్యవసాయశాఖ సిబ్బంది అంతా క్షేత్రస్థాయిలో పూర్తి అప్రమత్తంగా ఉండాలని సిఎస్ స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గోపాల కృష్ణ ద్వివేది మాట్లాడుతూ ఖరీఫ్ 2024 సీజన్ ప్రారంభం కానున్నందున రైతులకు అవసరమైన వివిధ సబ్సిడీ విత్తనాలను పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచేందుకు తగిన చర్యలు తీసుకున్నట్టు వివరించారు.వరి విత్తనాలకు సంబంధించి 2లక్షల 24వేల 154 క్వింటాళ్ళ అవసరం ఉండగా దానికి మించి అనగా 2లక్షల 35వేల క్వింటాళ్ళు అందుబాటులో ఉండగా ఇప్పటికే 67వేల 617 క్వింటాళ్ళ విత్తనాలను రైతు భరోసా కేంద్రాలు,తదితర చోట్ల సిద్ధం చేసి జూన్ 1నుండి పంపిణీకి చర్యలు తీసుకున్నట్టు వివరించారు.అలాగే వేరుశెనగకు సంబంధించి 2లక్షల 99వేల 145 క్వింటాళ్ళు అవసరం ఉండగా అవసరానికి మించి 3లక్షల 5వేల క్వింటాళ్ళు అందుబాటులో ఉండగా 2లక్షల క్వింటాళ్ళను పంపిణీకి సిద్ధం చేయగా ఇప్పటికే లక్షా 4వేల 200 క్వింటాళ్ళ వేరుగశెనగ విత్తనాలను రైతులకు 40శాతం సబ్సిడీపై పంపిణీ కూడా పూర్తి చేసినట్టు స్పెషల్ సిఎస్ ద్వివేది వివరించారు. అదే విధంగా ప్రత్తిపంట సాగుకు సంబంధించి రాష్ట్రంలో 5 లక్షల 77వేల హెక్టార్ల సాధారణ విస్తీర్ణం ఉండగా 5లక్షల 21వేల హెక్టార్లలో ప్రత్తి సాగు చేస్తారని అంచనా వేయగా అందుకుగాను 26 లక్షల 6 వేల 260 ఫ్యాకెట్ల ప్రత్తి విత్తనాలు అవసరం ఉందని స్పెషల్ సిఎస్ గోపాలకృష్ణ ద్వివేది పేర్కొన్నారు.కాగా ఇప్పటికే యుఎస్ అగ్రిసీడ్స్,తులసి,నూజివీడు,వేద, కావేరి,రాసి,కోహినూర్ తదితర ప్రముఖ కంపెనీలకు చెందిన 13 లక్షల 69 వేల 428 ఫ్లాకెట్లు, ఇతర రకాలకు చెందిన 4లక్షల 58వేల 300 ఫ్యాకెట్లు కలిపి మొత్తం 18లక్షల 27వేల 728 ఫ్యాకెట్ల ప్రత్తి విత్తనాలను అందుబాటులో ఉంచినట్టు వివరించారు.అంతేగాక సబ్సిడీ యేతర విత్తనులను కూడా రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు విక్రయించేందుకు అందుబాటులో ఉంచుతున్నట్టు ద్వివేది చెప్పారు. రైతులకు అవసరమైన నూరు శాతం నాణ్యతో కూడిన వివిధ రకాల విత్తనాలను అవసరమైన మేరకు సకాలంలో అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్టు స్పెషల్ సిఎస్ గోపాలకృష్ణ ద్వివేది పేర్కొన్నారు.40 ప్రముఖ విత్తన కంపెనీలతో ఎంఓయు కుదుర్చుకుని సకాలంలో అవసరమైన విత్తనాలు సరఫరా చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవడం జరిగిందని చెప్పారు.అదే విధంగా ఎక్కడైనా నకిలీ లేదా మొలకెత్తని విత్తనాలను రైతులకు అమ్మినట్టు తెలిస్తే అలాంట వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు వ్యవసాయశాఖ గ్రామ స్థాయి వరకూ పటిష్ట నిఘాపెట్టి నిరంతరం మానిటర్ చేయడం జరుగుతుందన్నారు. గత ఏడాది ఇలాంటి ఫిర్యాదులకు సంబంధించి 6 క్రిమినల్ కేసులు నమోదు చేసినట్టు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేదిచెప్పారు. ఈసమావేశంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఎండి శివ ప్రసాద్,జెడి విడివి కృపాదాస్, మేనేజర్ జలంధర్ పాల్గొన్నారు.

# త్వరలోనే అంతర్జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టర్లుగా తెలంగాణ యువత : జాతీయ క్రీడాకారిణి ముకిరి శ్రుతి

● ప్రతిభ కలిగిన ప్రతి ఒక్కరికీ అవకాశమిచ్చి ప్రోత్సహిస్తాం ● ప్రణాళికతో కూడిన పారదర్శక విధానాలకు పెద్దపీట ● తెలంగాణ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా నామినేషన్ దాఖలు



**హైదరాబాద్, జూన్ 3 (వార్తాప్రభ) :** త్వరలోనే తెలంగాణ రాష్ట్ర యువతను అంతర్జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టర్లుగా తీర్చిదిద్దుతామని జాతీయ క్రీడాకారిణి ముకిరి శ్రుతి వెల్లడించారు. గతంలో అవకతవకల కారణంగా తెలంగాణ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ రద్దయిన నేపథ్యంలో ప్రతిభ కలిగిన ప్రతి ఒక్కరినీ ప్రోత్సహించడంలో సరికొత్త ఒరవడికి శ్రీకారం చుడతామన్నారు. ప్రణాళికతో కూడిన పారదర్శక విధానాలకు పెద్దపీట వేసి టీడబ్ల్యూఎల్ఏకు ఖ్యాతిని తీసుకువస్తామన్నారు. సోమవారం వనస్థలిపురంలోని రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయంలో సీనియర్ అడ్వకేట్ తిరుపతయ్యకు ఎం.శ్రుతి తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. టీడబ్ల్యూఎల్ఏను ఆదర్శనీయంగా ముందుకు నడిపి గ్రామీణ స్థాయి యువతీ, యువకులను కూడా వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో పెద్దఎత్తున భాగస్వామ్యం చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి జిల్లా నుంచి కనీసం ఐదుగురు క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయి పోటీలలో సత్తా చాటేలా శిక్షణనివ్వడమే కాకుండా అందుకు కావలసిన సదుపాయాలను సమకూర్చడంలోనూ ప్రత్యేక చొరవ తీసుకుంటామన్నారు. జూన్ 6వ తేదీన జరిగే ఎన్నికలలో తమ గెలుపు ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు. జాతీయ క్రీడాకారిణి ముకిరి శ్రుతి నామినేషన్ కార్యక్రమానికి జమ్మూ కశ్మీర్, ఢిల్లీ నుంచి వెయిట్ లిఫ్టర్లు హాజరై ఆమెకు తమ సంఘీభావం తెలిపారు.

# క్లీంకారకు 'కల్కి' టీం స్పెషల్ గిఫ్ట్.. థ్యాంక్స్ చెప్పిన ఉపాసన!

● క్లీంకారకు బుజ్జి-భైరవ స్టిక్కర్స్, బుజ్జి బొమ్మ, టీషర్ట్స్ పంపిన కల్కి టీమ్
● ఈ విషయాన్ని ఇన్‌స్టా ద్వారా పంచుకున్న మెగా కోడలు ఉపాసన
● ప్రభాస్, నాగ్ అశ్విన్ కాంబోలో 'కల్కి 2898 ఏడీ'
● జూన్ 27న వరల్డ్‌వైడ్‌గా విడుదలకు సిద్ధమవుతున్న మూవీ
● జోరుగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్న చిత్రం యూనిట్




రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న తాజా చిత్రం 'కల్కి 2898 ఏడీ'. టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు నాగ్ అశ్విన్ ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ వైజయంతి మూవీస్ భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తోంది. ఇక ఈ సినిమా జూన్ 27న వరల్డ్‌వైడ్‌గా విడుదలకు సిద్ధమవుతోంది. దీంతో మేకర్స్ ప్రస్తుతం జోరుగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే సినీ సెలబ్రిటీల పిల్లలకు గిఫ్టులు పంపుతోంది చిత్రం యూనిట్. తాజాగా గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, ఉపాసన దంపతుల కుమార్తె క్లీంకారకు కూడా కల్కి మూవీ టీమ్ ఒక ప్రత్యేక బహుమతి పంపించింది. అందులో బుజ్జి-భైరవ స్టికర్స్, బుజ్జి బొమ్మ, టీషర్ట్స్ ఉన్నాయి. ఈ సందర్భంగా క్లీంకార వాటితో ఆడుకుంటున్న ఫొటోలను ఉపాసన తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా అభిమానులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా మెగా కోడలు.. కల్కి టీమ్‌కు థ్యాంక్స్‌తో పాటు 'ఆల్ ది బెస్ట్' చెప్పారు. ఇదిలాఉంటే.. ప్రస్తుతం బుజ్జి, భైరవ స్టిక్కర్స్ సామాజిక మాధ్యమాల్లో వైరలవుతున్నాయి. కాగా వీటిని మరికొంతమంది సెలబ్రిటీల పిల్లలకు కూడా పంపనున్నట్లు తెలుస్తోంది. ప్రచారంలో భాగంగానే తాజాగా 'బుజ్జి అండ్ భైరవ' పేరుతో యానిమేటెడ్ సిరీస్ తీసుకొచ్చిన విషయం తెలిసిందే. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా స్ట్రీమింగ్ అవుతున్న ఈ సిరీస్‌కు మంచి ప్రేక్షకాదరణ లభిస్తోంది. ఇక 'కల్కి 2898 ఏడీ'లో ప్రభాస్ సరసన బాలీవుడ్ ముద్దుగుమ్మ దీపిక పదుకొణె నటిస్తోంది. బిగ్ బీ అమితాబ్ బచ్చన్, పశుపతి, దిశా పటానీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అలాగే సీనియర్ నటుడు కమల్ హాసన్ ప్రతినాయక పాత్రలో కనిపించనున్నారు.

# సినీ నటి హేమ కోసం హైదరాబాద్‌కు చేరుకున్న బెంగళూరు పోలీసులు



సినీ నటి హేమ కోసం బెంగళూరు సీసీబీ పోలీసులు హైదరాబాద్‌కు చేరుకున్నారు. సీసీబీ పోలీసులు ఆమెకు ఇప్పటికే రెండుసార్లు నోటీసులు జారీ చేశారు. బెంగళూరులో తమ ఎదుట విచారణకు హాజరు కావాలని ఈ నోటీసుల్లో పేర్కొన్నారు. కానీ ఆమె విచారణకు హాజరుకాలేదు. దీంతో ఆమెను అదుపులోకి తీసుకోవడానికి సీసీబీ పోలీసులు ఈరోజు హైదరాబాద్ వచ్చారు. నటి హేమ మే 20న బెంగళూరులో జరిగిన రేవ్ పార్టీలో పాల్గొన్నారు. ఆమె రక్తనమూనాలో డ్రగ్స్ పాజిటివ్‌ను గుర్తించారు. దీంతో విచారణకు రావాలని హేమతో పాటు... రేవ్ పార్టీలో పాల్గొన్న పలువురికి నోటీసులు ఇచ్చారు. మొదటిసారి గత సోమవారం విచారణకు హాజరు కావాలని, రెండోసారి జూన్ 1న విచారణకు హాజరు కావాలని హేమకు నోటీసులు ఇచ్చారు. కానీ ఆమె సీసీబీ పోలీసుల ఎదుట విచారణకు హాజరుకాలేదు.

# సుభాస్కరన్ పెట్టుకున్న నమ్మకమే ఈ చిత్రం: భారతీయుడు-2 ఆడియో లాంచ్ లో కమల్ హాసన్

యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ తో పాటు ప్రముఖ నిర్మాణ సంస్థ రెడ్ జెయింట్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మించిన భారీ బడ్జెట్ చిత్రం 'భారతీయుడు 2'. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో జులై 12న ఈ చిత్రం గ్రాండ్ లెవల్లో రిలీజ్ కానుంది. జూన్ 1న చెన్నైలో సినీ ప్రముఖుల సమక్షంలో ఆడియో వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు హీరో శింబు, డైరెక్టర్ లోకేశ్ కనకరాజ్, నెల్సన్, నిర్మాత ఏఎం రత్నం, 'ఏషియన్ సినిమాస్' సునీల్ నారంగ్, భరత్ నారంగ్ వంటి వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో శృతి హాసన్, మౌనీ రాయ్, దర్శకుడు శంకర్ కుమార్తె అదితీ శంకర్, కొడుకు అర్జిత్ శంకర్ లైవ్ పర్ఫామెన్స్‌లు అందరినీ ఆకట్టుకున్నాయి.

**ఆయన అన్న ఒక్క మాటతో, ఎంతో నమ్మకంతో ఆ సినిమా చేశాను: కమల్ హాసన్**

ఇక ఈ ఈవెంట్‌లో కమల్ హాసన్ మాట్లాడుతూ.. '28 ఏళ్ల క్రితం ఇండియన్ (భారతీయుడు) సినిమా టైంలో వాస్తవానికి నేను శివాజీ గణేశన్ గారితో ఓ సినిమా చేయాలి. ఆ టైంలోనే శంకర్ ఇండియన్ కథతో వచ్చారు. రెండు కథలు కొంచెం దగ్గరదగ్గరగా ఉన్నాయి. అదే విషయాన్ని శివాజీ గణేశన్ గారితో చెప్పాను. 'శంకర్ గారితోనే సినిమా చేయండి... మనం ఇప్పటికే ఎన్నో సినిమాలు కలిసి చేశాం' అని నాతో ఆయన అన్నారు. ఆయన అన్న ఒక్క మాటతో, ఆ నమ్మకంతోనే శంకర్ గారితో ఇండియన్ సినిమా చేశాను.

# గుడివాడలో కొనసాగుతున్న వేసవి విజ్ఞాన శిబిరం



**గుడివాడ,జూన్ 3 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ - తృతీయశ్రేణి శాఖా గ్రంధాలయం, రాజేంద్రనగర్ నందు వేసవి విజ్ఞాన శిబిరం సందర్భంగా విశ్రాంత గ్రంధాలయ కార్యదర్శి దుగ్గిరాల ఆనంద మోహన బోస్ చిన్నారులకు దేశ నాయకుల గురించి మరియు గ్రంధాలయ ఉద్యమ నేతల గురించి, ప్రతి పౌరునికి ఉండవలిసిన నైతిక విలువలు గురించి విశదీకరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాఠకులు, గ్రంధాలయ నిర్వాహకురాలు పి. శాంతి మరియు గ్రంధాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు భంగం వాటిల్లితే కఠిన చర్యలు - ఎస్ ఐ నాగరాజు



**కృత్తివెన్ను,జూన్ 3 (వార్తాప్రభ) :** ఎన్నికల ఫలితాలు దృష్టిలో ఉంచుకుని ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు అంటూ కృత్తివెన్ను ఎస్ ఐ కె నాగరాజు హెచ్చరించరు ఎన్నికల ఫలితాల్లో భాగంగా ఉద్దేశపూర్వకంగా సోషల్ మీడియాలలో అభ్యంతరకరమైన పోస్టులు పెట్టి, ఆధారాలు లేకుండా కథనాలు రాసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని, అందుకు సంబంధిత గ్రూప్ అడ్మిన్లే బాధ్యత వహించాలని ఆయన చెప్పారు.144 సెక్షన్ అమలులో ఉన్నందువల్ల ముగ్గురుకు మించి ఎక్కువ గుంపులు ఉండరాదని ఎన్నికల ఫలితాలు వచ్చినప్పుడు, రాజకీయ నాయకులు, మరియు కార్యకర్తలు ప్రత్యర్థుల ఇళ్లు,కార్యాలయాలు ముందు బాణసంచా కాల్చరాదని, పెట్రోలు డీజిల్ ను బాటిల్స్ లో సరఫరా చేయడం నిలిపేయాలని, ఈ అంశాన్ని ఎన్నికల కమిషన్ ధ్రువీకరించి ఉత్తర్వులు జారీ చేసిందని, ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఎక్కడా కూడా బహిరంగ సభలు, సమావేశాలు,బైక్ ర్యాలీలు నిర్వహించేందుకు అనుమతులు లేవని, ద్విచక్ర వాహనాలతో స్టంట్స్ వేస్తూ వాహనాల యొక్క సైలెన్సర్లను తొలగించి పెద్ద పెద్ద శబ్దాలు చేసి, చుట్టుపక్కల ప్రజానీకానికి ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలంలో శాంతిభద్రతలకు ఎలాంటి భంగం వాటిల్లకుండా ప్రజలు తమవంతుగా సహాయ సహకారాలు అందించాల్సిందిగా మండల ప్రజలను కృత్తివెన్ను ఎస్ఐ నాగరాజు కోరారు.

# వృద్ధాశ్రమంలో అన్నదానం మరియు చీరలు పంపిణీ



**గుడివాడ,జూన్ 3 (వార్తాప్రభ) :** ఈరోజు శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో (తాతయ్య నానమ్మ) వీర్ల కృష్ణ యాదవ్ శ్రీమతి మహాలక్ష్మి దంపతుల మనవడు వీర్ల ప్రదీప్ యాదవ్ శ్రీమతి శివ నాగ సాయి ప్రియ దంపతుల కుమారుడు చి : రేవంత్ యాదవ్ 4 వ పుట్టినరోజు సందర్భంగా శాంతి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదానం మరియు చీరల పంపిణీ కార్యక్రమం. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ కాంట్రాక్టర్ వీర్ల వెంకటేశ్వరరావు విచ్చేసి చీరలు పంపిణీ అన్నదానం కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు బొగ్గరపు తిరుపతయ్య, మాకుల సత్యం, వీర్ల గోపి, జాజుల తాతారావు, కంతేటి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# అక్కినేని నాగేశ్వర రావు కళాశాలలో వార్షిక ట్రైనింగ్ క్యాంపు-II



**గుడివాడ,జూన్ 3 (వార్తాప్రభ) :** స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో వార్షిక ట్రైనింగ్ క్యాంపు-II , 27 మే నుండి 05 జూన్ 2024 వరకు జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్ తెలియజేసారు. ఎన్.సి.సి. ఎ-సర్టిఫికేట్, బి-సర్టిఫికేట్, సి-సర్టిఫికేట్లు పొందడానికీ ఎన్.సి.సి. క్యాడేట్స్ వార్షిక ట్రైనింగ్ క్యాంపులో తప్పనిసరిగా హాజరు అవ్వాలని తెలియజేసారు. మరియు ఎ, బి, సి సర్టిఫికేట్లు పొందిన వారికి ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రత్యేక రిజర్వేషన్ పొందుతారని కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ కె.ఎస్. అప్పారావు తెలియజేసారు. ఎన్.సి.సి. క్యాంపులో కృష్ణాజిల్లా వ్యాప్తంగా 4 కళాశాలు నుండి 102 ఎన్.సి.సి. క్యాడేట్స్ (45 విద్యార్థులు, 57 విద్యార్థినులు) 8 పాటశాలలు నుండి 301 ఎన్.సి.సి. క్యాడేట్స్ (195 విద్యార్థులు, 106 విద్యార్థినులు) మొత్తం 403 విద్యార్థినీ, విద్యార్థులు హాజరు అయ్యారు. ఎన్.సి.సి. కాకినాడ గ్రూప్ కమాండర్ కల్నల్. సబ్యాసచిడాష్ ఆదేశాలు మేరకు 16 (ఆంధ్ర) బెటాలియన్ ఎన్.సి.సి. క్యాంపు కమాండెంట్ కల్నల్.సన్వార్ సింగ్ ఆధ్వర్యంలో ఎన్.సి.సి. క్యాడేట్స్ కు డ్రిల్, ఫైరింగ్ లో శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణ శిబిరములో యోగను నేర్పించడం అభినందనీయమని కళాశాల పాలక వర్గ ప్రెసిడెంట్ ఎల్.ఆర్ .కె. ప్రసాద్ తెలియజేసారు. ఈ శిక్షణ శిబిరంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శివనాథ్, కళాశాల చీఫ్ లైబ్రేరియన్ శ్రీమతి బి.ఎస్.ఎస్. పద్మజ, ఎన్.సి.సి. అధికారి ఎం.డి. సలీం తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ అందుబాటులో అత్యాధునిక వైద్యం

● హైరిస్క్ ప్రెగ్నెన్సీ చికిత్సలు, పునరుత్పత్తి ఔషధ విభాగాల్లో విప్లవాత్మక ఆవిష్కరణలు ● పెరినటాలజీ, రీప్రొడక్టివ్ మెడిసిన్ సీఎంఈలో వక్తలు ● ఐఎంఏ, వీఓజీఎస్ సౌజన్యంతో అను మై బేబీ వైద్య సదస్సు ● రెండు రోజుల సదస్సులో వివిధ అంశాలపై నిపుణుల పసంగాలు ● పలు అంశాలపై వర్క్ షాపుల నిర్వహణ





**విజయవాడ,జూన్ 3 (వార్తాప్రభ) :** అత్యాధునిక వైద్య సేవలను ప్రజలందరికీ చేరువ చేయడమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నామని అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ గాజుల రమేష్ అన్నారు. పెరినటాలజీ, రీప్రొడక్టివ్ మెడిసిన్ సీఎంఈ ద్వారా, ఆయా విభాగాలకు సంబంధించిన ఆధునిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చక్కటి అవకాశం లభిస్తుందని ఆయన తెలిపారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్, విజయవాడ అబ్స్టెట్రిక్ అండ్ గైనకాలజికల్ సొసైటీ సౌజన్యంతో అను మై బేబీ వైద్య సదస్సు ముగింపు కార్యక్రమం నగరంలోని హోటల్ మురళీ ఫార్చ్యూన్ లో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ ప్రసంగిస్తూ.. అత్యంత క్లిష్టమైన ప్రసూతి కేసులు, పునరుత్పత్తి ఔషధ విభాగంలో అనేక విప్లవాత్మక ఆవిష్కరణలు వెలుగు చూశాయన్నారు. నూతన ఆవిష్కరణల సహాయంతో మెరుగైన ఫలితాలను సాధించవచ్చని తెలిపారు. ఆధునిక ఔషధాల వినియోగం ద్వారా పునరుత్పత్తికి సంబంధించిన అనేక సమస్యలకు పరిష్కారాలు లభిస్తాయని వెల్లడించారు. అత్యంత క్లిష్టమైన ప్రసూతి కేసులు, పునరుత్పత్తి ఔషధాలకు సంబంధించి వివిధ అంశాలపై ఈ సీఎంఈలో విస్తృతంగా చర్చించినట్లు డాక్టర్ గాజుల రమేష్ తెలిపారు. రెండు రోజుల సదస్సులో వివిధ అంశాలపై పలువురు నిపుణులు ప్రసంగించారు. ఆయా అంశాలకు సంబంధించిన ఆధునిక విజ్ఞానాన్ని పరస్పరం పంచుకుంటూ, ప్రశ్నోత్తరాల ద్వారా సందేహాలను నివృత్తి చేసుకున్నారు. సదస్సులో భాగంగా పలు కీలక అంశాలపై అను మై బేబీ హాస్పిటల్ నందు వర్క్ షాపులు నిర్వహించారు. ఈ సీఎంఈకి చీఫ్ ప్యాట్రన్లుగా డాక్టర్ గాజుల రమేష్, డాక్టర్ జి. శ్రీదేవి వ్యవహరించగా, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రమోద్ చలసాని, సెక్రటరీ డాక్టర్ శివరాం అక్కినేని, వీఓజీఎస్ ప్రెసిడెంట్ డాక్టర్ వెల్లంకి శ్రీదేవి, సెక్రటరీ డాక్టర్ వెల్లంకి సుజాతలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సైంటిఫిక్ కమిటీ సభ్యులుగా డాక్టర్ తీగల రమేష్, డాక్టర్ కె.ఎన్. శ్వేత, డాక్టర్ కవిత బత్తుల, డాక్టర్ గురు ప్రసాద్ పేరూరి, డాక్టర్ ఎస్. కిరణ్ కుమార్ వ్యవహరించారు. డాక్టర్ కె.వి. రవికుమార్, డాక్టర్ కె. దుర్గా నాగరాజు, డాక్టర్ పి. విశ్వేశ్వరరావు సీఎంఈ ఆర్గనైజింగ్ సెక్రటరీల హోదాలో సదస్సును విజయవంతం చేసేందుకు కృషి చేశారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188